సూర్య www.suryaa.com 19 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం | 15 నవంబర్ 2025 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 25
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం బహుల పక్షం ఏకాదశి తె.4.06 వరకు, ఉత్తర రా.2.01, వర్జ్యం ఉ.8.28 నుంచి 10.08 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.01 నుంచి 7.33 వరకు

## చెయ్యికి జైకొట్టిన
# జూబ్లీహిల్స్

- ఉప ఎన్నికలో ' హస్తం ' ఘన విజయం
- కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు
- బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,500 ఓట్ల మెజార్టీ
- బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ గల్లంతు
- మొత్తం పది రోడ్లలో ఓట్లు లెక్కించిన అధికారులు
- ప్రతి రౌండ్‌లో కూడా ఆధిక్యత సాధించిన కాంగ్రెస్


2 లో



**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం**

| | Party | Votes | Won |
|---|---|---|---|
| | కాంగ్రెస్ | 98988 | 24729 |
| | బీఆర్ఎస్ | 74259 | 0 |
| | బీజేపీ | 17061 | 0 |
| | ఇతరులు | 0 | 0 |

## కాంగ్రెస్ వైపే జనం


2 లో

- అందుకే - నవీన్ యాదవ్ గెలుపు సాధ్యమైంది
- విజయంపై మంత్రి కొండా సురేఖ హర్షం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌గెలుపు పట్ల దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. మంత్రి కొండా సురేఖ బాధ్యతలు నిర్వర్తించిన షేక్‌పేట్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ వచ్చింది.

## నష్టాల నుంచి లాభాల్లోకి మార్కెట్లు

- రోజంతా తీవ్ర ఒడుదొడుకుల మధ్య సాగిన ట్రేడింగ్
- 84 పాయింట్ల లాభంతో ముగిసిన సెన్సెక్స్
- 30 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- ఐటీ, ఆటో రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి


5 లో

## గెలుపుతో మరింత బాధ్యత


2 లో

- ఎన్నికల్లో నెగ్గితే ఉప్పొంగడం.. ఓడితే కుంగిపోవడం కాంగ్రెస్‌కు తెలియదు
- ప్రతిపక్షంలో ఉంటే ప్రజా సమస్యలపై పోరాడటం.. అధికారంలో ఉంటే వాటిని పరిష్కరించడమే తమ లక్ష్యం
- అందుకే ప్రజల్లో కాంగ్రెస్‌పై ఇప్పటికీ ఆదరణ తగ్గలేదు
- జుబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాల పై సీఎం రేవంత్ రెడ్డి స్పందన
- జూబ్లీహిల్స్ విజేత నవీన్ యాదవ్, మంత్రులు, పీసీసీ చీఫ్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహణ
- 17 మంత్రి మండలి సమావేశం నిర్వహిస్తామని వెల్లడి

## బిహార్‌లో ఎన్డీఏ సునామీ..!



- ఎగ్జిట్ పోల్స్ అంచనాలను మించి అధికార కూటమి హవా
- చతికిలబడ్డ విపక్ష కూటమి మహాఘట్‌బంధన్
- 1951 తర్వాత రాష్ట్ర చరిత్రలో మరోమారు అత్యధికంగా పోలింగ్
- 126 స్థానాల్లో ఎన్డీఏ కూటమి విజయం
- సంబరాలు చేసుకుంటున్న జేడీయూ కార్యకర్తలు
- ఎట్టకేలకు తేజస్వి యాదవ్ గెలుపు

బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి దూసుకెళ్తోంది. భారీ విజయం సాధించింది.

వివరాలు-6లో

## మా పార్టీకి ప్రజల అండ


2 లో

- ఈ ఫలితం ప్రభుత్వ కార్యక్రమాలకు నిదర్శనం
- అభివృద్ధిని ఆకాంక్షించి కాంగ్రెస్‌కు పట్టం గట్టిన ప్రజలు
- సానుభూతి, బీఆర్ఎస్ డైవర్షన్ పాలిటిక్స్, సెంటిమెంట్ పనిచేయలేదు
- రేవంత్ సర్కార్ చేపడుతున్న సంక్షేమానికే ప్రజల మద్దతు
- మంత్రి పొన్నం ప్రభాకర్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!



### జూబ్లీహిల్స్ ప్రజలు
## అభివృద్ధికి ఓటేశారు

- సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులందరం సమష్టిగా పని చేశాం
- మరో పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారనీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఘన విజయం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులందరం సమష్టిగా పని చేసి ఉప ఎన్నికల్లో విజయం సాధించామని అన్నారు.


2 లో

## ఎన్డీఏకు ప్రచండ విజయం

- ఇది ప్రజాస్వామ్యవాదులు అందించిన ఫలం
- బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్‌డిఏ విజయంపై ప్రధాని వ్యాఖ్య
- మరోసారి జంగిల్‌రాజ్ రావొద్దని బిహార్ యువత నిర్ణయించుకున్నారు
- ఎన్‌డిఏ భాగస్వామ్య పార్టీలకు ప్రధాని శుభాకాంక్షలు
- తగిన తీర్పు ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు


6 లో

పట్నా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ సాధించిన భారీ విజయం సాధించిన నేపథ్యంలో ప్రధాని మోదీ శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది సుపరిపాలన, అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయ స్ఫూర్తికి లభించిన విజయమని అభివర్ణించారు.

వివరాలు-6లో

### ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గణనీయమైన
## ఓటుశాతం నమోదైంది

- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకుపోయాం
- ఆరు గ్యారెంటీల అమలును, ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని తెలిపాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



3 లో

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఎన్నికల్లో పార్టీకి గణనీయమైన ఓటుశాతం నమోదు అయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రతి ఎన్నికల్లో గెలవాలని పోటీ చేస్తాం.. గత రెండు సంవత్సరాలుగా ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను ఎత్తిచూపడంలో మా పార్టీ నిజాయితీగా, చిత్తశుద్ధిగా పోరాడింది.. ఎన్నికలు ఎలా జరిగాయో ప్రతి ఒక్కరూ చూశారు.

# మా బాధ్యతను మరింత పెంచిన గెలుపు

● ఎన్నికల్లో నెగ్గితే ఉప్పొంగడం.. ఓడితే కుంగిపోవడం కాంగ్రెస్ కు తెలియదు ● ప్రతిపక్షంలో ఉంటే ప్రజా సమస్యలపై పోరాడటం.. అధికారంలో ఉంటే వాటని పరిష్కరించడమే తమ లక్ష్యం ● అందుకే ప్రజల్లో కాంగ్రెస్‌కు ఇప్పటికీ ఆదరణ తగ్గలేదు ● జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన ● జూబ్లీహిల్స్ విజేత నవీన్ యాదవ్, మంత్రులు, పీసీసీ చీఫ్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహణ ● 17 మంత్రి మండలి సమావేశం నిర్వహిస్తామని వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఈ గెలుపు మా బాధ్యతను మరింత పెంచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అంతే కాకుండా గెలుపు కోసం సహకరించిన తెలంగాణ సమాజానికి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ లోని పార్లమెంట్ కార్యాలయంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు , జూబ్లీహిల్స్ లో గెలుపొందిన విజేత నవీన్ యాదవ్ తో కలిసి శుక్రవారం సాయంత్రం మీడియా తో మాట్లాడారు. ఎన్నికల్లో నెగ్గితే ఉప్పొంగడం.. ఓడితే కుంగిపోవడం కాంగ్రెస్ కు తెలియదన్నారు. ప్రతిపక్షంలో ఉంటే ప్రజా సమస్యలపై పోరాడటం.. అధికారంలో ఉంటే సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీకి తెలుసునన్నారు. అందుకే ప్రజల్లో కాంగ్రెస్ పై ఇప్పటికీ ఆదరణ తగ్గలేదన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు విలక్షణ తీర్పు ఇచ్చారని, పోలైన ఓట్లలో 51 శాతం ఓట్లు కాంగ్రెస్ కు, 38 శాతం బీఆరెస్ కు , 8 శాతం బీజేపీకి ప్రజలు ఓటు వేశారని తెలిపారు. తమ రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా గమనించి ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని, హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మన పాత్రలను, వ్యవహార శైలిని ప్రజలు నిశితంగానే గమనిస్తున్నారని, అందుకే ఉప ఎన్నికల్లో ప్రజలు విస్పష్టంగా తీర్పు ఇచ్చారన్నారు. ప్రస్తుత జూబ్లీహిల్స్తో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికలను సీఎం పరోక్షంగా ప్రస్తావించారు. ఈ గెలుపు తమ బాధ్యతగా భావించి హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా అభివృద్ధి చేయాలని సంకల్పించామన్నారు.

హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్లు, మూసీ పునరుజ్జీవం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, గోదావరి జలాల తరలింపు లాంటి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాలతో ప్రభుత్వంపై బీఆరెస్ విషం చిమ్మిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షం అభివృద్ధికి సహకరించకపోగా ప్రతీ సందర్భంలో అవహేళన చేసే ప్రయత్నం చేసిందని సీఎం రేవంత్ మండిపడ్డారు. హైదరాబాద్ లో హైడ్రా, మూసీ విషయంలో ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోకుండా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారని,వీలయినంత మేరకు కేంద్రంలో అడ్డు తగులుతున్నారని అన్నారు. ఈ ఉప ఎన్నికల్లో కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డినే అభ్యర్థిగా మారి పనిచేస్తే 17 వేల ఓట్లు మాత్రమే వచ్చాయని, ఈ ఫలితాల తరువాతైనా కిషన్ రెడ్డి తన వ్యవహార శైలి మార్చుకోవాలన్నారు.

**ఇది భూకంపం వచ్చే ముందు వచ్చే అలర్ట్ లాంటిది**

ఈ ఫలితం పై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ ఇది భూకంపం వచ్చే ముందు వచ్చే అలర్ట్ లాంటిదన్నారు. ఇకనైనా వ్యవహారశైలి మార్చుకోకపోతే భూకంపం వచ్చి కాలగర్భంలో కలిసిపోతారని విపక్షాలనుద్దేశించి విమర్శించారు. ఈ ఫలితాలు విశ్లేషించుకుని తెలంగాణ అభివృద్ధికి సహకరించండి కిషన్ రెడ్డి గారు.. సచివాలయానికి మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నాను అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్రం వద్ద పెండింగ్ అనుమతులు, నిధులపై చర్చిద్దామని, కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ అనుమతులు, నిధులకు సంబంధించి సమీక్ష పెట్టి నివేదిక రూపంలో ఎంపీలకు ఇవ్వాలని ఉపముఖ్యమంత్రి కి సూచన చేస్తున్నానన్నారు.

**కేటీఆర్కు అహంకారం... హరీష్కు అసూయ**

బీఆర్ఎస్ మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ ఇద్దరికీ ఈ వేదికగా సూచన చేస్తున్నానని, హరీష్ రావు మీ అసూయను తగ్గించుకోండి, కేటీఆర్%ౌ% మీ అహంకారాన్ని తగ్గించుకోండి అధికారం ఎవరికీ శాశ్వతం కాదు ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చి కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారు అని తెలిపారు. 65 అసెంబ్లీ స్థానాల్లో పార్లమెంట్ ఎన్నికల్లో మాకు ఖచ్చితమైన మెజారిటీ ఇచ్చారని, జూబ్లీహిల్స్ లో 51 శాతం ఓట్లతో ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారని తెలిపారు. బీఆరెస్, బీజేపీ ఓట్లు కలిపినా అన్ని ఓట్లు రాలేదని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ప్రజలు మీ అసూయను, అహంకారాన్ని గమనిస్తున్నారని, మీ ఇద్దరి నాయకత్వాన్ని ఎలా ఆమోదిస్తారని మీరు భావిస్తున్నా రని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్లు ఉందని రెండేళ్లు అభివృద్ధికి సహకరించండి అని రేవంత్ రెడ్డి సూచించారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయండి.. సమస్యలు ఉంటే ప్రశ్నించండి, ధర్నాలు చేయండి నేను వీటిని స్వీకరిస్తానన్నారు. మీ సోషల్ మీడియాలో మీరు చెప్పిందే రాస్తారు.. అదే నిజమని మీరు భ్రమల్లోకి వెళితే ఎలా? అని సీఎం రేవంత్ తెలిపారు. వ్యాపార దృక్పథంతో కొన్ని మీడియా సంస్థలు తప్పుడు సమాచారం వ్యాపింపజేస్తున్నారని,కాంగ్రెస్ కు స్పష్టమైన ఆధిక్యం కనిపిస్తున్నా కొన్ని ఛానళ్లు బీఆరెస్ హవా మొదలైందని వార్తలు వేశాయన్నారు. దయచేసి మీ విశ్వసనీయత కోల్పోకండి.. మాపై మీకు వ్యతిరేకత ఉంటే ఇంకో రకంగా చూపించండి ఈ ఫలితాలపై విశ్లేషణ చేయండి%ౌ%అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ ఓటు బ్యాంకు పెరుగుతూ వస్తోందన్నారు. 2023 ఎన్నికల్లో 39.5 శాతం ఓట్లు కాంగ్రెస్ కు వచ్చాయన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 41 శాతం ఓట్లు కాంగ్రెస్ కు ఇచ్చారని, ఇప్పుడు 51 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ ఒక్కతాటిపై ఉన్నప్పుడు ఎవరి తాతలు దిగొచ్చినా కాంగ్రెస్ ని ఓడించలేరని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



**17న మంత్రి మండలి సమావేశం**

తెలంగాణ కేబినెట్ సమావేశానికి ముహూర్తం ఖరారైంది. ఈనెల 17న మంత్రి మండలి సమావేశం నిర్వహించబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. ఈ సమావేశంలోనే స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోబోతున్నట్లు చెప్పారు. ఈ మంత్రివర్గ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. కాగా, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలుపుతో కాంగ్రెస్ ప్రభుత్వం జోష్లో ఉంది. ఈ ఉత్సాహంతో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిణామాలు గమనిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెలాఖరులోగా లేదా తదుపరి నెల మొదటి వారంలోగా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

ఈ ఎన్నికలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి కొత్త స్థానిక నాయకత్వాన్ని అందించి, పార్టీ బేస్ ను మరింత బలోపేతం చేస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. అలాగే.. ఎన్నికల తర్వాత కూడా తమ ఆరు గ్యారంటీల అమలుకు స్థానిక సంస్థల ద్వారా మరింత వేగం పుంజుకోవచ్చని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారు

**టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. 25 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగరవేశారు. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ నిజామాబాద్లో మీడియాతో మాట్లాడా రు. "జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారు. ఈ విజయం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అంకితం. జూబ్లీహిల్స్ తీర్పుతో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి సెలవు ప్రకటించారు. రాష్ట్రంలో ఆ పార్టీకి చోటులేదని మరోసారి రుజువైంది. రానున్న రోజుల్లోనూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన కొనసాగుతుంది. నవీన్ను గెలిపించిన ఘనత.. సీఎం, మంత్రులు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తది" అని మహేశుకుమార్ గౌడ్ అన్నారు.

## ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధి బృందంతో సీఎస్ భేటీ

**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నప్రాజెక్టులపై చర్చ**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ , మూసి నది సుందరీకరణ, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటి, రాష్ట్రంలో రోడ్ల విస్తరణ తదితర ప్రాజెక్టులపై ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రతినిధి బృందంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శుక్రవారం డా.బీ.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సమావేశమయ్యారు. తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో మౌళిక సదుపాయాల కల్పన, రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీలు, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ లో సివరేజ్ ప్లాంట్ ల నిర్మాణం. హెచ్ఎం రోడ్ల విస్తరణ, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ అనుసంధానం, టి.ఎస్.ఆర్.టి.సి ఈ-బసెస్, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటి లలో చేపట్టే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్ట్ వివరాలు, ఆర్థిక పరమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. పరస్పర సహకారంతో నిర్దేశించిన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనువైనదని దేశంలో ఫాస్ట్ గ్రోయింగ్ స్టేట్ గా ఉన్నదని అన్నారు. ఈ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రణాళిక కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి టి.కె. శ్రీదేవి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, టిజిఐఐసి డైరెక్టర్ శశాంక, హెచ్ఎండబ్లూఎస్, ఎస్బి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ముసి రివర్ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి.నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మా పార్టీకి ప్రజల అండ

● ఈ ఫలితం ప్రభుత్వ కార్యక్రమాలకు నిదర్శనం ● అభివృద్ధిని ఆకాంక్షించి కాంగ్రెస్‌కు పట్టం గట్టిన ప్రజలు ● సానుభూతి, బీఆర్ఎస్ డైవర్షన్ పాలిటిక్స్, సెంటిమెంట్ పనిచేయలేదు ● రేవంత్ సర్కార్ చేపడుతున్న సంక్షేమానికే ప్రజల మద్దతు : మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజా పాలన ప్రభుత్వ కార్యక్రమాల ఆలోచన సరళి ,ఆ నియోజకవర్గ అభివృద్ధి కి ఆకాంక్షించి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపు అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. కంటోన్మెంట్ మాదిరి ఇక్కడ అభివృద్ధి కోసం ప్రజలు ఆలోచించారు. సానుభూతి, బీఆర్ఎస్ డైవర్షన్ పాలిటిక్స్ చేయడం ద్వారా మహిళలను సెంటిమెంట్ వాడుకోవడానికి అన్ని రకాల ప్రయత్నం చేశారు. అయిన కాంగ్రెస్ పార్టీ సన్న బియ్యం,రేషన్ కార్డులు పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీలేని రుణాలు,ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు ,ఉద్యోగ నియామకాలు గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగానికి తీసుకున్న నిర్ణయాలు ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు మాకు అండగా ఉన్నారు.. మా ప్రభుత్వం అన్ని అంశాలు క్షేత్ర స్థాయిలో చేరేలా పని చేస్తున్నాం.. ఈ పలితం ప్రభుత్వ కార్యక్రమాలకు నిదర్శనం. బీఆర్ఎస్ చేసిన దుష్ప్రచారం పరిగణనలోకి తీసుకొని మా ప్రభుత్వం మరింత బలంగా పని చేస్తుంది. ఓడిపోతున్నామని అసహనంతో ప్రతిపక్ష పార్టీ రిగ్గింగ్ ఆరోపణలు చేసింది.. వాళ్ళే మా పార్టీ కార్యాలయం పై దాడి కి ప్రయత్నం చేశారు. మీ సంగతి చూస్తా అనే మాటలు ఆశ్చర్యం కలిగించింది. పోలీసులు మా నాయకులు అక్కడ ఉండవద్దు అని కేసులు పెట్టారు.. వాళ్ళు అనేక మంది బయట వాళ్ళు ఉన్నారు.. సికింద్రాబాద్ కార్పొరేటర్ అక్కడే ఉండి టీవీ లకు బైట్ ఇచ్చారు. వాళ్ళే అన్ని రకాల ప్రయత్నాలు చేశారు.. అసహనంతో ఇలా మాట్లాడుతున్నారు. కంటోన్మెంట్ ప్రజలు అభివృద్ధి ఆకాంక్షించి గెలిపించారు.. ఇక్కడ జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి ఆకాంక్షించి గెలిపిస్తున్నారు. ఓవరాల్ గా కాంగ్రెస్ పార్టీ మంచి మెజారిటీ తో గెలుస్తుంది. ముందు నుండి చెప్తున్నట్టు బీజేపీ కి 10 వేల ఓట్లు కూడా రావు అని చెప్పాం.. కిషన్ రెడ్డి ఎంపీ కేంద్ర మంత్రి బీఆర్ఎస్ తో కుమ్మక్కయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడానికి సహకరించినందుకు కిషన్ రెడ్డి గురు దక్షిణ కింద %ఎతీం% కి సహకరించారు.. దీనికి కిషన్ రెడ్డి జవాబు చెప్పాలి. ఢిల్లీ లో దోస్తీ గల్లీలో కుస్తీ ఉండే ఇప్పుడు గల్లీలో కూడా దోస్తీ గా మారింది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కొరకు సహకస్తే మంచిది.. లేకపోతే తెలంగాణ ప్రజలు మీ ఆఫీస్ కి తాళాలు వేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.

**ఈ గెలుపుతో గ్రామ గ్రామాన సంబరాలు చేయండి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ను గ్రామగ్రామాన సంబరాలు నిర్వహించండి అని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. బీఆర్ఎస్, బీజేపీ కలిసి ప్రభుత్వాన్ని బధనం చేసే ప్రయత్నం చేస్తున్నారు

గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అండగా ,పేద ప్రజలకు ఉచిత విద్యుత్,సన్న బియ్యం,రేషన్ కార్డులు,సున్నా వడ్డీ రుణాలు,ఉద్యోగాలు , రుణమాఫీ,రైతు భరోసా ఇన్ని కార్యక్రమాలు చేస్తున్నాము. జూబ్లీహిల్స్ గెలుపు ను ప్రతి కార్యకర్త తమ గెలుపు గా భావించి సంబరాలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్న అని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

## హైటెక్స్‌లో ప్రారంభమైన ఫుడ్ ఎ ఫెయిర్ 2025

● దక్షిణ భారత ఆహార-పానీయ రంగంలోని తాజా ఆవిష్కరణల వేదిక ● షెఫ్స్, ఫుడ్ స్టార్టప్స్, తయారీదారులు ఆందరూ ఒకే చోట ● 3రోజుల ప్రదర్శనను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దక్షిణ భారతదేశంలో ప్రముఖ ఆహార-పానీయ ( ఫుడ్ అండ్ బివరేజ్) ట్రేడ్ ఫెయిర్ గా గుర్తింపు పొందిన ఫుడ్ ఎ ఫేర్ 2025 నగరంలోని హైటెక్స్ లో ఏర్పాటయింది. ఈ ఫెయిర్ ను రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ కామర్స్ శాఖ, మంత్రి డి. శ్రీధర్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ ఈ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు, ఆధునిక, స్థిరమైన, ఆవిష్కరణలకు ప్రాధాన్యత నిచ్చే ఫుడ్ ఎకోసిస్టమ్ను నిర్మించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్, పారిశ్రామిక వేత్తల అభివృద్ధి, టెక్నాలజీ అనుసరణ, మార్కెట్ అభివృద్ధి వంటి కీలక రంగాల్లో దృష్టి సారించడం ద్వారా, ఆహార వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు రాష్ట్రాన్ని ప్రధాన కేంద్రంగా నిలపడమే తమ లక్ష్యంగా పేర్కొన్నారు. హైదరాబాద్ను మరింత ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన అడుగుగా ఈ ఫుడ్ ఎ ఫెయిర్ నిలుస్తోందన్నారు. రిటైలర్లు, హెూల్సేలర్లు, తయారీదారులు, ఫుడ్ ప్రాసెసర్లు, టెక్నాలజీ ఇన్నోవేటర్లు, షెఫ్స్, వంట నిపుణులు, స్టార్టప్లు, కొనుగోలు దారులు అంతా ఒకే వేదికపైకి రావడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిర్వాహకులు పేర్కొన్నారు ఈ ఏడాది ఎడిషన్లో ప్రత్యేక ఆకర్షణగా ఫుడ్ ఎ 'ఫెయిర్ కలినరీ కార్నర్ ను మొదటిసారి ప్రవేశపెట్టామని. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ షెఫ్స లైవ్ కుకింగ్ డెమోస్, ప్రత్యేకంగా ఎంపిక చేసిన టేస్టింగ్ సెషన్లు, ప్రాంతీయ వంటకాల వైభవ ఆవిష్కరణలను చక్కటి వేదికగా నిలుస్తుందన్నారు.బ్లిట్జ్ ఎగ్జిబిషన్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఫెయిర్ కు తెలంగాణ ప్రభుత్వ ఎమ్ ఎస్ఎమ్ఇ శాఖ, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, తెలంగాణ షెఫ్స అసోసియేషన్ సహకారం అందిస్తున్నాయని అలాగే వైబ్రంట్ ఇండియా, హైటెక్స్ లు కూడా నిర్వహణ లో భాగం పంచుకుంటున్నాయని వివరించారు.మంత్రి శీధర్ బాబుతో పాటు ఇండియన్ బ్యాడ్మింటన్ చీఫ్ నేషనల్ కోచ్ పద్మభూషణ్, పుల్లెల గోపిచంద్, ఐసిఏఆర్-ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ డైరెక్టర్ డా. తారా సత్యవతి, ఐసిఏఆర్-ఐఐఎమ్ఆర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్,న్యూట్రిహబ్ సీఈఓ జె. స్టాన్లీ, మిల్లెట్ బ్యాంక్ ఫౌండర్ విశాల రెడ్డి, ప్రగతి గ్రూప్ చైర్మన్,. జీ. బీ. కె. రావు తదితరులు పాల్గొన్నారు.

**ఆకట్టుకుంటున్న ప్రదర్శన .. :** ఈ ఫెయిర్లో కొలువుదీరిన వినూత్న ఉత్పత్తులు, విశేషాలు ఆకట్టుకుంటున్నాయి. వీటిలో ప్లాంట్-బేస్డ్ ఆహారపదార్థాలు, ఆర్గానిక్ మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులు, ఫంక్షనల్ ఫుడ్స్,తాజా వ్యవసాయ ఉత్పత్తులు, ఫ్రోజెన్ ఫుడ్స్,పాలు పాల ఆధారిత పదార్థాలు, మసాలాలు, రెడీ-ఈట్ (ఆర్ టి ఇ) ఉత్పత్తులు. వంటివి ఉన్నాయి.

# చెయ్యికి జైకొట్టిన జూబ్లీహిల్స్

● ఉప ఎన్నికల్లో ' హస్తం ' ఘన విజయం ● కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ● బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,500 ఓట్ల మెజార్టీ ● బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ గల్లంతు ● మొత్తం పది రౌండ్లలో ఓట్లు లెక్కించిన అధికారులు ● ప్రతి రౌండ్‌లో కూడా ఆధిత్యత సాధించిన కాంగ్రెస్





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఉత్కంఠ భరితంగా సాగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. 24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థికి 98,988 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కు 74,259 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్రెడ్డికి కేవలం 17,061 ఓట్లు మాత్రమే వచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీని మట్టికరిపించడం విశేషం. గెలిచే తిరిగి అధిష్టానాన్ని కలుస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి అదే ఊపుతో ముందకు వెళ్లగా అనుకున్నట్లే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయ బాహుటా ఎగురవేయడం గమనార్హం. ఈ ఉప ఎన్నికలో ప్రతి రౌండ్లోనూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని కనబర్చారు. ఏ ఒక్క రౌండ్లో కూడా బీఆర్ఎస్కు ఆధిక్యం దక్కలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రెండు ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలిచింది. 2024 జూన్లో జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనూ కాంగ్రెస్ విజయం సాధించింది. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఘన విజయం సాధించడం విశేషం. కాగా, ఈ ఉప ఎన్నికలో బీజేపీ పార్టీ డిపాజిట్ గల్లంతైంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజారిటీని కాంగ్రెస్ పార్టీ సాధించింది.పోస్టల్ బ్యాలెట్ ద్వారా 101 ఓట్లు పోల్ అవ్వగా, అందులో 96 ఓట్లు మాత్రమే చెల్లుబాటు అయ్యాయి. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్కు 43, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు 25, బీజేపీ అభ్యర్థి దీపక్రెడ్డికి 20 ఓట్లు లభించాయి. 58 మంది అభ్యర్థులు పోటీ పడిన జూబ్లీహిల్స్ ఉప పోరులో పోలైన ఓట్లలో నోటా నాలుగో స్థానంలో నిలిచింది.

**ఏ రౌండ్లో ఎన్ని ఓట్లు.. రౌండ్లవారీగా ఫలితాలు ఇవీ..**

మొదటి రౌండ్ : తొలి రౌండ్ ఓట్ల లెక్కింపులో నవీన్ యాదవ్ 8,911 ఓట్లు సాధిస్తే, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు 8,864 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి లంకల

**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం**

| | Party | Votes | Won |
|---|---|---|---|
| | కాంగ్రెస్ | 98988 | 24729 |
| | బీఆర్ఎస్ | 74259 | 0 |
| | బీజేపీ | 17061 | 0 |
| | ఇతరులు | 0 | 0 |

దీపక్ రెడ్డికి 2,167 ఓట్లు వచ్చాయి. మొత్తంగా తొలి రౌండ్ ముగిసేసరికి కాంగ్రెస్ అభ్యర్థికి 47 ఓట్ల ఆధిక్యం లభించింది.

**రౌండ్ానవీన్ాయాదవ్ామాగంటి సునీత దీపక్ రెడ్డిా**

మొదటి రౌండ్ 8,911 8,864 2,167

రెండో రౌండ్ : రెండో రౌండ్లో నవీన్ యాదవ్ 8,963 ఓట్లు సాధిస్తే, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు 6,015 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్రెడ్డికి 1,308 ఓట్లు పడ్డాయి. రెండు రౌండ్లు ముగిసేసరికి కాంగ్రెస్ అభ్యర్థి 2,948 ఓట్ల ఆధిక్యంలో నిలిచారు.

**2వ రౌండ్ానవీన్ాయాదవ్ామాగంటి సునీత దీపక్ రెడ్డిా**

రెండో రౌండ్ 8,963 6,015 1,308

3వ రౌండ్ : మూడో రౌండ్లో కాంగ్రెస్ అభ్యర్థి 11,082 ఓట్లు సాధిస్తే, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత 8,083 ఓట్లు సాధించారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్రెడ్డి 1,866 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. మూడో రౌండ్లో కాంగ్రెస్ అభ్యర్థి సమీప బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 2,999 ఓట్ల ఆధిక్యం సాధించారు.

**మూడవ రౌండ్ానవీన్ాయాదవ్ామాగంటి సునీత దీపక్ రెడ్డిా**

మూడో రౌండ్ 11,082 8,083 1,866

4వ రౌండ్ : నాలుగో రౌండులో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్కు 9,567 ఓట్లు వస్తే, బీఆర్ఎస్ అభ్యర్థి 6,020 ఓట్లు సాధించారు. నాలుగో రౌండ్లో నవీన్ యాదవ్కు 3,547 ఓట్ల ఆధిక్యం వచ్చింది. మొత్తంగా నాలుగో రౌండ్ ముగిసేసరికి 9,559 ఆధిక్యంలో నిలిచారు.

**4వ రౌండ్ా నవీన్ాయాదవ్ామాగంటి సునీత దీపక్ రెడ్డిా**

నాలుగో రౌండ్ 9,567 6,020 1935

ఐదో రౌండ్ : ఐదో రౌండ్లో కాంగ్రెస్ అభ్యర్థికి 12,283 ఓట్లు వస్తే, బీఆర్ఎస్ అభ్యర్థికి 8,985 ఓట్లు వచ్చాయి. ఐదో రౌండ్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థి సునీత కంటే 3,298 ఓట్లు అధికంగా సాధించారు. మొత్తంగా ఐదో రౌండ్ పూర్తయ్యే సరికి 12,859 లీడ్లో నిలిచారు.

**5వ రౌండ్ానవీన్ాయాదవ్ామాగంటి సునీత దీపక్ రెడ్డిా**

ఐదో రౌండ్ 12,283 8,983 1273

6వ రౌండ్ : ఆరో రౌండ్ ముగిసే సరికి 15 వేలకు పైగా ఓట్ల ఆధిక్యంలో కాంగ్రెస్ నిలిచింది. వరుసగా ఆరు రౌండ్లలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఆధిక్యంలో కొనసాగారు. ఈ రౌండ్ తర్వాత కౌంటింగ్ కేంద్రం నుంచి బీజేపీ అభ్యర్థి దీపక్రెడ్డి వెళ్లిపోయారు.

**6వ రౌండ్ానవీన్ాయాదవ్ామాగంటి సునీత దీపక్ రెడ్డిా**

ఆరో రౌండ్ 9553 6615 1666

7వ రౌండ్ : ఏడో రౌండ్ ముగిసేసరికి 19 వేలకు పైగా ఓట్ల ఆధిక్యాన్ని కాంగ్రెస్ సాధించింది. వరుసగా ఏడు రౌండ్లలో ఆధిక్యంలో నిలవడంతో గాంధీభవన్లో పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు.

**ఏడో రౌండ్ానవీన్ాయాదవ్ామాగంటి సునీత దీపక్ రెడ్డిా**

ఏడో రౌండ్ 9939 5939 1688

ఎనిమిదో రౌండ్ : ఎనిమిదో రౌండ్ ముగిసేసరికి నవీన్ యాదవ్ 23 వేలకు పైగా ఓట్ల ఆధిక్యంలో కొనసాగారు. మరో 2 రౌండ్లలో పూర్తి లెక్కింపు పూర్తి కానుంది. ఈ రౌండ్లో కూడా కాంగ్రెస్సే ఆధిక్యంలో సాగింది.

**8వ రౌండ్ానవీన్ాయాదవ్ామాగంటి సునీత దీపక్ రెడ్డిా**

ఎనిమిదో రౌండ్ 9293 7418 2320

తొమ్మిదో రౌండ్ : తొమ్మిదో రౌండ్లో కాంగ్రెస్ అభ్యర్థి 11,793 ఓట్లు సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు 9,544 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్రెడ్డికి 2,105 ఓట్లు పోలయ్యాయి. ఈ రౌండ్లో కూడా కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగింది.

**9వ రౌండ్ానవీన్ాయాదవ్ామాగంటి సునీత దీపక్ రెడ్డిా**

తొమ్మిదో రౌండ్ 11,793 9,544 2,105

పదో రౌండ్ : పదో రౌండ్లో కాంగ్రెస్ అభ్యర్థి 7,561 ఓట్లను సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థికి 6,753 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థికి కేవలం 713 ఓట్లు మాత్రమే వచ్చాయి.

**10వ రౌండ్ానవీన్ాయాదవ్ామాగంటి సునీత దీపక్ రెడ్డిా**

పదో రౌండ్ 7,561 6,753 713

## జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి ఓటేశారు

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారనీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఘన విజయం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులందరం సమష్టిగా పని చేసి ఉప ఎన్నికల్లో విజయం సాధించామని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు చేసిన వారికి అందుబాటులో ఉండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రజలు ఆశీర్వదించారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలనకు పట్టం కట్టిన జూబ్లీహిల్స్ ఓటర్లకు ధన్యవాదాలు తెలుపుతూ..ఎన్ని ఆరోపణలు చేసిన,రౌడీ అంటూ ఎంతో అవమానించిన ధైర్యంగా నిలబడి ఘన విజయం సాధించిన మా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు అని మంత్రి కోమటి రెడ్డి అన్నారు. తాను ఇదివరకే చెప్పానని,మా అభ్యర్థి 20వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుస్తాడని,మరో పదేళ్లు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందనేందుకు ఈ ఫలితాలే నిదర్శనమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు.



"మీరు ప్రపంచంలో చూడాలనుకునే మార్పుగా ఉండండి."
- మహాత్మా గాంధీ



"మార్గం దారితీసే చోటికి వెళ్లకండి, బదులుగా మార్గం లేని చోటికి వెళ్లి ఒక జాడను వదిలివేయండి."
- రాల్ఫ్ వాల్డో ఎమర్సన్



"ఆనందం మనపైనే ఆధారపడి ఉంటుంది."
- అరిస్టాటిల్



# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమమే....

## నవీన్ యాదవ్‌ను గెలిపించింది

● గెలుపుతో బీసీ బిడ్డపై బీఆర్ఎస్, బీజేపీల కుట్రలు పూర్తిగా విఫలం ● షేక్ పేట్ - యూసఫ్‌గూడలో కాంగ్రెస్‌కి మెజార్టీ రావడం శ్లాఘనీయం ● జూబ్లీహిల్స్ ఫలితాలపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమమే.... బీసీ బిడ్డ నవీన్ యాదవ్‌ను గెలిపించిందని... తమ అభ్యర్థి వెనకబడినవర్గాలకు చెందిన నాయకుడిపై బీఆర్ఎస్, బీజేపీల కుట్రలు పూర్తిగా విఫలం అయ్యాయని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీ తనకి అప్పజెప్పిన షేక్ పేట్ - యూసుఫ్‌గూడలో మంచి మెజార్టీ రావడం హర్షణీయమని సురేఖ వ్యాఖ్యానించారు. జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ రావడం పట్ల తెలంగాణ మంత్రి కొండా సురేఖ హర్షణీయం అన్నారు. జూబ్లీ హిల్స్ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసం చూపారని తెలిపారు. ఈ తీర్పుతో ప్రజలు బీఆర్ఎస్, బీజేపీని పూర్తిగా తిరస్కరించారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇప్పటికే బీఆర్ఎస్ కి ఒక్క సీటు కూడా ఇవ్వలేదని... తాజాగా మళ్లీ అదే సందేశం ఇచ్చారని గుర్తు చేశారు. జూబ్లీ హిల్స్ ఫలితం ద్వారా బీఆర్ఎస్ కి రాష్ట్రంలో స్థానం లేదని మరోసారి స్పష్టం అయిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు నమ్మి కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ ఇచ్చారని ఆమె అన్నారు. బీసీ యువ నాయకుడు నవీన్ యాదవ్ ని గెలిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, చైర్మన్లు, అలాగే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాత్రింబగళ్లు కష్టపడ్డారని ఆమె గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయంతో రాబోయే జీహెచ్ఎంసీ ఎలెక్షన్స్, స్థానిక సంస్థల ఎన్నికలు కూడా కాంగ్రెస్ పక్షానే ఉండనున్నాయని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ట్రిబుల్ డిజిట్ దాటే సీట్లు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బీజేపీకి ప్రజలు బలమైన హెచ్చరిక ఇచ్చారని తెలిపారు.

షేక్‌పేట్ యూసుఫ్‌గూడలో మంచి మెజార్టీ రావడం పట్ల కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. షేక్‌పేట్, యూసుఫ్‌గూడ డివిజన్లలో కాంగ్రెస్‌కు మంచి మెజార్టీ రావడం పట్ల మంత్రి కొండా సురేఖ సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాల్లో తాను స్వయంగా, ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పలువురు మహిళా నాయకులు, అభ్యర్థి నవీన్ యాదవ్‌తో కలిసి విస్తృతంగా పర్యటించినట్లు చెప్పారు. పార్టీ అప్పగించిన బాధ్యతను పూర్తిగా నిర్వర్తించానని మంత్రి తెలిపారు. దాంతోపాటు, వరంగల్ నుండి వచ్చిన 100 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు షేక్‌పేట్, యూసుఫ్‌గూడ ప్రాంతాల్లో ఒక నెలపాటు ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల భద్రత, సంక్షేమం కోసం పనిచేస్తున్నందున, మహిళా ఓటర్లు బలంగా మద్దతు ఇచ్చారని చెప్పారు. జూబ్లీహిల్స్ లోని యావత్ బీసీ సమాజం బీసీ బిడ్డ నవీన్ యాదవ్ తో నిలబడి భారీ మెజార్టీ ఇచ్చిందని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు.

## సీఎం ప్రజావాణిని సందర్శించిన మధ్య ప్రదేశ్ డిప్యూటీ కలెక్టర్స్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : "సీఎం ప్రజావాణి "ని మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 24 మంది డిప్యూటీ కలెక్టర్లు సందర్శించారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో నిర్వహించిన సీఎం ప్రజావాణి పనితీరును మధ్య ప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్లు పరిశీలించారు. సీఎం ప్రజావాణి ప్రజల సమస్యలను పరిష్కారంలో తీసుకుంటున్న చర్యలు, ప్రజల కోసం అమలు చేస్తున్న పంథాను స్ఫూర్తిగా తీసుకుని మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోనూ ఇదే తరహా కార్యక్రమాన్ని అమలు చేస్తామని డిప్యూటీ కలెక్టర్ల ప్రతినిధి ఆదిత్య నారాయణ తివారి తెలిపారు. ఈ సందర్భంగా సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ లతో వారు భేటీ అయ్యారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని 24 మంది డిప్యూటీ కలెక్టర్లు సీఎం ప్రజావాణిని సందర్శించి ఇక్కడి అనుభవాలతో తమ రాష్ట్రంలోనూ ఇదే తరహా పద్ధతిని అమలు చేసి ప్రజల మన్ననలు పొందుతామని డిప్యూటీ కలెక్టర్లు తెలిపారు.


గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, సరూర్‌నగర్ సర్కిల్-5, ఎమ్మార్వో కార్యాలయం ప్రక్కన, సరూర్ నగర్, హైదరాబాద్.

కొటేషన్ నోటీసు

కొటేషన్ నోటీసు నెం.21/EE5/SRNR/GHMC/2025-26, తేదీ: 14-11-2025

క్రమ సంఖ్య: 1 నుండి 6 వరకు. ప్రముఖ సంస్థల నుండి సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించబడ్డాయి, తేదీ 17-11-2025 లేదా అంతకు ముందు సాయంత్రం 4:00 గంటల వరకు స్వీకరించబడతాయి మరియు అదే రోజు సాయంత్రం 4.01 గంటలకు తెరవబడుతుంది. ఇతర వివరాలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి నుండి కార్యాలయ పనివేళల్లో పొందవచ్చు. వస్తువుల వివరణ పరిమాణం: 1) ల్యాండింగ్ డోర్ సరఫరా మరియు డెలివరీ 2) కార్ డోర్ సరఫరా మరియు డెలివరీ 3) డోర్ డ్రైవ్ సరఫరా మరియు డెలివరీ 4) సెన్సార్ TVS సరఫరా మరియు డెలివరీ 5) కంట్రోలర్ ప్యానెల్ 7.5hp సరఫరా మరియు డెలివరీ 6) సర్వీస్ ఛార్జీలు. క్యాంటిటీ: 1. యూనిట్: ప్రతి ఒక్కటికి. షరతులు: 1. కొటేషన్లను 17-11-2025న లేదా అంతకు ముందు సాయంత్రం 4:00 గంటల వరకు స్వీకరించబడతాయి మరియు అవి సాయంత్రం 4.01 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, సర్కిల్-5, సరూర్నగర్, GHMC లో తెరవబడతాయి.

2. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్నగర్ ఎటువంటి కారణం చూపకుండానే కొటేషన్లను రద్దు చేసే హక్కును కలిగి ఉన్నారు.

సంబంధిత అధికారి చిరునామా: శ్రీ కె శ్రీనివాస్ .కె, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్‌నగర్ సర్కిల్-5, GHMC, హైదరాబాద్.

DIPR.RO.No.10672-PP/CL/Advt/1/2025-26 , Dt: 14-11-2025

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్ నగర్ సర్కిల్-5, GHMC


# జి ఫ్లోర్... జిగేల్...

● హైదరాబాద్లో భారతదేశపు తొలి గ్లోబల్ ఫ్లోరింగ్ సొల్యూషన్స్ ఎక్స్‌పో ● దేశవ్యాప్తంగా 60కి పైగా ప్రదర్శకుల ఉత్పత్తుల కనువిందు ● జి ఫ్లోర్ ఎక్స్‌పోను ప్రారంభించిన పరిశ్రమల మంత్రి డి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారతదేశంలో తొలిసారిగా ఫ్లోరింగ్సొల్యూషన్స్కు ప్రత్యేకంగా గ్లోబల్ ఫ్లోరింగ్ సొల్యుషన్స్ ఎగ్జిబిషన్ - జి ఫ్లోర్ ఎక్స్ పో 2025 పేరుతో నగరంలోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో కొలువుదీరింది. దీనిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హైటెక్స్ బిజినెస్ హెడ్ టి జి శ్రీకాంత్ మాట్లాడుతూ "జి ఫ్లోర్ ఎక్స్ పో 2025 సాధారణ ఎక్స్పో కాదు. ఇది వ్యాపార అవకాశాలకు వేదికగా నిలిచే శక్తివంతమైన ప్లాట్ఫాం," అని తెలిపారు. ఈ ప్రదర్శన ఇన్నోవేషన్, నెట్వర్కింగ్, ఇండస్ట్రీ కలాబరేషన్పై దృష్టి సారించిదని ఆయన పేర్కొన్నారు. ప్రదర్శనలో జి ఫ్లోర్ సమ్మిట్ 15వ తేదీ (శనివారం) జరుగనుందనీ ఇందులో ప్రముఖ నిపుణులు, ఆర్కిటెక్టులు, బిల్డర్లు, కాంట్రాక్టర్లు పాల్గొని పదార్థాల పనితీరు, సస్టైనబిలిటీ, ఆధునిక ఇన్ఫ్రాస్ట్రక్చర్కు అవసరమైన తాజా ఫ్లోరింగ్ ఇన్నోవేషన్లపై ఈ చర్చించనున్నారని వివరించారు. వినోద్ శశిధరన్, గ్రూప్ హెడ్ - ఓన్ షోస్ హైటెక్స్ మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ ప్రతి ప్రాజెక్ట్ భాగస్వామికి ఉపయోగకరమైన అవగాహన, అనుభవాలు అందిస్తుంది. నిర్మాణ సమాజంలో పరస్పర చర్చలు, పాఠాలు నేర్చుకునే అవకాశాన్ని ఇస్తుంది" అన్నారు. కాగా, ఫ్లోరింగ్ సొల్యూషన్స్కు ప్రత్యేకించిన తొలి జి ఫ్లోర్ ఎక్స్ పో కమర్షియల్, రెసిడెన్షియల్, ఇన్స్టిట్యూషనల్ వంటి విభాగాలకు సంబంధించిన ఫ్లోరింగ్ శైలులు మొత్తం ఒకే వేదికపైకి తెచ్చింది. ఈ మూడు రోజుల ఎగ్జిబిషన్లో దేశం నలుమూలల నుంచి వచ్చిన 60కి పైగా ఎగ్జిబిటర్లు ఆధునిక ఉత్పత్తులు, పదార్థాలు, సిస్టమ్స్, టెక్నాలజీలను ప్రదర్శిస్తున్నారు.

భవిష్యత్ ఫ్లోరింగ్ సొల్యూషన్స్కు ఇవి దారి చూపనున్నాయి. ఈవెంట్కు ఎమ్ వై కే లాటిక్రేట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ టైటిల్ స్పాన్సర్గా, ఓం మార్మో వరల్డ్ కో-స్పాన్సర్గా, వాల్యూ ప్యాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (వి- బాండ్) లాన్యార్డ్ పార్ట్నర్గా వ్యవహరిస్తున్నాయి ఈ మూడు రోజుల ఎగ్జిబిషన్లో బిల్డర్లు, డెవలపర్లు, ఆర్కిటెక్టులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, ప్రొక్యూర్మెంట్ నిపుణులు సహా 5,000 మందికి పైగా ట్రేడ్ విజిటర్లు పాల్గొనే అవకాశం ఉందని, ఈ నెల 16వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులతో మాట్లాడండి

● వ్యవసాయ శాఖ సెక్రటరీకి మంత్రి తుమ్మల ఆదేశం ● ఈ నెల 17 నుంచే జిన్నింగ్ మిల్లుల సమ్మె

తెలంగాణబ్యూరో ప్రతినిధి : ఈ నెల 17 నుంచి జిన్నింగ్ మిల్లులు సమ్మె ప్రకటించిన నేపథ్యంలో జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులతో మాట్లాడాలని వ్యవసాయశాఖ సెక్రటరీని మంత్రి తుమ్మల ఆదేశించచారు. జిన్నింగ్ మిల్లుల సమస్యలను సీసీఐ దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం దిశగా ఒత్తిడి తెస్తామని మంత్రి వెల్లడించారు. పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులకు మంత్రి తుమ్మల విజప్తి చేశారు. కేంద్ర జౌళి శాఖ సూచనల మేరకు రాష్ట్రంలో మరోసారి క్షేత్రస్థాయి పరిశీలన చేసి, జిల్లా వారీ సగటు పత్తి దిగుబడిని లెక్కించేలా కలెక్టర్లకు వెంటనే ఆదేశాలవ్వాని సెక్రటరీని ఆదేశించిన మంత్రి తుమ్మల ఈ మేరకు సీసీఐ వారు తీసుకొచ్చిన నిబంధనలు తమకు నష్టాలు కలిగించే విధంగా ఉన్నందున జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు ఈ నెల 17 నుంచి పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తామని అల్టిమెటం జారీ చేసిన నేపథ్యంలో, గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులతో మాట్లాడాలని వ్యవసాయశాఖ సెక్రటరీ గారిని ఆదేశించారు. శుక్రవారం వ్యవసాయశాఖ సెక్రటరీతో మాట్లాడిన మంత్రి తుమ్మల, సీసీఐ వారు తీసుకొచ్చిన %ా1,ా%2 నిబంధనలతో రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలను సీసీఐ ఎండి దృష్టికి తీసుకెళ్లి, వారి సమస్యల పరిష్కారం దిశగా సీసీఐ ప్రతినిధులతో మాట్లాడాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ... రాష్ట్ర రైతులు ఇప్పటికే అకాల వర్షాలతో ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని, సీసీఐ వారు తీసుకొచ్చిన తేమశాతం, ఎకరానికి 7 క్వింటాళ్ల పరిమితి అనే నిబంధనలు రైతులకు ముందు కాళ్లకు బంధం వేసినట్టు, గుదిబండలా తయారయ్యి, పంటను అమ్ముకోవడం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత కొంతకాలం నుండి ఇప్పుడిప్పుడే ఎండ తీవ్రత పెరిగి, పత్తిలో తేమ శాతం తక్కువ ఉండే సమయంలో, ఇపుడు జిన్నింగ్ మిల్లులు పత్తి కొనుగోళ్లను నిలిపేస్తామని చెప్పడం రైతులకు మరిన్ని ఇబ్బందులు తెచ్చిపెడతాయని అన్నారు. జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇప్పటికే కేంద్రం జౌళిశాఖ మంత్రికి, సీసీఐ ఎండి గారికి లేఖలు రాసినట్టు గుర్తుచేశారు. అయినప్పటికి కేంద్రం నుండి ఎలాంటి స్పందన లేదని, అయినప్పటికి జిన్నింగ్ మిల్లుల డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యల పరిష్కార దిశగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. అందుకోసం రాష్ట్ర అధికారులను ఢిల్లీకి వెళ్లి కేంద్ర అధికారులపై ఒత్తిడి తెచ్చేలా వ్యవసాయశాఖ కార్యదర్శిని ఆదేశించినట్టు పేర్కొన్నారు. అప్పటివరకు రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని జిన్నింగ్ మిల్లులు పత్తి కొనుగోళ్లలో ఎలాంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోకుండా, పత్తి కొనుగోళ్ళను చేపట్టాలని విజప్తి చేశారు. జిన్నింగ్ మిల్లుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తమ తరపున ఎప్పుడు పోరాడుతుందని తెలిపారు. రాష్ట్రంలో జిల్లావారి సరాసరి పత్తి దిగుబడి గణాంకాలను లెక్కించాలిః కేంద్ర జౌళి శాఖ సూచనల మేరకు రాష్ట్రంలో మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి జిల్లా వారీ సగటు పత్తి దిగుబడిని లెక్కించేలా కలెక్టర్లకు వెంటనే ఆదేశాలవ్వాని వ్యవసాయశాఖ సెక్రటరీని మంత్రి తుమ్మల ఆదేశించారు. గత సంవత్సరం దిగుబడిపై 10% పెరుగుదలను పరిగణనలోకి తీసుకుని ఈ సంవత్సరం పత్తి కొనుగోలు పరిమితిని ఎకరానికి 7 క్వింటాళ్లుగా నిర్ణయించడం జరిగిందని కేంద్ర జౌళిశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు. అయితే రాష్ట్రంలో చాలా జిల్లాలలో పత్తి దిగుబడి ఎకరానికి 11 క్వింటాళ్ల వరకు ఉంటుందని జిల్లా కలెక్టర్లు అంచనాల నేపథ్యంలో పత్తి కొనుగోలు పరిమితిని ఎకరానికి 7 క్వింటాళ్ల నుండి 11 క్వింటాళ్ల వరకు పొడిగించాలన్న మంత్రిగారి విజప్తి మేరకు, కేంద్ర జౌళిశాఖ జాయింట్ సెక్రటరీ గారు, తెలంగాణ రాష్ట్రంలో ఎకరానికి సరాసరి పత్తి దిగుబడి గణాంకాలని లెక్కించి పంపించాలని కోరడం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు జిల్లావారీ వాస్తవిక పత్తి దిగుబడి గణాంకాలు వెంటనే సేకరించి పంపేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ సెక్రటరిని మంత్రి తుమ్మల ఆదేశించారు.

# ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గణనీయమైన ఓటుశాతం నమోదైంది

● ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకుపోయాం ● ఆరు గ్యారెంటీల అమలును, ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని తెలిపాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఎన్నికల్లో పార్టీకి గణనీయమైన ఓటుశాతం నమోదు అయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రతి ఎన్నికల్లో గెలవాలని పోటీ చేస్తాం.. గత రెండు సంవత్సరాలుగా ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను ఎత్తిచూపడంలో మా పార్టీ నిజాయితీగా, చిత్తశుద్ధిగా పోరాడింది.. ఎన్నికలు ఎలా జరిగాయో ప్రతి ఒక్కరూ చూశారు.. ప్రతి సర్వేలో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని అన్ని సర్వే ఏజెన్సీలు చెప్పాయి.. తీరా చూస్తే కాంగ్రెస్ విజయం సాధించింది. ఏది ఏమైనా ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం.. ఈ ఎన్నిక కొత్త ఉత్సాహాన్ని, కొత్త బలాన్ని ఇచ్చింది. ఈ ఎన్నిక ద్వారా స్పష్టమైన ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అని ప్రజలు తీర్పునిచ్చారు. ఈ అంశాన్ని సానుకూల అంశంగా పార్టీ పరిగణిస్తున్నది అని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తెలంగాణ భవన్లో పార్టీ సీనియర్ నేతలతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి జూబ్లీహిల్స్లో పార్టీ గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మా పార్టీ అభ్యర్థికి రాజకీయ అనుభవం లేకపోయినా, చాలా కష్టపడి ఎన్నికల్లో గెలుపు కోసం పోరాటం చేశారు. మాగంటి సునీతకి కూడా అభినందనలు.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్క ఓటరుకు, ప్రజలకి పేరుపేరునా ధన్యవాదాలు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. 2014 నుంచి 2023 వరకు 7 ఉప ఎన్నికలు జరిగాయి. అన్ని ఉప ఎన్నికల్లో అప్పటి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికల్లోనూ గెలవలేదు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో కూడా ఒకటి, రెండు సీట్లకే పరిమితమైంది. ఒక్క ఉప ఎన్నికల్లో గెలవకపోయినా, డిపాజిట్లు కోల్పోయినా అప్పటి ప్రతిపక్ష పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వ వైఫల్యాలను, ఆరు గ్యారెంటీల అమలును, ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకుపోయాము. కులము, మతము పేరుతో రాజకీయం చేయలేదు. ప్రజలకు అవసరమైన అంశాలను మాత్రమే ప్రచారంలో చర్చకు పెట్టాం. ప్రభుత్వంలో ఉన్నవాళ్లు బూతులు మాట్లాడినా, ప్రచారం సందర్భంగా మేము హుందాగా ఉన్నాం. 10 సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపిన పార్టీగా మేము చేసిన అభివృద్ధిని చూపించాము. 5300 కోట్ల అభివృద్ధిని నియోజకవర్గానికి చేశామని ప్రజల ముందుకు పెట్టాము. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఎగ్గొట్టిన ప్రతి ఒక్క అంశాన్ని 'బాకీ కార్డు' రూపంలో ప్రజల ముందుకు తీసుకుపోయాం. హైడ్రా నుంచి మొదలుకొని, ఆటో అన్నల సమస్యల వరకు అనేక అంశాలను ప్రచారం సందర్భంగా ప్రజలకు తెలియజేసేలా ప్రచారం చేశాం. మా ఒత్తిడి కారణంగానే గ్యారెంటీల అమలుపైన ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష చేసే స్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చాం. మంత్రివర్గంలో మైనారిటీలకు స్థానం లేదని, ఆటోలకు జరుగుతున్న అన్యాయం పైన మా పార్టీ గళమెత్తితే, ప్రభుత్వం ఒత్తిడికి లోనై వారికి స్థానం కల్పించాల్సి వచ్చింది. గెలవాల్సింది పార్టీలు కాదు, గెలవాల్సింది ప్రజలు అని నమ్మే పార్టీ మాది. ఈ ఎన్నిక ఏ విధంగా జరిగిందో ప్రజల్లో, మీడియాలో చర్చ జరగవలసిన అవసరం ఉన్నది. ఎన్ని రకాలుగా అక్రమాలకు కాంగ్రెస్ పార్టీ పాల్పడిందో నెల రోజుల ముందు చెప్పాం. స్వయంగా అభ్యర్థి తమ్ముడికి దొంగ ఓట్లు ఉండడం, దొంగ ఓటరు కార్డుల పంపిణీ, షెడ్యూల్ మొదలు పోలింగ్ రోజు వరకు జరిగిన అక్రమాల గురించి ఎన్నికల కమిషన్కు అనేక ఫిర్యాదులు చేశాం. దీపావళి లాంటి పండగను సైతం పక్కనపెట్టి పార్టీ విజయం కోసం ప్రయత్నం చేసిన ప్రతి ఒక్క పార్టీ నేతకు, కార్యకర్తకు ధన్యవాదాలు అని కేటీఆర్ చెప్పారు.

# ఉన్నంతలో ప్రయత్నం చేశాం

● డబ్బుతోనే కాంగ్రెస్ పార్టీ గెలిచింది ● ఎంఐఎం మద్దతు ఆ పార్టీకి కలసి వచ్చింది ● జూబ్లీహిల్స్‌లో మా పార్టీ బలహీనం : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి : జూబ్లీహిల్స్ లో మేము ఎప్పుడూ ఒక కార్పొరేటర్ కూడా గెలవలేదు.. స్వాతంత్రం వచ్చినప్పుడు నుంచి ఎప్పుడు గెలవలేదని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి అన్నారు. తాము ఉన్నంతలో ప్రయత్నం చేశామని.. ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. ప్రత్యేక పరిస్థితులలో జూబ్లీహిల్స్ ఎన్నికలు జరిగాయని.. తమ పార్టీ అక్కడ బలహీనంగా ఉందన్నారు. ఓటమిని విశ్లేషించుకుంటామని తెలిపారు. ఓల్డ్ సిటీలో కూడా ఏ పార్టీ గెలవదన్నారు. ప్రజా తీర్పును మేము శిరసా వహిస్తాం.. ఎంఐఎం సహకరించడం వల్లే కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. రేవంత్ రెడ్డి ఏం చేశాడని అనుకూలంగా ఆయనకు ఓటేయాలని ప్రశ్నించారు. రెండు పార్టీలు కూడా కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాయి.. కేంద్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదన్నారు. దీనిపై తాము ఫిర్యాదు చేస్తామని.. జీహెచ్ఎంసీ ఎన్నికలపై దృష్టిపెట్టామన్నారు. జీహెచ్ఎంసీ మేయర్ పదవి గెలుచుకోవడమే మా లక్ష్యమన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జీహెచ్ఎంసీలో అనేక చోట్ల డిపాజిట్లు దక్కలేదని గుర్తు చేశారు. అనంతరం.. బీహార్ ఎన్నికలపై సైతం కేంద్ర మంత్రి కిషన్రెడ్డి స్పందించారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వానికి బీహార్ ప్రజలు పట్టడం కట్టారు.. మేము ఊహించనంత భారీ విజయాన్ని ప్రజలు ఇచ్చారు.. ఓటు చోరీ పై కాంగ్రెస్ పార్టీ విష ప్రచారాన్ని తిప్పికొట్టారు.. దేశమంతా ఎస్ఐఆర్ జరగాలి. జూబ్లీహిల్స్ లో ఓటర్ జాబితా తప్పులు తడకగా ఉంది.. కాంగ్రెస్ పార్టీ పని అయిపోయింది.. ప్రజల దృష్టిలో రాహుల్ గాంధీ నవ్వుల పాలయ్యారు.. ఈవీఎం హైజాక్ గురించి మాట్లాడుతున్న రాహుల్ గాంధీ మరి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎలా గెలిచాడు.." అని కిషన్రెడ్డి వ్యాఖ్యానించారు.

# త్వరలో గిగ్ వర్కర్లకు సామాజిక రక్షణ కల్పించే చట్టం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం త్వరలో గిగ్ వర్కర్లకు సామాజిక రక్షణ కల్పించే చట్టం తీసుకు వస్తోందని, దీనిని అసెంబ్లీ లోనూ ప్రవేశపెట్టనుందని తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ , కే ఫిన్టెక్ సహకారంతో శుక్రవారం హైదరాబాద్ లో జాతీయ పెన్షన్ వ్యవస్థ (ఎన్పీఎస్ ) - కార్పొరేట్లను సాధికారపరచడం, భారత్ను శక్తివంతం చేయడంపై కార్పొరేట్ కాన్క్లేవ్ను నిర్వహించింది. ఎన్పీఎస్ లో కార్పొరేట్ భాగస్వామ్యాన్ని పెంచడం మరియు సాంకేతికత దేశవ్యాప్తంగా, ముఖ్యంగా వెనుకబడిన వర్గాలకు పెన్షన్ యాక్సెస్ను ఎలా విస్తరించగలదో అన్వేషించడం ఈ కాన్క్లేవ్ లక్ష్యం. ముఖ్య అతిథిగా హాజరైన సభలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఐఏఎస్ మాట్లాడుతూ కోవిడ్-19 మహమ్మారి ఉద్యోగి-యజమాని సంబంధాలను గణనీయంగా దెబ్బతీసిందని, అయితే వారి మధ్య బంధాన్ని కూడా బలోపేతం చేసిందని అన్నారు. "ఈ సంక్షోభం ఉద్యోగుల విధేయతను అలాగే యజమానులు చూపిన శ్రద్ధ మరియు ఆందోళనను నిరూపించింది. కానీ ప్రశ్న ఏమిటంటే - ఎంతమంది ఉద్యోగులు ఆ విధేయత విలువను నిజంగా గుర్తిస్తారు?" అని ఆయన వ్యాఖ్యానించారు. పదవీ విరమణ ప్రణాళిక గురించి చర్చించడానికి చాలా మంది ఇప్పటికీ ఇష్టపడటం లేదని ఆయన గమనించారు. భారతదేశంలోని పెద్ద జనాభా మరియు దాని జనాభా ప్రయోజనంతో, రాబోయే దశాబ్దంలో 10% పెరిగే అవకాశం ఉన్న వృద్ధాప్య జనాభాకు సిద్ధం కావాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. తెలంగాణలో ప్రభుత్వ మరియు వ్యవస్థీకృత రంగ ఉద్యోగుల కోసం బాగా నిర్మాణాత్మకమైన పెన్షన్ ఫ్రేమ్వర్క్ ఉందని ఆయన పేర్కొన్నారు. "కానీ అసంఘటిత రంగంలోని వ్యక్తుల సంగతేంటి?" అని ఆయన అడిగారు.

రాబోయే అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టబడే తెలంగాణ గిగ్ మరియు ప్లాట్ఫామ్ వర్కర్స్ (రిజిస్ట్రేషన్, సోషల్ సెక్యూరిటీ మరియు వెల్ఫేర్) చట్టం, 2025 కింద తెలంగాణలోని గిగ్ మరియు ప్లాట్ఫామ్ కార్మికులు సామాజిక రక్షణ పొందబోతున్నారని శ్రీ రంజన్ హైలైట్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా పీఎఫ్ఆర్డీఏ మద్దతుతో అన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తోందని ఆయన అన్నారు. ప్రతి ఆర్థిక ఉత్పత్తిలో సాంకేతికతను చొప్పించాలి, "అని ఆయన అన్నారు. భారతదేశంలో 55 కోట్లకు పైగా శ్రామిక శక్తి ఉందని, అందులో 10 కోట్ల మంది మాత్రమే వ్యవస్థీకృత రంగంలో ఉన్నారని శ్రీ రామన్ ఎత్తి చూపారు.

"ఇది పెన్షన్ ఉత్పత్తులకు భారీ అవకాశాన్ని అందిస్తుంది. రు. ఈ కార్యక్రమంలో ఎన్పీఎస్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో అత్యుత్తమ కృషి చేసినందుకు తెలంగాణ కార్పొరేట్లైన ఎన్ఎండీసీ, సయోంట్, క్వాల్కోమ్ లను జయేష్ రంజన్ సత్కరించారు.


Standard Glass
Customer Inspired Excellence

స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్

సీఐఎన్: L29220TG2012PLC082904
రిజిస్టర్డ్ ఆఫీస్: డి-12, ఫేజ్ వన్, ఐడిఎ, జీడిమెట్ల, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500055
కార్పొరేట్ ఆఫీస్: 10వ అంతస్తు, పీఎస్ఆర్ హై నెస్ట్, హైదర్‌నగర్, కెపిహెచ్‌బి కాలనీ, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500085 ఫోన్: +040 35182204
ఇమెయిల్: corporate@standardglr.com వెబ్‌సైట్: www.standardglr.com

పోస్టల్ బ్యాలెట్ నోటీసు

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చే జారీ చేయబడిన జెనరల్ సర్క్యులర్ నం. 14/2020 తేదీ ఏప్రిల్ 08, 2020 మరియు జెనరల్ సర్క్యులర్ నం. 03/2025 తేదీ సెప్టెంబర్ 22, 2025, అలాగే భారత ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఎంసీఏ) ద్వారా జారీ చేయబడిన ఇతర సంబంధిత సర్క్యులర్ల ప్రకారం, సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 44 (ఇక మీదట "లిస్టింగ్ రెగ్యులేషన్స్" గా వ్యవహరించబడును), ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా వారిచే జారీ చేయబడిన సాధారణ సమావేశాలు ("ఎస్ఎస్-2") పై సెక్రటేరియల్ స్టాండర్డ్ మరియు ఇతర వర్తించే యాక్ట్, రూల్స్ మరియు రెగ్యులేషన్స్ (సమయానుకూలంగా సవరించిన విధంగా మరియు అమలులో ఉన్న సమయం కొరకు ఏవేని చట్టబద్ధ మార్పు లేదా రీ ఎనాక్ట్మెంట్ తో సహా) గా అందులో జారీ చేయబడిన కంపెనీలు (మేనేజ్మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 (ఇక మీదట "రూల్స్"గా వ్యవహరించబడును) యొక్క రూల్ 20 మరియు రూల్ 22తో చదువుకొనే కంపెనీల చట్టం, 2013 (ఇక మీదట "చట్టం"గా వ్యవహరించబడును) యొక్క సెక్షన్ 108 తో చదువుకొనే సెక్షన్ 110 మరియు చట్టం యొక్క ఏవేని ఇతర వర్తించు నిబంధనలు, రూల్స్, సర్క్యులర్లు మరియు నోటిఫికేషన్ల ననుసరించి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా, స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్ ("ది కంపెనీ") వారు దిగువ వ్యాపారం కొరకు ఎలక్ట్రానిక్ పద్ధతి ("రిమోట్ ఇ-ఓటింగ్") ద్వారా ఓటింగ్ ద్వారా, పోస్టల్ బ్యాలెట్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ నోటీసు ("నోటీసు") తేది: నవంబర్ 14, 2025 లో పొందుపరచిన విధంగా దిగువ తీర్మానములు ఆమోదించుట కొరకు వారి సభ్యుల నుండి ఆమోదాన్ని కోరుతున్నారు.

| అంశ సంఖ్య | తీర్మాన వివరణ | తీర్మానం రకం |
|---|---|---|
| 1. | ఎంప్లాయి స్టాక్ ఆప్షన్ స్కీం 2024 లో ఆమోద నిర్ధారణ | ప్రత్యేక తీర్మానం |
| 2. | ఎంప్లాయి స్టాక్ ఆప్షన్ ప్లాన్ 2024' లో సవరణలను పరిశీలించి ఆమోదించడం | ప్రత్యేక తీర్మానం |
| 3. | కంపెనీ యొక్క అనుబంధ సంస్థ(లు) (సబ్సిడియరీ కంపెనీ(లు))లో అర్హత కలిగిన ఉద్యోగులకు 'ఎంప్లాయి స్టాక్ ఆప్షన్ ప్లాన్ 2024' క్రింద ఉద్యోగుల స్టాక్ ఆప్షన్లు మంజూరు చేయడాన్ని ఆమోదించడం | ప్రత్యేక తీర్మానం |
| 4. | కంపెనీ యొక్క అసోసియేట్ సంస్థ(లు) (అసోసియేట్ కంపెనీ(లు))లో అర్హత కలిగిన ఉద్యోగులకు 'ఎంప్లాయి స్టాక్ ఆప్షన్ ప్లాన్ 2024' క్రింద ఉద్యోగుల స్టాక్ ఆప్షన్లు మంజూరు చేయడాన్ని ఆమోదించడం | ప్రత్యేక తీర్మానం |
| 5. | కంపెనీ పేరు మార్పు మరియు దానివలన కలిగే మెమొరాండమ్ ఆఫ్ అసోసియేషన్ మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ లో అవసరమైన సవరణలు చేయడం | ప్రత్యేక తీర్మానం |
| 6. | కంపెనీ యొక్క మెమొరాండమ్ ఆఫ్ అసోసియేషన్ లోని ఆబ్జెక్ట్ క్లాజ్ ను సవరించడం | ప్రత్యేక తీర్మానం |

పైన పేర్కొనబడిన నిబంధనలు మరియు ఎంసిఎ సర్క్యులర్లను అనుసరించి, ఇతర వాటితోపాటు, ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ప్రక్రియ మరియు విధానం సూచిస్తూ పోస్టల్ బ్యాలెట్ నోటీసు ("నోటీసు") ను ఆర్టిఎ / కంపెనీ / డిపాజిటరీలతో నమోదైన ఇ-మెయిల్ ఐడిలు గల మరియు డిపాజిటరీస్ నుండి **స్వీకరించిన నవెంబర్ 07, 2025 (కటాఫ్ తేదీ)** నాటికి లబ్దిదారుల యజమానుల యొక్క జాబితా / సభ్యుల రిజిష్టరులో పేరుగల సభ్యులకు ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా **శుక్రవారం, నవెంబర్ 14, 2025** న పంపడం జరిగింది. కటాఫ్ తేదీ నాటికి సభ్యుడుగాలేని వ్యక్తి అట్టి నోటీసును సమాచారం నిమిత్తం కొరకు మాత్రమే అని భావించవలెను.

పోస్టల్ బ్యాలెట్ ఫారాలు మరియు ప్రీ పెయిడ్ బిజినెస్ ఎన్వలప్లతోపాటు పోస్టల్ బ్యాలెట్ నోటీసు యొక్క భౌతిక కాపీలను ఎంసిఎ సర్క్యులర్స్ ద్వారా మంజూరు చేయబడిన మినహాయింపులకు అనుగుణంగా, ఇట్టి పోస్టల్ బ్యాలెట్ కొరకు సభ్యులకు పంపడం జరుగదు. సభ్యులు వారి సమ్మతి లేదా అసమ్మతిని రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టం ద్వారా మాత్రమే తెలియజేయవలసి ఉంటుంది.

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్ క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 మరియు చట్టం యొక్క సెక్షన్ 108, 110 మరియు ఇతర వర్తించు నిబంధనలు మరియు అందులో ఏర్పాటు చేయబడిన రూల్స్ ను అనుసరించి; కంపెనీవారు ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా వారు వారి ఓటును వేయుటకు వీలుగా సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయుటకు సంతోషిస్తున్నారు. కంపెనీవారు రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యములు ఏర్పాటు చేయుటకు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) యొక్క సేవలను ఏర్పాటు చేశారు. ఇ-ఓటింగ్ యొక్క వివరణాత్మక సూచనలను నోటీసు యొక్క భాగంగా అందివ్వడం జరిగింది, వాటిని వారి ఓటు వేయుటకు ముందు సభ్యులు జాగ్రత్తగా చదవగలరని మనవి. సభ్యులు దయచేసి దిగువ వాటిని గమనించగలరు:

| ఓటింగ్ ప్రారంభ తేదీ మరియు సమయం | ఓటింగ్ ముగింపు తేదీ మరియు సమయం |
|---|---|
| శనివారం, నవెంబర్ 15, 2025 - ఉదయం 9.00 గంటలకు (ఐఎస్‌టి) | ఆదివారం, డిసెంబర్ 14, 2025 - సాయంత్రం 5.00 గంటలకు (ఐఎస్‌టి) |

ఆదివారం, డిసెంబర్ 14, 2025న సా.5.00 గం.లకు ఐఎస్టి వద్ద ఎన్ఎస్‌డిఎల్ ద్వారా ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడుతుందని సభ్యులు దయచేసి గమనించగలరు. ఒకసారి ఓటు(లు) వేయబడితే, తదుపరి దానిని మార్చుటకు సభ్యులకు అనుమతించడం జరుగదు.

వివరణాత్మక నివేదిక మరియు పోస్టల్ బ్యాలెట్ నోటీస్, దానితో పాటు ఉన్న ఎక్స్ప్లనేటరీ స్టేట్‌మెంట్ మరియు ఈ-వోటింగ్ ఇన్‌స్ట్రక్షన్, కంపెనీ వెబ్‌సైట్ www.standardglr.com లో, అలాగే కంపెనీ ఈక్విటీ షేర్లు లిస్టింగ్ చేయబడిన స్టాక్ ఎక్స్ఛేంజెస్ — బిఎస్ఈ లిమిటెడ్ (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (www.nseindia.com) వెబ్‌సైట్‌లలో, అలాగే ఎన్ఎస్‌డిఎల్ వెబ్‌సైట్ www.evoting.nsdl.com లో కూడా అందుబాటులో ఉన్నాయి.

కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డువారు సాఫీగా మరియు పారదర్శక పద్ధతిలో రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ నిర్వహించుటకు పరిశీలకులుగా వై రవి ప్రసాద రెడ్డి, ఆర్‌పిఆర్ అండ్ అసోసియేట్స్ యొక్క ప్రొప్రైటర్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ (మెంబర్‌షిప్ నం. ఎఫ్‌సిఎస్ 5783, సి.పి. నం. 5360) గారిని, స్క్రూటినైజర్ గా నియమించింది

పోస్టల్ బ్యాలెట్ యొక్క ఓటింగ్ ఫలితాలు డిసెంబర్ 15, 2025న లేదా అంతలోపు కంపెనీ ద్వారా ప్రకటించబడును. ఓటింగ్ ఫలితాలతోపాటు పరిశీలకుల నివేదిక కంపెనీ వెబ్సైట్ అనగా www.standardglr.com పై ప్రచురించబడును మరియు కంపెనీ యొక్క వాటాలు జాబితాలో చేర్చబడిన స్టాక్ ఎక్స్ఛేంజ్లు అనగా ఎన్ఎస్ఇ మరియు బిఎస్ఇ వారికి తెలియజేయడం జరుగుతుంది. ఓటింగ్ ఫలితాలతోపాటు పరిశీలకుల నివేదిక ఎన్ఎస్‌డిఎల్ వెబ్‌సైట్ www.evoting.nsdl.com లో కూడా అందుబాటులో ఉన్నాయి

స్క్రూటినైజర్, ఈ-వోటింగ్ పూర్తయిన తర్వాత తన నివేదికను కంపెనీ ఛైర్మన్ లేదా ఆయన అధీకృతం చేసిన ఇతర వ్యక్తికి సమర్పిస్తారు. స్క్రూటినైజర్ ఇచ్చే ఓటు చెల్లుబాటు పై నిర్ణయం తుది నిర్ణయంగా పరిగణించబడుతుంది.

ఫలితాలు సోమవారం, డిసెంబర్ 15, 2025న ప్రకటించబడతాయి మరియు స్టాక్ ఎక్స్ఛేంజెస్, డిపాజిటరీస్, మరియు ఆర్‌టిఏ లకు తెలియజేయబడతాయి. ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్ www.standardglr.com లో కూడా ప్రదర్శించబడతాయి.

సాంకేతిక సహాయం

| | |
|---|---|
| ఎన్ఎస్ డిఎల్ డీమాట్ హోల్డర్లు | evoting@nsdl.com కు మెయిల్ పంపండి లేదా 022-4886 7000 నంబర్‌కు కాల్ చేయండి. |
| సీడీఎస్ఎల్ డీమాట్ హోల్డర్లు | helpdesk.evoting@cdslindia.com కు మెయిల్ పంపండి లేదా టోల్ ఫ్రీ నంబర్ 1800-21-09911 ను సంప్రదించండి. |

స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్ తరపున
Sd/-
తేదీ: నవంబర్ 14, 2025 కల్లం హిమ ప్రియా
స్థలం: హైదరాబాద్ కంపెనీ సెక్రటరీ మరియు కంప్లయన్స్ ఆఫీసర్

## ఇక 'బిఆర్ ఎస్'కు గడ్డు కాలమేనా?

జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అఖండ మెజారిటీతో విజయం సాధించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఈ ఎన్నికను, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన తొలి పెద్ద పరీక్షగా భావించారు. ఈ విజయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి, కాంగ్రెస్ అమలు చేస్తున్న 'ఆరు గ్యారంటీ'లకు ప్రజల నుంచి లభించిన ఆమోదముద్రగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్ కోటలు బద్దలవుతున్నాయని ఈ ఫలితం స్పష్టం చేసింది.
సిట్టింగ్ స్థానాన్ని కోల్పోవడం బీఆర్ఎస్ కు కోలుకోలేని విషయం. దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్ కుటుంబ సభ్యురాలిని బరిలోకి దింపినా, పార్టీకి పరాజయం తప్పలేదు. ఈ ఉప ఎన్నికను బీఆర్ఎస్ తరఫున వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. స్థానిక సమస్యలను, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న లోపాలను ఎత్తిచూపుతూ కేటీఆర్ ఎంతో కృషి చేసినప్పటికీ, ఓటర్లు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపారు. గతంలో తమకు తిరుగులేని పట్టు ఉన్న హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్కు ఎదురుదెబ్బ తగలడం పార్టీ శ్రేణుల్లో నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసింది. కేటీఆర్ చురుకైన ప్రచారం కూడా ఈ ఉప ఎన్నికలో ఫలించకపోవడం, పార్టీ భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.
ఈ విజయం ద్వారా, కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ నగరంలో తన పట్టును బలపరుచుకుంది. జూబ్లీ హిల్స్ గెలుపు కేవలం ఒక్క స్థానం గెలవడం మాత్రమే కాదు, ఇది రాష్ట్రంలో కాంగ్రెస్ అనుకూల పవనాలు బలంగా వీస్తున్నాయని తెలిపే సంకేతం. గతంలో ఈ స్థానం బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) నుంచి గెలిచిన గోపీనాథ్ , అనేక సంక్షేమ పథకాలు, స్థానిక పనులతో ప్రజల్లో మంచి పట్టు సాధించినా, ఈ ఉప ఎన్నికలో మాత్రం ఆ సింపతి గానీ, పాత పట్టు గానీ బీఆర్ఎస్కు పని చేయలేదు. స్థానిక ఎమ్మెల్యే కన్నా, రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం ఉంచారని అర్థమవుతోంది.
జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడానికి అనేక అంశాలు దోహదపడ్డాయి. బీఆర్ఎస్ వైఫల్యానికి ప్రధాన కారణం, గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయినా, హైదరాబాద్లో తమ పట్టు చెక్కుచెదరలేదని ఆ పార్టీ అతి విశ్వాసం ప్రదర్శించడం. పదేళ్ల పాలనపై ఉన్న వ్యతిరేకత ఇంకా కొనసాగుతోందని ఈ ఫలితం స్పష్టం చేసింది. సిట్టింగ్ ఎమ్మెల్యే మరణంతో సానుభూతిని ఆశించి కుటుంబ సభ్యురాలిని నిలబెట్టినప్పటికీ, ప్రజలు భావోద్వేగాల కంటే సుపరిపాలన మరియు హామీల అమలుకే ప్రాధాన్యత ఇచ్చారు. ఈ స్థానంలో బీఆర్ఎస్కు బలమైన క్షేత్ర స్థాయి నాయకత్వం లేకపోవడం, కేటీఆర్ వంటి అగ్రనేతలు ప్రచారం చేసినప్పటికీ, కింది స్థాయిలో ఓటర్లను పోలింగ్ కేంద్రాల వరకు తీసుకురావడంలో పార్టీ యంత్రాంగం విఫలమైంది.
మరోవైపు, కాంగ్రెస్ విజయం వెనుక స్పష్టమైన వ్యూహం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఎన్నికను తన ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణగా భావించి, పూర్తి శక్తితో పనిచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల ప్రభావం, ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల పట్ల ప్రజల్లో ఏర్పడిన సానుకూలతను కాంగ్రెస్ సమర్థవంతంగా ఓట్లుగా మార్చుకుంది. పేద, మధ్యతరగతి వర్గాల మద్దతు కాంగ్రెస్ వైపు బలంగా మళ్లింది. ముఖ్యంగా, జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న మైనారిటీ ఓటర్లను ఏకీకృతం చేయడంలో కాంగ్రెస్ విజయవంతమైంది. మజ్లిస్ బహిరంగ మద్దతు కూడా ఈ ఏకీకరణకు దోహదపడింది. అంతేకాకుండా, కాంగ్రెస్ పార్టీ పోలింగ్ బూత్ స్థాయి వరకు పటిష్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి, పోల్ నిర్వహణలో బీఆర్ఎస్ కంటే మెరుగైన పనితీరు చూపింది.
ఈ విజయం తెలంగాణ రాజకీయాలలో కాంగ్రెస్ స్థానాన్ని మరింత పటిష్టం చేసింది, ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగర ప్రాంతాలలో కూడా ఆ పార్టీ బలంగా ఎదుగుతుందని నిరూపించింది. ఈ ఫలితం బీఆర్ఎస్కు కేవలం ఓటమి కాదు, ఒక తీవ్రమైన హెచ్చరిక. తమ పార్టీలోని అంతర్గత సమస్యలను, నాయకత్వ లోపాలను సరిదిద్దుకోకపోతే, రాబోయే మహానగర పాలక సంస్థ ఎన్నికల్లో మరియు భవిష్యత్తులో నగరంలో తమ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని స్పష్టమవుతోంది. బీఆర్ఎస్ నాయకత్వం తమ వ్యూహాలను తక్షణమే పునఃసమీక్షించుకోవాల్సిన అవసరాన్ని జూబ్లీ హిల్స్ తీర్పు తెలియజేస్తోంది.
గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన తర్వాత, జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికను బీఆర్ఎస్ తమ శ్రేణుల్లో నైతిక స్థైర్యాన్ని నిలబెట్టుకోవడానికి ఒక ముఖ్యమైన అవకాశంగా భావించింది. తమకు పట్టున్న హైదరాబాద్ నగరంలో సిట్టింగ్ స్థానాన్ని కూడా నిలబెట్టుకోలేకపోవడం, పార్టీ కార్యకర్తలలో తీవ్ర నిరాశను కలిగిస్తుంది. పార్టీ అగ్ర నాయకత్వం, ముఖ్యంగా కేటీఆర్ వంటి వారు గట్టిగా ప్రచారం చేసినా ఫలితం దక్కకపోవడం, వారి నాయకత్వ సామర్థ్యంపై మరియు వ్యూహాలపైనా ప్రశ్నలు తలెత్తుతాయి. ఈ ఓటమి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలల్లోనే రావడం వల్ల, బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో ఏర్పడిన వ్యతిరేకత ఇంకా కొనసాగుతోందని, దానిని అధిగమించేందుకు పార్టీ ఎలాంటి కొత్త వ్యూహాలూ రూపొందించలేకపోయిందని స్పష్టమవుతోంది.
జూబ్లీ హిల్స్ నియోజకవర్గం అనేక రకాల ఓటర్లను కలిగి ఉన్న నగర ప్రాంతం. ఇక్కడ ఓడిపోవడం వల్ల, పట్టణ ప్రాంతాలలో బీఆర్ఎస్కు ఉన్న పట్టు కూడా సడలుతోందని రుజువవుతోంది. గతంలో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో బలంగా ఉన్న బీఆర్ఎస్, ఇప్పుడు రాజధాని నగరంలో కూడా ముఖ్యమైన స్థానాలను కాంగ్రెస్కు చేజార్చుకోవడం రాబోయే మహానగర పాలక సంస్థ ఎన్నికలకు పెద్ద ప్రమాద ఘంటిక. ఈ విజయం కాంగ్రెస్కు మైనారిటీలు, యువత మరియు సంక్షేమ పథకాల లబ్ధిదారుల నుండి లభించిన బలమైన మద్దతును సూచిస్తుంది. తమ సంప్రదాయ ఓటు బ్యాంకులలో కూడా కాంగ్రెస్ చీలిక తీసుకురాగలుగుతోందని బీఆర్ఎస్ భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.
జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఫలితం బీఆర్ఎస్కు ఒక బలమైన హెచ్చరిక మరియు రాజకీయ అంచున నిలబడి ఉన్నట్లు సంకేతం. అధికారం కోల్పోయిన తర్వాత కూడా సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోలేకపోతే, రాబోయే రోజుల్లో మిగిలిన ఎమ్మెల్యేలు కూడా పార్టీపై నమ్మకం కోల్పోయి, పార్టీ ఫిరాయింపులకు (వలసలకు) దారితీయవచ్చు. పార్టీలో ఇప్పటికే అంతర్గత గందరగోళం, నాయకత్వ సమస్యలు ఉన్న నేపథ్యంలో, ఈ ఓటమి పార్టీ ఐక్యతను మరింత దెబ్బతీస్తుంది. బీఆర్ఎస్ తమ వైఫల్యాలను వెంటనే గుర్తించి, ప్రజలకు దగ్గరయ్యేలా, బలమైన ప్రజా సమస్యలపై పోరాడేలా తమ విధానాలను మార్చుకోకపోతే, 2028 సార్వత్రిక ఎన్నికలకు ముందే తెలంగాణ రాజకీయాల నుండి ప్రాధాన్యతను కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఏదేమైనా ఇక 'బిఆర్ ఎస్' కు గడ్డు కాలం మొదలైందన్న సూచన ఈ ఎన్నిక ఫలితాలతో స్పష్టం!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# గిరిజన హక్కుల రక్షకుడు ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా



- ఈ సమస్త లోకం ఒకే కుటుంబంగా భావించిన మహోన్నతుడు
- బాండ్‌గావ్‌లో బ్రిటిష్ పాలన సవాలుగా అలుపెరుగని యుద్ధం
- గిరిజన గుర్తింపు, గౌరవం, స్వాతంత్ర్యం పోరాటాలకు ప్రతీక
- సంస్కర్త మరియు సామాన్య ప్రజలకు ఆధ్యాత్మిక మార్గదర్శకుడుగా ఎదిగిన వైనం
- అంత్యోదయ దృక్పథం, సర్వోద్భవానికి ఒక అడుగు, "ధర్తీ ఆబా" జీవితం



యోగి ఆదిత్యనాథ్
ముఖ్యమంత్రి, ఉత్తర ప్రదేశ్

ఆది కాలం నుంచే భారతీయ నాగరికత "వసుధైవ కుటుంబకం" అనే సూత్రప్రాయమైన ఆలోచన "ఈ సమస్త లోకం ఒకే కుటుంబం" అనే నమ్మకంఆధారంగా అభివృద్ధి చెందింది. ఈ భూమి వైభవం విస్తారమైన సామ్రాజ్యాలు, ప్రఖ్యాత వంశాలు వరకు మాత్రమే పరిమితం కాలేదు.ప్రకృతితో, విశ్వాసంతో సౌభావ్యంగా జీవనాన్ని మలచుకున్న విభిన్న సమాజాల లోతైన సంపదలోనూ అది ప్రతిఫలించింది. వీటిలో గిరిజన సమాజాలు భారతాత్మ యొక్క అత్యంత ప్రాచీనమైన, హృదయపూర్వకమైన వ్యక్తీకరణగా నిలుస్తాయి. అక్కడ భూమాత పట్ల భక్తి, స్వాభిమాన సాధనతో ఏకీభవించి, ఒకటిగా ప్రవహిస్తాయి.
భారతీయ ఆకాశంలో వెలిసే అనేక గిరిజన మహానాయకులలో, "ధర్తీ ఆబా" భగవాన్ బిర్సా ముండా సమానహీనమైన ప్రకాశంతో వెలుగునిస్తుంది. భారత గిరిజన చైతన్యాన్ని పునరుద్దీపింపచేసిన ఆయన పేరు, ఈరోజు గిరిజన గుర్తింపు, గౌరవం, స్వాతంత్ర్యం కోసం సాగిన పోరాటంకు ప్రతీకగా నిలుస్తోంది. బిర్సా ముండా 150వ జయంతి అనేది ఆయన గౌరవం, స్మరణ, దేశప్రేమకు మరియు అపరిమిత సంకల్పానికి ఘనమైన శ్రద్ధాంజలి.
భగవాన్ బిర్సా ముండా నవంబర్ 15, 1875న, జార?ండ్‌లోని ఉలిహాటు గ్రామంలో పేద రైతు కుటుంబంలోజన్మించారు.అయినప్పటికీ, ఆయన దృష్టి మరియు మేధస్సు అసాధారణంగా ఉన్నాయి. చిన్నతనంలోనే ఆయనలో నాయకత్వం, విజ్ఞానం, ఆలోచన శక్తి సమన్వయంగా కనపడింది. జర్మన్ మిషనరీ పాఠశాలలో చదివిన ఆయన, బ్రిటిష్ పాలకులు మరియు క్రిస్టియన్ మిషనరీల విధానాలను గమనించి, వారి నియంత్రణ భూభాగం మీద మాత్రమే కాకుండా, ప్రజల బంధిత ఆత్మపై కూడా వ్యాప్తి చెందిందని గుర్తించారు. ఈ అవగాహనలోంచి ఆయనలో జాగృతి యొక్క మొదటి విత్తనాలు విత్తబడ్డాయి, తద్వారా ఆయన పరిణత,దేవత సారూప్య నాయకుడు, సంస్కర్త మరియు సామాన్య ప్రజలకు ఆధ్యాత్మిక మార్గదర్శకుడుగా రూపుదిద్దుకున్నారు.
"ధర్తీ ఆబా" భగవాన్ బిర్సా ముండా తన జీవితాన్ని భూమి, నీరు, అడవులు వంటి తల్లిదేవి నిధుల రక్షణకు అంకితం చేశారు. ఆయన విదేశీ ఆధిపత్యానికి మాత్రమే కాదు, అన్యాయం, దోపిడి, మరియు సామాజిక అసమానతలతో కూడా అదే ఉత్సాహంతో పోరాడారు. భూభాగం స్వాధీనీకరణను ఆవరణగా తీసుకొని, బ్రిటిష్‌లు గిరిజన సమాజంలోని పూర్వీకుల భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించగా, వారిని వారి స్వయంగా మాతృభూమిలో పరాయి చేసినట్టయింది. ఈ సంక్షిప్త క్షణంలో బిర్సా ముండా ప్రకటించారు:"ఈ భూమి మా తల్లిబీ దీన్ని ఎవరు కూడా తీసుకోలేరు."ఈ స్పష్టమైన ఆహ్వానంతో, 1899లో ఉల్గులాన్, గొప్ప ప్రజల విప్లవం, జాతీయం గౌరవం మరియు స్వాతంత్ర్యానికి ప్రకటింపబడింది. ఆయన నాయకత్వంలో, ముండా యోధులు సింఘ్భుహామ్, ఖుస్టీ, టమార్, సర్వారా మరియు బాండ్‌గావ్ లో బ్రిటిష్ పాలనను సవాలు చేశారు. ఆయన జీవితకాలం సారాంశంగా 25 ఏళ్ళే అయినప్పటికీ, ఆయన ధైర్యం, దృష్టి, నాయ కత్వం చరిత్రలో మాకెప్పుడూ మర్చిపోలేని గుర్తుగా నిలిచింది మరియు తరాలక తరాలు ప్రేరణ ఇస్తోంది.
బిర్సా ముండా పోరాటం మత, సాంస్కృతిక, సామాజిక సవరణల చైతన్యంతో గాఢంగా ముడిపడి ఉంది. ఆయన చెప్పిన దాని ప్రకారం, అధీనత్వం కేవలం రాజకీయ సమస్యే కాక, మానసిక సమస్య కూడా. గిరిజన సమాజాన్ని ఆయన అంధవిశ్వాసం, ద్వంద్వచింతన, సామాజిక విభేదాలను వదిలివేయాలని పిలిపించారు. ఆయన ఆధ్యాత్మిక తత్త్వంలో కష్టం, నిజాయితీ, స్వాభిమానాన్ని కేంద్రంలో ఉంచారు. ఆయనకోసం ప్రకృతి పవిత్రం,భూమి, నీరు, అడవులు, కొండలు పూజనీయ వస్తువులు. ఆయన ముందస్తుగా హెచ్చరించారు. "భూమిని విడిచిన సమాజం నిలవదు" అని. ఈ సందేశం, పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర అభివృద్ధి యుగంలోనూ అద్భుతమైన ప్రభావం చూపుతోంది.
భారతదేశం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో, నవంబర్ 15ని గిరిజన గర్వ దినంగా ప్రకటించినప్పుడు, ఇది కేవలం గొప్ప వీరుని ప్రథమ నివేదిక మాత్రమే కాదు.ఇది మర్చిపోయిన చరిత్రను పునరుద్దీపించడమే, భారతదేశ ఆత్మనుబలపరుస్తుంది. ఈ గౌరవం అనేక గిరిజన నాయకులను గుర్తిస్తుంది, వీరు అడవులు, కొండలు, సరిహద్దు ప్రాంతాలలో కష్టాలను ఎదుర్కొంటూ కూడా, హృదయంలో స్వాతంత్ర్యం మరియు స్వాభిమాన దీపంను ఎప్పుడూ ఆగకుండా వెలిగించేవారు.2025ను గిరిజన గర్వ సంవత్సరంగా ప్రకటించడం ద్వారా ఈ దూరదర్శి దృక్పథం కొనసాగించబడుతుంది. ఈ దృక్పథంలో అభివృద్ధి కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే కాకుండా, సాంస్కృతిక పునరుజ్జీవనం, గౌరవం, స్వాభిమాన సంతృప్తిను కూడా స్వీకరిస్తుంది.
ఉత్తర ప్రదేశ్ భూమి గిరిజన సంప్రదాయాల సాంస్కృతిక సంపదకు జీవంతమైన సాక్ష్యం. తారూ, గోండ్, కోల్, భుయింగా, చెరో, ఖార్వార్, వంతంగియ వంటి సమాజాలు రాష్ట్ర సాంస్కృతిక నిర్మాణంలో లోతుగా ముడిపడి ఉన్నాయి. ఈ సమాజాల కష్టనిబద్ధత, ప్రజారంగ కళలు, జీవన శైలి "ధర్తీ ఆబా" ఆత్మను, ప్రకృతి పట్ల ప్రేమ, శ్రమకు గౌరవం, తల్లిదేవికి నిబద్ధతను ప్రతిబింబిస్తాయి.
రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సమాజాల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం అనేక పదేపదే కార్యక్రమాలు చేపట్టింది. సోనభద్రా, మిర్జాపూర్, లఖింపూర్ ఖేరి, బల్రాంపూర్ జిల్లాలలో సర్కారీ ఆశ్రమ పాఠశాలలు స్థాపించబడ్డాయి. బల్రాంపూర్‌లోని ఇలియా కొడర్‌లో తారూ గిరిజన మ్యూజియం వారి సాంస్కృతిక సంపదను సంకలనం చేసుకుంటూ, ఆచరించడంలో ప్రత్యేకంగా ఉంది. అలాగేప్రయాగ్రాజ్ మహాకుంభ్ 2025లో గిరిజన ప్రదర్శన వంటి వేదికలు, ఈ సమాజాలకు గౌరవం మరియు స్మృతిసారూపమైన వాణిను అందించాయి.
గోరఖ్‌పూర్, మహారాజ్‌గంజ్ మరియు సమీప ప్రాంతాలలో వంతంగియ సమాజాన్ని పునరావాసం చేయడం నుండి, త్రాగునీరు, రోడ్లు, విద్యుత్, ఆరోగ్య సంరక్షణ మరియు నివాస సౌకర్యాల వరకు అభివృద్ధి ప్రతి గిరిజన ప్రాంతానికి చేరింది. స్వతంత్ర అనంతరం సమస్యాత్మక గుర్తింపు సమస్యను ఎదుర్కొన్న వంతంగియ సమాజానికి ఇప్పుడు రెవెన్యూ గ్రామం గుర్తింపు, ఓటు హక్కు, స్వతంత్ర గుర్తింపు మరియు స్వావలంబన సాధన లభించింది. ఈ మార్పు అంత్యోదయ ఆత్మను ప్రతిబింబిస్తుంది, చివరి వారిని ముందరి స్థాయికి తీసుకువెళ్ళే స్ఫూర్తిగా నిలుస్తుంది.భగవాన్ బిర్సా ముంటా జీవితము మనకు సత్య స్వరాజ్ అంటే కేవలం రాజకీయ మార్పు మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి వ్యక్తి ఆత్మవిశ్వాసం సాధన అని బోధిస్తుంది. ఆయన చూపించినట్లుగా, ఒక దేశం ముఖ్యమైన బలాన్ని పొందుతుంది అది ప్రజలు తమ మూల్యాలు, సంప్రదాయాలు, సాంస్కృతిక వారసత్వంతో కొనసాగినప్పుడు.ఇదే తత్వాన్ని మార్గనిర్దేశకంగా తీసుకొని, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతి వ్యక్తికి గౌరవం, ప్రతి సమాజానికి అవకాశాలు, ప్రతి ప్రాంతానికి సమృద్ధి సాధించడానికి కృషి చేస్తోంది. ఈ అంత్యోదయ దృక్పథం, సర్వోద్భవానికి ఒక అడుగు, "ధర్తీ ఆబా" జీవితాన్ని ప్రతిబింబిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపులోని "సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్"లో ప్రతిఫలిస్తోంది.
ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా ఒక గర్వకరమైన, అటూటీ భారతీయ గుర్తింపుకి శాశ్వత ప్రతీక. ఆయన జీవితం మనకు చూపిస్తుంది, ఒక సమాజం తన సాంస్కృతిక మూలాల్లో నిలిచినంత వరకు, పోరాట దీపం ఎప్పుడూ వెలిగుతూ ఉంటుంది. ఆయన ప్రయాణం సత్యం, స్వాభిమానము, సంకల్ప శక్తి ప్రతిభను ప్రతిబింబిస్తుంది, సాధారణ వ్యక్తులు కూడా అసాధారణతను సాధించగలమని, చరిత్రను మలచగలమని సూచిస్తుంది. ఆయన 150వ జయంతి సందర్భంగా, మనం ప్రతిజ్ఞ చేయుదాం. భారతదేశంలోని ప్రతి గిరిజన సమాజం గౌరవం, విద్య, అవకాశాలు మరియు స్వాభిమానంతో ఎదగాలని. నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుంది, సమాజంలోని ప్రతి సభ్యుడు దేశాభివృద్ధిలో పాల్గొనగలుగుతున్నప్పుడు మాత్రమే.నా హృదయపూర్వక నివాళులు "ధర్తీ ఆబా" భగవాన్ బిర్సా ముండా గారికి.జై జోహార్!

# బీహార్‌లో ఎన్డీఏ మోగించిన విజయఢంకా



తేజస్విని
హైదరాబాద్

- మరోమారు పగ్గాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్న నితీష్
- సుదీర్ఘ పాలనలో ఎక్కడా కాన రాని అసంతృప్తి ఛాయలు
- మోడీ, నితీష్‌ల పాలనపై ప్రజలకున్న నమ్మకానికి అందిన విజయంమన్న ఎన్ డిఏ
- ధీటైన ప్రచారాలు నిర్వహించినా . బలమైన పోటీ ఇస్తామని తేలి పోయిన మహాఘటబంధన్
- సంప్రదాయ ఓటు బ్యాంకులపైనే కాంగ్రెస్ ఆర్జేడీలు ఆధారపడి చేసిన ప్రచారం కలసి రాని వైనం

బీహార్ అసెంబ్లీ ఎన్నికల తుది ఫలితాలు ఎన్ డి ఏ కి మరొకసారి అఖండ విజయాన్ని అందించాయి. ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ నాయకత్వం, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ రాష్ట్ర నాయకత్వంలోని సుపరిపాలనపై ప్రజలు నమ్మకం ఉంచారు. ముఖ్యంగా, నితీష్ కుమార్ సుదీర్ఘ పాలనపై సహజంగా ఉండే వ్యతిరేకతను ప్రధాని మోదీ అభివృద్ధి (వికాస్) అజెండా మరియు కేంద్ర సంక్షేమ పథకాలతో కూడిన బీజేపీ ప్రచారం సమర్థవంతంగా అధిగమించగలిగింది. ఈ విజయం ద్వారా బీజేపీ బీహార్లో అత్యధిక స్థానాలు గెలుచుకుని, పెద్ద పార్టీగా అవతరించింది. జేడీయూ స్థిరత్వాన్ని నిరూపించుకోగా, నితీష్ కుమార్ మళ్లీ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టడానికి మార్గం సుగమం అయింది. ఈ మొత్తం విజయం ఎన్డీఏ కూటమిలో ఐక్యత మరియు ఎన్నికల నిర్వహణ సామర్థ్యాన్ని మరోసారి బలంగా రుజువు చేసింది.
మరోవైపు, తేజస్వి యాదవ్ నేతృత్వంలోని మహాఘటబంధన్ ఈ ఎన్నికల్లో కొంతవరకూ పోటీ ఇచ్చినప్పటికీ, విజయం సాధించడంలో విఫలమైంది. యువతలో నిరుద్యోగ సమస్యలు, భారీ ఉద్యోగాల హామీ వంటి అంశాలతో తేజస్వి తీవ్రంగా పోరాడినా, పటిష్టమైన ఎన్డీఏ రాజకీయ వ్యూహాన్ని ఛేదించలేక పోయారు. ఆర్జేడీ యొక్క సంప్రదాయ ఓటు బ్యాంకు అయిన యాదవ్-ముస్లిం ఓటుపైనే అతిగా ఆధారపడటం, అలాగే గత లాలూ పాలన నాటి జంగల్ రాజ్ ఆరోపణలను ఎన్డీఏ సమర్థవంతంగా ప్రచారం చేయడంతో ఓటర్లు మళ్లీ నితీష్ వైపు మొగ్గు చూపారు. ఈ ఓటమి తేజస్వి యాదవ్కు నిరాశను మిగల్చగా, తమ కూటమిని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేసింది.
ఎన్నికల వ్యూహకర్త నుండి రాజకీయ నాయకుడిగా మారిన ప్రశాంత్ కిషోర్ స్థాపించిన జన సూరాజ్ పార్టీకి ఈ ఫలితాలు పూర్తి నిరాశను మిగిల్చాయి. బీహార్ రాజకీయాల్లో మూడో ప్రత్యామ్నాయంగా ఎదగాలని పీకే ప్రయత్నించినప్పటికీ, ఆయన అభివృద్ధి అజెండా బీహార్లో పాతుకుపోయిన కులం మరియు కూటమి రాజకీయాలను ఛేదించలేకపోయింది. ఈ ఎన్నికల ఫలితాలు పీకే ప్రయోగం తక్షణమే ఫలించదని ఈ ఎన్నికలు నిరూపించాయి. ఈ మొత్తం ఫలితం బీహార్ రాజకీయాలు ఇంకా స్థిరత్వం, కుల సమీకరణాలు మరియు పటిష్టమైన కూటమి నిర్మాణానికే ప్రాధాన్యత ఇస్తున్నాయని స్పష్టం చేస్తోంది. ఎన్డీఏ విజయం సాధించడంతో, జాతీయ స్థాయిలో దాని బలం పెరగగా, బీహార్ రాజకీయ భవిష్యత్తులో ఈ అంశాలు మరింత కీలక పాత్ర పోషించనున్నాయి.ఎన్డీఏ కూటమి విజయంలో అత్యంత ముఖ్యమైన వ్యూహం, "ద్వంద్వ నాయక త్వం" "అభివృద్ధి-సుపరిపాలన" నినాదాల కలయిక. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతీయ స్థాయి ప్రతిష్ట మరియు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు (ఉదా హ రణకు: ఆవాస్ యోజన, గ్యాస్ కనెక్షన్లు) ఒక బలమైన పునాదిగా పనిచే శాయి. ప్రధాని స్వయంగా పదేపదే బీహార్లో ప్రచారం చేసి, తమ ప్రభుత్వం బీహార్ అభివృద్ధికి కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. మరోవైపు, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యొక్క "సుపరిపాలన" , "శాంతిభద్రతల మెరుగుదల" నినాదాలు, ముఖ్యంగా 90వ దశకంలో ఆర్జేడీ పాలన నాటి 'జంగల్ రాజ్' ఆరోపణలను గుర్తు చేస్తూ, ప్రజల్లో భద్రతా భావాన్ని కలిగించాయి. ఈ రెండు నాయకత్వాలు వేర్వేరు వర్గాలను ఆకర్షించి, కూటమికి స్థిరమైన బలాన్ని అందించాయి. ఎన్డీఏ విజయంలో కీలకమైన అంశం పటిష్టమైన కూటమి ఐక్యత మరియు సీట్ల సర్దు బాటు వ్యూహం. ఈసారి, బీజేపీ మరియు జేడీయూ దాదాపు సమాన సంఖ్య లో సీట్లను పంచుకున్నాయి. జేడీయూకు వ్యతిరేకంగా ఉన్న ఓటు బ్యాంకును ఆకర్షిం చడానికి బీజేపీకి ఈ సమాన భాగస్వామ్యం దోహదపడింది. అంతేకాక, చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) వంటి చిన్న ప్రాంతీయ పార్టీలను కూటమిలో చేర్చుకోవడం వల్ల, ఎన్డీఏ సంప్రదాయేతర ఓటు బ్యాంకు లను కూడా గెలుచుకోగలిగింది. ఈ చిన్న పార్టీలు నితీష్ కుమార్ నాయక త్వంపై అసంతృప్తిగా ఉన్న కొన్ని కులసమూహాల ఓట్లను కూడా ఎన్డీఏ వైపు మళ్లించడం లో విజయ వంతమయ్యాయి. ఈ కూటమి విస్తరణ వ్యూహం బీహార్ రాజకీయా లలోని క్లిష్టమైన కుల సమీకరణాలను సమర్థవంతంగా సమం చేయగలిగింది.
మహిళా ఓటర్లపై ప్రత్యేక దృష్టి పెట్టడం ఎన్డీఏ వ్యూహంలో అత్యంత కీలకమైన భాగం. ప్రధాని మోదీ ప్రసంగాలలో తరచుగా మహిళల పాత్ర గురించి మాట్లాడారు. నితీష్ కుమార్ పాలనలో మద్యపాన నిషేధం, మహిళల కోసం ప్రవేశపెట్టిన పథకాలు మహిళా ఓటర్లను బలంగా ఆకర్షించాయి. మహిళా ఓటర్లు (మహిళా ఓటు) ఎన్డీఏ వైపు ఏకపక్షంగా మొగ్గు చూపడం వల్ల, మహాఘటబంధన్ యువతను ఆకర్షించడానికి చేసిన ప్రయత్నాలను సమతుల్యం చేయగలిగింది. చివరగా, బీజేపీ యొక్క పటిష్టమైన క్షేత్ర స్థాయి నిర్వహణ, ప్రతి నియోజకవర్గంలో తమ పార్టీ కార్యకర్తలు చురుగ్గా పనిచేయడం, ప్రభుత్వ పథకాల గురించి ప్రతి ఇంటికి వివరించడం వంటి అంశాలు ఎన్నికల రోజున ఓట్లను సమర్థవంతంగా కూడగట్టుకోవడంలో ఎన్ డి ఏ కు అసాధారణ విజయాన్ని అందించింది.
రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో 'ఓట్ల చోరీ' అనే అంశాన్ని, ముఖ్యంగా ఓటర్ల జాబితాల సవరణలో జరిగిన అవకతవకలపై ఆరోపణలను బలంగా ప్రయోగించినప్పటికీ, ఇది ఓటర్ల తీర్పును మళ్లించడంలో విఫలమైంది. ఈ రకమైన సాంకేతికపరమైన ఆరోపణలు సాధారణ ప్రజలను, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ఓటర్లను బలంగా ప్రభావితం చేయలేకపోయాయి. బీహార్ ఓటర్లు ఇంకా సంక్షేమం, స్థిరత్వం, కుల సమీకరణాలు వంటి అంశాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఎన్డీఏ కూటమి ప్రధాని మోదీ 'అభివృద్ధి', 'నితీష్ కుమార్ సుపరిపాలన' వంటి ప్రత్యక్ష ప్రయోజనాలను ప్రచారం చేస్తున్నప్పుడు, కాంగ్రెస్ నాయకత్వం వ్యవస్థపై ఆరోపణలు చేయడంతో, ఓటర్లలో విశ్వసనీయత లోపించింది. ఎన్నికల సమయంలో ఈ విధమైన వ్యూహం, ఆ పార్టీ ముందే ఓటమిని అంగీకరిస్తోందనే సంకేతాన్ని ఇచ్చింది తప్ప, పోరాట స్ఫూర్తిని పెంచలేదు.
మహాఘటబంధన్‌లో కాంగ్రెస్ వైఫల్యానికి ప్రధాన కారణం, ఆ పార్టీ నిర్మాణాత్మక బలహీనత మరియు స్థానిక నాయకత్వ లేమి. బీహార్లోని 243 అసెంబ్లీ నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి స్థిరమైన, పటిష్టమైన క్షేత్ర స్థాయి యంత్రాంగం లేదు. ప్రచారం విషయంలో కాంగ్రెస్ పూర్తిగా ఆర్జేడీపై ఆధారపడింది. అలాగే, ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్కి ఉన్నంత ఆకర్షణ, ప్రచారం చేసే సత్తా కాంగ్రెస్ నాయకులకు బీహార్ స్థాయిలో లేకపోవడం పెద్ద లోపంగా మారింది. కూటమి భాగస్వామ్యంలో కూడా కాంగ్రెస్కు ఆర్జేడీ తక్కువ సీట్లు కేటాయించడాన్ని బట్టి, బీహార్ రాజకీయాల్లో దాని బేరసారాల శక్తి బాగా తగ్గిపోయిందని స్పష్టమవుతోంది. అధిక స్థానాల్లో పోటీ చేసినప్పటికీ, వాటిని గెలుచుకోగలిగే సమర్థత కాంగ్రెస్కు లేకపోవడం వల్ల, ఎం జిబి విజయం సాధించడంలో విఫలమైంది.
మహాఘ టబంధన్లో ఆర్జేడీ అత్యధిక స్థానాలు గెలుచుకోవడానికి ప్రధాన కారణం, అది తన సంప్రదాయ యాదవ్-ముస్లిం ఓటు బ్యాంకును పటిష్టంగా నిలబెట్టుకోగలగడం. ఈ ఓటు బ్యాంకు బీహార్లో సుమారు 30 శాతం వరకు ఉం టుంది. తేజస్వి యాదవ్ యువ నాయకత్వం మరియు ఉద్యోగాల హామీ యువతలో ఆశలు రేకెత్తించాయి. ఆర్జేడీ తమకు కేటాయించిన సీట్లలో చాలా వరకు కుల సమీకరణాలు బలంగా ఉన్న స్థానాలను ఎంచుకుని, వాటిని గెలుచుకోగలిగింది. కాంగ్రెస్ మరియు ఇతర మిత్రపక్షాలు (సీపీఐ-ఎంఎల్ వంటివి మినహా) బలహీనంగా ఉండటం వల్ల, మహాఘాట్ బందన్ మొత్తం ఓట్లు ఆర్జేడీ చుట్టూ కేంద్రీకృతమయ్యాయి. ఈ విధంగా, కాంగ్రెస్ కూటమికి బలహీనమైన లింక్ గా మారగా, ఆర్జేడీ మాత్రం తన పరిధిలో అత్యధిక స్థానాలను గెలుచుకుని, కూటమిలో బలమైన ఏకైక పార్టీగా నిలబడింది.
ఎన్డీఏ విజయం ద్వారా స్పష్టమవుతున్న మరో కీలక అంశం, ప్రజల్లో ప్రధాని మోదీ యొక్క అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలపై ఉన్న అచంచలమైన విశ్వాసం. కేంద్ర ప్రభుత్వ పథకాలుబీముఖ్యంగా ఉచిత రేషన్, ఆవాస్ యోజన (గృహాలు), మరియు గ్యాస్ కనెక్షన్లు వంటివిబీసామాన్యులకు నేరుగా లబ్ధి చేకూర్చాయి. అందువల్ల, బీహార్ ప్రజలు రాష్ట్ర రాజకీయ కథనాల కంటే, తమకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరుస్తున్న కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం మరియు ఆర్థిక మద్దతు ముఖ్యం అని భావించారు. ఈ అంశం స్థానిక సమస్యలను అధిగమించి, ఎన్డీఏకు బలమైన ఓటు బ్యాంకును అందించింది.చివరగా, కుల సమీకరణాలు మరియు సామాజిక ఇంజనీరింగ్ ఇప్పటికీ బీహార్ ఎన్నికల రాజకీయాలకు బలమైన పునాదిగా ఉన్నాయని ఈ ఫలితాలు ధృవీకరిస్తున్నాయి. నిరుద్యోగం వంటి అంశాలపై ప్రతిపక్షం బలంగా ప్రచారం చేసినప్పటికి, ఎన్డీఏ కూటమి అత్యంత వెనుకబడిన తరగతులు, దళితుల మద్దతును నిలబెట్టుకోగలిగింది. ఈ వర్గాల మద్దతును బీజేపీ యొక్క సంప్రదాయ ఓటు బ్యాంకుతో కలపడం ద్వారా, ఆర్జేడీ యొక్క సాంప్రదాయ యాదవ్-ముస్లిం ఓటు బ్యాంకును సమర్థవంతంగా ఎదుర్కోగలిగింది. అలాగే, ప్రశాంత్ కిషోర్ వంటి కొత్త ప్రయోగాలపై ఓటర్లు సంశయాన్ని ప్రదర్శించారు. బలమైన, నిరూపించబడిన కూటమికే ఓటు వేయాలనే ఆచరణాత్మక వైఖరి బీహార్ ప్రజల మనస్తత్వంలో బలంగా ఉందనేది ఈ విజయం ద్వారా స్పష్టమవుతున్న సత్యం.బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ సాధించిన విజయం బీహార్ ప్రజల మనస్తత్వంలో ఒక స్పష్టమైన వైఖరిని ప్రతిబింబిస్తోంది: అది రాజకీయ స్థిరత్వం మరియు నిరూపితమైన సంక్షేమం పట్ల ఉన్న తిరుగులేని మొగ్గు. ఈ విజయం, నితీష్ కుమార్ సుదీర్ఘ పాలనపై ఉన్న వ్యతిరేకతను సైతం పక్కన పెట్టి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివృద్ధి అజెండాపై మరియు కేంద్ర పథకాలపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని ధృవీకరిస్తోంది. క్లిష్టమైన కుల సమీకరణాలు మరియు స్థిరమైన పాలన అనే అంశాలే ఇక్కడ కీలకంగా పనిచేశాయి. అందువల్ల, బీహార్ ఓటర్లు మార్పు కోసం ఆసక్తి ఉన్నప్పటికీ, అపారమైన అనుభవం లేని ప్రత్యామ్నాయాల కంటే, తమకు భద్రత మరియు కొనసాగింపును అందించే బలమైన కూటమికే ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని ఈ తీర్పు తేటతెల్లం చేసింది.

## నితీశ్ మెడలోనే బీ -హారం

బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి సీట్ల ప్రభంజనం సృష్టించింది.ఆ కూటమిలో ని ముఖ్యమైన పార్టీలన్నీ తమ ఓట్ల,సీట్ల శాతాల్ని గణనీయంగా పెంచుకున్నాయి.రెండు దశాబ్దాలుగా ముఖ్యమంత్రి పదవిని ఎలాగోలా చేతిలోనే ఉంచుకున్న నితీశ్ కుమార్,ఈసారి పద్ధతిగా పదో సారి అధిష్టించడానికి అర్హత పొందారు.ఆయన పార్టీ జేడీయూ అధిక సంఖ్యలో సీట్లు సాధించి,కూటమిలో మొదటి స్థానం పొంది పదవిని దర్జాగా పొందే స్థితిలో ఉన్నారు.బీజేపీ కూడా నాయకుడిగా ఆయన పేరే చెప్తూ వచ్చింది. కాబట్టి అన్నీ అనుకున్నట్టే జరగొచ్చు వారి విషయంలో.బీజేపీ ఎటూ బలంగానే ఉంది. అయితే ఈ సారి చిరాగ్ పాశ్వాన్ పార్టీ ఎల్జీపీ కూడా మంచి ఫలితాల్ని రాబట్టింది.ఆయన బీహార్ భవిష్యత్ రాజకీయాల్లో స్థానాన్ని మెరుగుపర్చుకుంటున్నటే.బాగా దెబ్బ తిన్న పార్టీ కాంగ్రెస్.నానాటికీ తీసికట్టుగా ఫలితాలు వస్తున్నాయి.తర్వాత పరాజిత స్థానం ఆర్జేడీ ది.ఓట్లు మరీ దారుణంగా తగ్గలేదు.దాదాపు 29 శాతం తో బాగానే ఉన్నట్టుంది కానీ సీట్లు మాత్రం బాగా తగ్గాయి. ప్రశాంత్ కిషోర్ ని కూడా రాజకీయ నేత గా భావిస్తే మాత్రం పరాజితుల్లో మొదటి స్థానం ఆయనదే.కానీ ఎవరూ అలా భావించడం లేదు.కాబట్టి ఎక్కడా డిపాజిట్లు రాకపోయినా మాట్లాడేవారు లేరు.స్థూలంగా,పైపైన చూస్తే ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి లో సీట్ల సర్దుబాటు చక్కగా ఉండి సత్ఫలితం పొందింది.వారి మధ్య కెమిస్ట్రీ విజయవంతం.అవగాహన,అంకెలు కలిసి వచ్చాయి. మహిళా ఓట్ల పెరుగుదల నితీశ్ వైపే మొగ్గింది. అత్యంత వెనుకబడిన వర్గాలు,మహిళలు ఎన్డీఏ వెంట నిలిచారు.ఇది నితీశ్,మోడీ జోడీల ఉమ్మడి విజయం.ఈ ఘన విజయం వల్ల ప్రత్యేక ఎలెక్టోరల్ రివిజన్ పై కమ్ముకున్న నీలి నీడల్ని విస్మరించరాదు.ఆ ప్రక్రియ లోప రహితం,సందేహాతీతం గా జరిగేలా చూడాలి. ఏది ఏమైనా చరిత్ర సృష్టించిన ఎన్డీఏ కూటమి కి అభినందనలు.

డా.డి.వి.జి.శంకరరావు,మాజీ ఎంపీ. 9440836931.

## ప్రశ్నార్థకంగా ప్రైవేటు ఆస్పత్రుల మనుగడ

కార్పోరేట్ ఆస్పత్రులు, ప్రైవేటు ఆస్పత్రులపై ఎక్కువ మందికి సదభిప్రాయం లేదు. ఏ చిన్న సమస్య చెప్పినా నాలుగైదు రకాల టెస్టులు రాస్తారని, మందులతో తగ్గిపోయే అనారోగ్య సమస్యలకు కూడా ఆపరేషన్ అంటారని, బిల్లు అధికంగా చేస్తారని... ఇలా అనేక భయాలు అన్ని వర్గాల ప్రజలకు ఉన్నాయి. గర్భిణీని తీసుకువెళితే, సాధారణ కాన్పుకు అవకాశం ఉన్నా, సిజేరియన్ ఆపరేషన్ అంటారని కూడా విమర్శలు ఉన్నాయి. నానా రకాలుగా రోగి కుటుంబాన్ని భయపెట్టి పీల్చిపిప్పిచేస్తారని, ప్రైవేటు ఆస్పత్రులకు వెళితే, అప్పులుపాలు కావడమేనన్న అభిప్రాయాన్ని అత్యధిక మంది వ్యక్తం చేస్తుంటారు. వారికి డబ్బే ప్రధానమని, రోగి ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోరని చెబుతుంటారు. కొన్ని సందర్భాలలో 'ఠాగూర్' సినిమాలో మాదిరిగా చనిపోయినవారికి కూడా వైద్యం చేసినట్లు నటించి, డబ్బు గుంజుతుంటారని వినవస్తుంటుంది.ఇక హెల్త్ ఇన్సూరెన్స్ ఉంటే, మరీ ఎక్కువబిల్లు చేస్తారని కూడా ఆరోపణలు వినవస్తుంటాయి. ఇందు లో చాలా వరకు నిజాలున్నప్పటికీ, అందరూ ఇలానే చేస్తారని చెప్పలేం. నిజాయితీగా, ధర్మబద్ధంగా ఫీజులు వసూలు చేసేవారు కూడా చాలా మంది ఉంటారు. రూపాయి ఫీజుతో వైద్యం చేసే డాక్టర్లు కూడా అనేక మంది ఉన్నారు. నాణానానికి రెండో వైపు ఉన్నట్లే, ప్రైవేటు ఆస్పత్రులు, ముఖ్యంగా చిన్న చిన్న ఆస్పత్రుల వారి బాధలు వర్ణనాతీతం. డాక్టర్ పట్టా పొందగానే, ఆస్పత్రి ఏర్పాటు, నిర్వహణ అంత తేలికైన విషయం ఏమీ కాదు. దానికి చాలా తతంగాలు ఉంటాయి. ఆస్పత్రులు అంటే, ప్రభుత్వ నిబంధనలు అంత సామాన్యంగా ఉండవు. ఆస్పత్రి భవనానికి ప్లాన్ అనుమతి పొందే దగ్గర నుంచి డాక్టర్ల పాట్లు మొదలవుతాయి. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి(%ణవీఎూ%) అనుమతి నుంచి లేబర్ ఆఫీసర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫైర్ సేఫ్టీ (ఏ గవర్నమెంట్ బిల్డింగ్స్‌కి ఉండదు) మొదలైన అనుమతులు దాదాపు 11 వరకు పొందాలి. ఇన్ని అనుమతులు పొందడం మన వ్యవస్థలో ఎంత ఖర్చు, కాలంలో కూడుకున్నదో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ట్రేడ్ లైసెన్స్ పేరిట చదరపు అడుగుకి రోడ్ వెడల్పునిబట్టి మున్సిపాలిటీకి కట్టే ప్రాపర్టీ టాక్స్ భారీగా ఉంటుంది.అంతే కాకుండా, మునిసిపాలిటీకి ప్రొఫెషనల్ టాక్స్, వాయు కాలుష్య టాక్స్, బెడ్ కి ఇంతని బయో వేస్ట్ ట్యాక్స్, జనరల్ వేస్ట్ టాక్స్... మొదలైనవి చెల్లించాలి. చిన్న పట్టణాలలో పాత భవనంలో ఆస్పత్రి ప్రారంభించాల నుకుంటే, పార్కింగ్ ప్రదేశం లేదని అనుమని ఇవ్వరు. ఏ ఇతర వ్యాపారానికి లేని నిబంధనలన్నీ ఆస్పత్రులకు ఉన్నాయి. విద్యుత్కు వాణిజ్య ధర చెల్లించాలి. ఇక చందాల పేరుతో రాజకీయ పార్టీలు, పేపర్ ప్రకటనలు, కేలండర్ ప్రకటనలు, టీవీ ప్రకటనలు, యూట్యూబ్ చానల్ ప్రకటనల పేరుతో అనేక మంది వస్తుంటారు. ఇటీవల కాలంలో ఈ తాగికి ఎక్కువైపోయింది.

- శిరందాసు నాగార్జున, - 9440222914

# జెఎస్‌డబ్ల్యు, అసామ్ ప్రభుత్వం కుదుర్చుకున్న మ్యూజియం



ముంబై/గువాహాటి, నవంబర్ 11, 2025: జెఎస్‌డబ్ల్యు గ్రూప్ మరియు అసామ్ ప్రభుత్వం కలిసి గువాహాటీలో ప్రపంచస్థాయి వారసత్వ మ్యూజియం స్థాపించేందుకు ఒప్పందం చేసుకున్నాయి. ఈ మ్యూజియం అసామీ కళ, సంస్కృతి మరియు వారసత్వాన్ని సంరక్షించి, ప్రపంచవ్యాప్తంగా సాంస్కృతిక మార్పిడి ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించనుంది. ఈ మ్యూజియం గువాహాటీ లోని ఖనాపారాలో ఉన్న సరీకల్చర్ ఫామ్ ప్రాంతంలో 45,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడనుంది. ప్రభుత్వానికి చెందిన ఈ స్థలాన్ని జెఎస్‌డబ్ల్యు గ్రూప్ నిర్మించబోతుంది మరియు మొత్తం ప్రాజెక్ట్ పద్ధతిగా జెఎస్‌డబ్ల్యు గ్రూప్ నిధుల ద్వారా ఫండింగ్ చేయబడుతుంది. ఈ మ్యూజియం ప్రపంచవ్యాప్త కళాఖండాలు, ప్రయాణించే ప్రదర్శనలను ప్రదర్శించే కేంద్రంగా మారనుంది. ముఖ్యంగా, ప్రారంభ ప్రదర్శనలో సిరిమంత సంకర్‌దేవ్ ఆధ్యాత్మిక మార్గదర్శకత్వంలో విత్తిన 17వ శతాబ్దపు పూజారాధనా వస్త్రం 'వృందావనీ వస్త్రం' ప్రదర్శించబడనుంది, ఇది ప్రస్తుతం లండన్‌లోని బ్రిటిష్ మ్యూజియంలో భద్రపరచబడింది.

అసామ్ ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ సర్మ ఈ భాగస్వామ్యాన్ని రాష్ట్ర సంస్కృతి దృష్టికోణంలో ఒక ముఖ్యమైన మెట్టుగా అభివర్ణించారు. ఆయన చెప్పారు, "ఈ మ్యూజియం మా రాష్ట్రానికి అగాధ గౌరవాన్ని కలిగిస్తుంది. ఇది సిరిమంత సంకర్‌దేవ్ స్ఫూర్తితో నిర్మించబడిన వృందావనీ వస్త్రాన్ని ఇంటికి తీసుకురావడం మాత్రమే కాదు, ఆసామీ కళ మరియు వారసత్వాన్ని ప్రదర్శించే అత్యాధునిక సౌకర్యాన్ని అందిస్తుంది."

జెఎస్‌డబ్ల్యు ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి సంగితా జిందాల్ అన్నారు, "కళ మరియు సంస్కృతికి ఉన్న శక్తిని మనం ఎప్పుడూ నమ్మాము. ఈ భాగస్వామ్యంతో, అసామ్ ప్రభుత్వానికి మ్యూజియం నిర్మాణంలో మద్దతు ఇవ్వడం మాకు గా ం వ ం గా భావిస్తున్నాము. ఈ మ్యూజియం భారతీయ సంస్కృతీ వారసత్వాన్ని సంరక్షించేందుకు మరియు ప్రపంచ సాంస్కృతిక మార్పిడి కోసం ఒక వేదికగా నిలిచేలా చేయడంలో మేము చాలా గర్వపడుతున్నాము."ఈ మ్యూజియంలో అత్యాధునిక వాతావరణ నియంత్రణ సౌకర్యాలు మరియు కళాఖండాల సంరక్షణను నిర్ధారించే భద్రతా వ్యవస్థలు ఉంటాయి. ఇది అస్సాం ప్రభుత్వం మరియు జెఎస్‌డబ్ల్యు గ్రూప్ మధ్య దీర్ఘకాలిక సహకారంగా నిలుస్తుంది, భారతదేశ సాంస్కృతిక సంపదను కాపాడటానికి మరియు అస్సామీ వారసత్వం పట్ల ప్రపంచ ప్రశంసలను పెంపొందించడానికి వారి ఉమ్మడి నిబద్ధతను సూచిస్తుంది.

## సేడ్మాక్ మెసాట్రానిక్స్ ఐపిఓ దాఖలు వివరాలు సారాంశం




సేడ్మాక్ మెకాట్రానిక్స్ లిమిటెడ్ సెబీకి డీఆర్‌హెచ్పీ దాఖలు చేస్తూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో 80,43,300 షేర్లను జారీ చేయనుందిబీ స్వంత మేధోసంపత్తితో అభివృద్ధి చేసిన నియంత్రణాధారిత ఎలక్ట్రానిక్ కంట్రోల్ యూనిట్లు భారతదేశం, అమెరికా, యూరప్ లోని మొబిలిటీ మరియు పారిశ్రామిక విభాగాలకు సరఫరా చేస్తూ సంస్థ ఆదాయాన్ని గత సంవత్సరాలలో గణనీయంగా పెంచుకుంది, జూన్ 2025 ముగిసిన మూడు నెలల్లో ₹2,173.57 మిలియన్ ఆదాయం, అదే వరుసలో ఫిస్కల్ 2025, 2024, 2023ల్లో వరుసగా ₹6,583.63 మిలియన్, ₹5,306.53 మిలియన్, ₹4,230.28 మిలియన్ నమోదు చేసిందిబీ లాభాలు కూడా పెరుగుతూ వచ్చి తాజా కాలంలో ₹170.69 మిలియన్‌గా ఉన్నాయిబీ భారతదేశంలో సెన్సర్‌లెస్ కమ్యూటేషన్ ఆధారిత ఐఎస్జీ ఈసీయూ తయారీలో తొలి సంస్థగా, దేశీయ మార్కెట్లో సుమారు 30% వాటా, జెన్సెట్ కంట్రోలర్లలో 75% కంటే పైగా వాటాతో అగ్రస్థానం కలిగి, గ్లోబల్ మార్కెట్లో 14% వాటా సాధించిన ఈ ఆఫర్‌కు ఐసిఐసిఐ సెక్యూరిటీస్, అవెండస్ క్యాపిటల్, యాక్సిస్ క్యాపిటల్ బీఆర్‌ఎల్‌ఎంలుగా వ్యవహరిస్తున్నారు.

## తాప్సీ పన్ను తో కలిసి డోవ్ "రీక్లెయిమ్ యోర్ కర్ల్స్" క్యాంపెయిన్




భారతదేశంలో సొంత దృక్కోణం, విశ్వసనీయత, మరియు ఆత్మవిశ్వాసం కలిగిన అందం కోసం ఎప్పటికప్పుడు పోరాటం చేస్తున్న డోవ్, ఈసారి "రీక్లెయిమ్ యోర్ కర్ల్స్" అనే క్యాంపెయిన్‌తో ప్రాచుర్యానికి వచ్చింది. ఈ క్యాంపెయిన్‌లో బాలీవుడ్ నటి తాప్సీ పన్ను కర్లి హెయిర్ (మంచి గిరిగిరి జుట్టు) ఉన్న మహిళల సౌందర్యాన్ని, బలాన్ని, మరియు వాటి వ్యక్తిత్వాన్ని సెలబ్రేట్ చేస్తోంది. ఈ క్యాంపెయిన్ కేవలం ఒక ప్రకటన కాదు, ఇది ఒక ఉద్యమం. ఇందులో ప్రతి మహిళా తన జుట్టును "ట్రిమ్" చేసే భయాన్ని పక్కన పెట్టి, గర్వంగా కర్ల్స్‌తో వెచ్చగలుగుటకు ప్రేరణ ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. తాప్సీ పన్ను ఈ క్యాంపెయిన్ గురించి మాట్లాడుతూ, "ఇది నాకు అత్యంత అనుబంధమైన క్యాంపెయిన్. నేను డోవ్‌కు చేరుకుని, కేవలం జుట్టు గురించి కాదు, కాన్ఫిడెన్స్, ఐడెంటిటీ, మరియు ఆత్మస్వీకారం గురించి ఒక చర్చను మొదలు పెట్టాలని కోరుకున్నాను," అని చెప్పింది. కర్ల్స్‌ను ప్రేమించడం మరియు వాటిని గర్వంగా ధరించడం ప్రతి యువకిపైనా ఇలాగే చూపించబడాలని ఆమె కోరింది. డోవ్, ఈ క్యాంపెయిన్ ద్వారా కర్ల్స్‌ను ఒక ప్రత్యేకతగా, సంతోషంగా, మరియు శక్తివంతమైనదిగా చూపించడానికి ప్రయత్నిస్తోంది. సామాన్యతను అంగీకరించే ప్రపంచంలో, డోవ్ మేము ప్రత్యేకంగా ఉన్నందుకు సెలబ్రేట్ చేస్తోంది. అలాగే, డోవ్ మహిళలను పిలుస్తోంది వారి కర్ల్ ప్రయాణాన్ని పంచుకోవడానికి, వాటి చిట్కాలు, ఫ్రస్ట్రేషన్స్, మరియు సాధించుకున్న బలాన్ని వివరిస్తూ, క్యాంపెయిన్‌ను ఒక కల్యాణ ఫలితంగా మార్చే ప్రయత్నం చేస్తోంది.

## అడ్వెంట్ హెూటల్స్ అంతర్జాతీయ ప్రతిపాదిత షేర్ల జాబితా ప్రకటన



ముంబయిలో ప్రధానంగా ఉన్న అడ్వెంట్ హెూటల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (అడ్వెంట్ హెూటల్స్), వలోర్ ఎస్టేట్ నుండి విభజన తర్వాత స్వతంత్ర అతిథ్య రంగ వేదికగా ఏర్పడి, దేశవ్యాప్తంగా విలాసవంతమైన హెూటళ్ల అభివృద్ధి-సంవాహకంలో దృష్టిసారించిన సంస్థగా, న్యాషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ మరియు బాంబే స్టాక్ ఎక్స్చేంజ్‌లలో నవంబర్ 13, 2025న జాబితాలో చేరనున్నట్లు ప్రకటించిందిబీ ప్రస్తుతం గోవా బాంబోలిమ్‌లో గ్రాండ్ హయత్ (313 గదులు ం అభివృద్ధిలో 113) మరియు ముంబయి అంధేరి ఈస్ట్‌లో హిల్టన్ (171 గదులు) నిర్వహిస్తున్న ఈ సంస్థ, రాబోయే సంవత్సరాల్లో ప్రెస్టీజ్ గ్రూప్‌తో భాగస్వామ్యంలో ఢిల్లీ ఏరోసిటీ వద్ద సెంట్ రీజిస్, మేరియట్ మార్క్విస్, ముంబయి వర్లీలో వాల్డార్ఫ్ ఆస్తోరియా, హిల్టన్, అలాగే బీకేసీ వద్ద 1,175 గదుల హెూటల్ సహా ఐదు కొత్త ప్రాజెక్టులు మిళితం కాగానే మొత్తం సుమారు 3,100 గదులకు విస్తరించనుందిబీ ప్రస్తుతం 200 కోట్లలోపు ఉన్న ఈబిడిటా, 2032 నాటికి 1,200 కోట్లకు పైగా పెరుగుతుందని అంచనా వేస్తూ, దీర్ఘకాలిక మదుపుదారుల విలువ సృష్టికి కట్టుబడి ఉన్న ఈ సంస్థ, అంధేరి ఈస్ట్‌లోని సాహార్ 5.4 ఎకరాల భూమిపై సుమారు 1.50 మిలియన్ చదరపు అడుగుల సమగ్ర అతిథ్య ప్రాజెక్ట్‌ను (సుమారు 4,500 కోట్ల జీడీవీ) ప్రెస్టీజ్-అడ్వెంట్ సంయుక్త సంస్థ ద్వారా అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించింది.

## బీఎల్‌ఎస్ ఇంటర్నేషనల్ అత్యుత్తమ త్రైమాసిక ఆర్థిక ఫలితాల ప్రదర్శన

BLS INTERNATIONAL

బీఎల్‌ఎస్ ఇంటర్నేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ 2025 సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికంలో ఇప్పటివరకు అత్యధిక స్థాయి పనితీరును నమోదు చేస్తూ కార్యకలాపాల ఆదాయం 48.8% పెరిగి రూ.736.6 కోట్లకు చేరగా, ఇబిఐటిడిఎ 29.7% పెరిగి రూ.212.8 కోట్లు, నికర లాభం 27.4% పెరిగి రూ.185.7 కోట్లకు చేరిన నేపథ్యంలో, చైనా అంతటా భారత వీసా కేంద్రాల నిర్వహణకు మూడు సంవత్సరాల ఒప్పందం, కజకిస్తాన్‌లో సైప్రస్ వీసా ప్రాసెసింగ్ బాధ్యతలు, లాటిన్ అమెరికాలో అర్జెంటీనాలో కొత్త కేంద్రం, ఈక్వెడార్‌లో విస్తరణ, బొలీవియాలో స్వీయ-నిర్వహణ నమూనాకు మార్పు వంటి కీలక అంతర్జాతీయ విజయాలతో పాటు యుఐడిఎఐనుండి రూ.2,055 కోట్ల విలువైన ఆధార్ సేవా కేంద్రాల ఒప్పందం, యుకేలో ట్రైఫెడియన్ హెూటల్ కొనుగోలు వంటి వ్యూహాత్మక చర్యలతో తన ప్రపంచ వ్యాప్త ఉనికిని, ప్రభుత్వ-పౌర సేవల రంగంలోని నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ, స్థిరమైన కార్యాచరణ సామర్థ్యం, విస్తరించిన పోర్ట్‌ఫోలియో, కొత్త కాంట్రాక్టులతో రాబోయే త్రైమాసికాలకు దృఢమైన వృద్ధి మార్గాన్ని ఏర్పరుచుకుంది.

## సాండిస్క్ ఇండియాలో డబ్ల్యూడి బ్లూ ఎస్ఎన్ 5100 ఎన్విఎంఇ ఎస్ఎస్‌డి లాంచ్




సాండిస్క్ తన తాజా డబ్ల్యూడి బ్లూ స్ఎన్ 5100 ఎన్విఎంఇఎస్ఎస్‌డిని భారతదేశంలో విడుదల చేసింది, ఇది సృజనాత్మకులు మరియు ప్రొఫెషనల్స్ కోసం రూపొందించబడింది. ఆధారిత వర్క్‌ఫ్లోల్ని వేగంగా ప్రాసెస్ చేయడం, 4కె మరియు 8 కె వీడియో ఎడిటింగ్ వంటి గట్టి పనులను నిర్వహించడం కోసం అత్యధిక పనితీరు అందిస్తుంది. శాండిస్క్ బిఐసిఎస్ 8 క్యూఎల్‌సి 3డి సిబిఎ నాండ్ మరియు శాండిస్క్ ఎన్కాష్ 4.0 సాంకేతికతలతో 7,100 ఎంబి/ఎస్ వరకు చదివే వేగం (1టిబి-2టిబి మోడల్స్) అందిస్తుంది. 500జిబి నుండి 4 టిబివరకు నిల్వ సామర్థ్యాలు, భారీ ఫైల్ ట్రాన్స్‌ఫర్లకు వేగవంతమైన పరికరం మరియు బలమైన పనితీరును అందిస్తాయి. ధర ₹3,899 నుండి ప్రారంభమవుతుంది, ఇది shop.sandisk.com మరియు ప్రముఖ ఈకామర్స్ సైట్లలో అందుబాటులో ఉంది.

# బిహార్ ఎన్నికల ప్రభావం: స్టాక్ మార్కెట్ సెంటిమెంట్ పై స్వల్ప మార్పు



ముంబై: బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం, స్టాక్ మార్కెట్ సూచీలు పుంజుకుంటాయని అందరూ భావించారు. కానీ, అంతరంగంలో కదలాడిన మార్కెట్లు అనుకున్న దానికన్నా విరుద్ధంగా నష్టాలతో కొనసాగాయి. ఆఖర్లో కొంత కొనుగోళ్ల మద్దతుతో స్వల్ప లాభాలు నమోదయ్యాయి. ఈ రోజు ఉదయం సెన్సెక్స్ ఆర్థిక మార్కెట్లలో వాల్‌స్ట్రీట్‌లో ఏఐ లింక్డ్ స్టాక్స్ పై అమ్మకాలు, డిసెంబర్లో వడ్డీ రేట్ల తగ్గింపు లేనట్లుగా ఫెడ్ అధికారులు సంకేతాలు ఇచ్చడంతో మార్కెట్ సెంటిమెంట్ దెబ్బతింది. ఈ ప్రభావం ఆసియా మార్కెట్లపై పడ్డట్లుగా, బిహార్ ఎన్నికలు మార్కెట్ పై ప్రత్యేక ప్రభావం చూపలేదు. మొత్తంగా, జాతీయ మార్కెట్లో కీలక కంపెనీల షేర్లు పలు మిశ్రమ రీతిలో పరిగణించబడ్డాయి. సెన్సెక్స్‌లో ఎటెర్నల్, బీఈఎల్, ట్రెంట్, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ షేర్లు లాభపడ్డాయి, కాగా ఇన్ఫోసిస్, టీఎంపీఈవీ, టాటా స్టీల్, ఐసీఐసీఐ బ్యాంక్ మరియు టెక్ మహీంద్రా నష్టపోయాయి. సెన్సెక్స్ ఉదయం 84,060.14 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,478.67) నష్టాల్లో ప్రారంభమైంది. దాదాపు రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 84,029.32 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. ఆఖరి గంటలో కొనుగోళ్ల మద్దతు కలిసొచ్చింది. ముఖ్యంగా పీఎస్‌యూ బ్యాంకుల్లో కొనుగోళ్లతో సెన్సెక్స్ చివరికి 84.11 పాయింట్ల లాభంతో 84,562.78 వద్ద ముగిసింది. నిఫ్టీ 30.90 పాయింట్ల లాభంతో 25,910.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.73గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, బీఈఎల్, ట్రెంట్, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, టీఎంపీఈవీ, టాటా స్టీల్, ఐసీఐసీఐ బ్యాంక్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.50 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4162 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# టాటా కెమికల్స్ 24వ సోమశేఖరన్ నాయర్ సైక్లోథాన్




గుజరాత్: మిథాపూర్‌లో నవంబర్ 9న టాటా కెమికల్స్ 24వ శ్రీ కే.ఎస్. సోమశేఖరన్ నాయర్ స్మారక సైక్లోథాన్ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం సమూహ ఆరోగ్యం, సామాజిక ఐక్యతను ప్రోత్సహించేందుకు, మరియు సోమన్ నాయర్ వారిని స్మరించేందుకు ఏర్పాటు చేయబడింది.

సైక్లోథాన్ రెండు రేస్ కేటగిరీలతో జరిగింది: 42 కి.మీ ఎండ్యూరెన్స్ మరియు 14 కి.మీ స్ప్రింట్. మొత్తం 266 మంది పాల్గొన్నారు, వీరిలో 147 మంది టాటా కెమికల్స్ ఉద్యోగులు కూడా ఉన్నారు. ప్రతి పాల్గొనేవారికి ఫినిషర్ మెడల్స్, టీ-షర్టులు, టైమింగ్ బిబ్స్, హైడ్రేషన్ సపోర్ట్ మరియు ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్ అందజేయబడ్డాయి.

ఈ సంవత్సరం 31 మహిళల పాల్గొనడం ప్రత్యేకం, ఇది సైక్లోథాన్ లో గరిష్ఠ మహిళా పాల్గొనికని సూచిస్తుంది. భవేష్ సుమనియా 42 కి.మీ రేస్‌ను 1 గంట 18 నిమిషాలు 22 సెకన్లలో పూర్తి చేసి విజేతగా నిలిచారు. జతిన్ మణేక్ మరియు ఇమ్తియాజ్ రజా అనుగత రన్నర్-అప్‌లుగా నిలిచారు. ఉద్యోగుల విభాగంలో జగదీష్‌సింహ వాధేర్ ముందుగా పూర్తి చేసి విజేతగా గుర్తించబడ్డారు.

రైనో రాజ్, వైస్ ప్రెసిడెంట్ %ఁ% సైట్ హెడ్, "ఈ సైక్లోథాన్ సోమశేఖరన్ నాయర్ వారి స్మృతికి నివాళి మాత్రమే కాక, ఆరోగ్యం, ఫిట్‌నెస్ ప్రాముఖ్యతను గుర్తు చేసే కార్యక్రమం" అని అన్నారు. 24వ ఎడిషన్ సమూహ సంకల్పం, ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, మరియు సోమశేఖరన్ నాయర్ వారిని స్మరించడం ద్వారా టాటా కెమికల్స్ కమ్యూనిటీపై స్థిరమైన ప్రభావాన్ని చూపిస్తుంది.

# వోల్‌ట్రాన్ భాగస్వామ్యంతో టాటా.ఈవీ మెగా చార్జింగ్ స్టేషన్లు ప్రారంభం




నంద్యాల: ప్రముఖ ఫోర్ వీలర్ ఈవీ తయారీదారు అయిన టాటా.ఈవీ, వోల్‌ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లను ప్రారంభించింది. ఈ సందర్భంగా టాటా ప్రయాణీకుల విద్యుత్ వాహన సంస్థ మరియు టాటా మోటార్స్ ప్రయాణీకుల వాహనాల విభాగం యొక్క చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ బాలజీ రాజన్ మాట్లాడుతూ ఈవీ వినియోగదారులకు అపూర్వమైన సౌకర్యం, విశ్వసనీయత మరియు సవా హామీని అందించేలా రూపొందించబడ్డాయన్నారు.

టాటా.ఈవీ మెగాచార్జర్‌ల నెట్‌వర్క్ ను దేశవ్యాప్తంగా 70కి పైగా క్రియాశీలక ప్రాంతాలకు పెంచుతుందని, ఈ కార్యక్రమం ద్వారా, టాటా.ఈవీ, ఛార్జింగ్ పాయింట్ నిర్వహణ సంస్థలతో (సిపివోలు) చురుకుగా భాగస్వామ్యం కుదుర్చుకుని, ప్రధాన అంతర్రాష్ట్ర మార్గాలు మరియు పట్టణ జనసమ్మర్థ ప్రాంతాలలో అతివేగ ఛార్జింగ్ దారులను (కారిడార్లను) ఏర్పాటు చేస్తోందన్నారు. కంపెనీ యొక్క దీర్ఘకాలిక లక్ష్యం, 2027 నాటికి 4,00,000 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్‌లను వాటిలో 500 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లు ఉంటాయన్నారు. "వోల్‌ట్రాన్ భాగస్వామ్యంతో, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్ లను శిక్షణ పొందిన ఉద్యోగులతో ఇరవైనాలుగు గంటలూ పనిచేసే మొట్టమొదటి ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ అతివేగ ఛార్జింగ్ కూడళ్ళు ప్రధాన నగరాలను అనుసంధానం చేస్తూ, ఈ రాష్ట్రాల్లోని ముఖ్య ప్రాంతాలలో నిరాటంక ఈవీ ప్రయాణాన్ని సాధ్యం చేస్తాయన్నారు. దేశవ్యాప్తంగా 70కి పైగా టాటా.ఈవీ మెగాచార్జర్ లు ఉన్నాయన్నారు. వోల్‌ట్రాన్ ప్రతినిధి రాజా శేఖర్ ఉప్పుటూరి మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ %ఁ% తెలంగాణలోని అన్ని ప్రధాన రహదారుల వెంబడి మా ఉమ్మడి బ్రాండ్‌తో కూడిన టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగాచార్జర్ స్టేషన్ లను ప్రారంభించడానికి టాటా.ఈవీ తో భాగస్వామ్యం అయ్యామని చెప్పారు.

హైదరాబాద్ తిరుపతి జాతీయ రహదారి లో హైదరాబాద్ మరియు తిరుపతి మధ్య ప్రయాణించే ఈవీ యజమానులు, తమ వాహనాలను చార్జ్ చేసుకుంటూ విశ్రాంతి తీసుకోవడానికి టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగాచార్జర్, మైదుకూరు (ఎన్‌హెచ్ 40 మార్గంలో), టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగాచార్జర్, మిర్యాలగూడ (ఎన్ హెచ్ 16 మార్గంలో),టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగాచార్జర్, తిరుపతి. హైదరాబాద్ మరియు తిరుపతిని అనుసంధానించే ప్రధాన హైవేల వెంట ఏర్పాటు చేశామన్నారు. ప్రతి స్టేషన్‌లో అధిక విశ్వసనీయత గల చార్జింగ్ కనెక్టర్లు, పరిశుభ్రమైన శౌచాలయాలు మరియు కేఫేటేరియాలు ఉన్నాయని చెప్పారు.

# యువత కోసం యమహా కొత్త ఈవీ లో బైక్లు




ఇండియాలో యమహా కొత్త ఎక్స్ఎస్ఆర్ 155 బైక్ ను ప్రారంభించింది. ఇది రొమాంటిక్ స్టైల్, ఆధునిక ఇంజినీరింగ్ కలిగిన బైక్, యువత మరియు మధ్యమ వయస్కులకు అనుకూలంగా ఉంది. ధర రూ. 1,49,990. ఇది ప్రతిభావంతమైన ప్రదర్శన, సౌకర్యం, మరియు రోడ్ పై ఉత్తమ అనుభవాన్ని అందిస్తుంది. యమహా తన మొదటి ఎలక్ట్రిక్ వాహనాలుఏరోక్స్-ఇ మరియు ఈసి-06 ను ప్రారంభించింది. ఏరోక్స్-ఇ అధిక పనితీరు, వేగవంతమైన యాక్సిలరేషన్ కలిగిన ఎలక్ట్రిక్ స్కూటర్, 106 కిమీ రేంజ్, స్మార్ట్ కనెక్టివిటీని అందిస్తుంది. ఈసి-06 నగర మరియు అంతర్గత ప్రయాణానికి సరైనదైన, 160 కిమీ రేంజ్ కలిగిన ఎలక్ట్రిక్ స్కూటర్.

ఫజ్-పోర్ట్రియోడ్ ఎఫ్జెడ్-రావ్ యువత కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది. దీని 149సిసి ఇంజిన్, 5-స్పీడ్ గేర్‌బాక్స్, ఫ్రంట్ %ఁ% రియర్ డిస్క్ బ్రేక్స్, సింగిల్-చానల్ ఎబిఎస్ సౌకర్యం కలిగి ఉంది. దీని ధర రూ. 1,17,218. ఇది నగర ప్రయాణం, ఫ్యాషన్ మరియు పనితీరును కలపుతుంది. యమహా భారతీయ మార్కెట్ లో ప్రీమియం మరియు ఎలక్ట్రిక్ చలనశీలత విభాగంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకుంటోంది. ఎక్స్ఎస్ఆర్ 155, ఏరోక్స్-ఇ,ఈసి-06 మరియు ఎఫ్జెడ్-రావ్ లాంటి కొత్త ఉత్పత్తులు యువత మరియు శ్రద్ధగల రైడర్ల కోసం ప్రదర్శన, డిజైన్, సాంకేతికతను అందిస్తాయి, మరియు సుస్థిరమైన, ఆధునిక రవాణా మార్గాలను సూచిస్తాయి.

# మలబార్ గోల్డ్ అంతర్జాతీయంగా హంగర్ ఫ్రీ విస్తరణ




మలబార్ గోల్డ్ & డైమండ్స్ హంగర్ ఫ్రీ వరల్డ్ కార్యక్రమాన్ని ఇథియోపియాకు విస్తరించింది. ఇది భారతదేశంలో మరియు జాంబియాలోని విజయవంతమైన అనుభవం ఆధారంగా కొత్త దశలో ప్రవేశిస్తోంది. కంపెనీ నికర లాభంలో 5%ను ఈ సవాళ్లను పరిష్కరించడానికి కేటాయిస్తుంది. హంగర్ ఫ్రీ వరల్డ్ ప్రోగ్రామ్ ప్రతి రోజూ 115,000 కంటే ఎక్కువ భోజనాలను 119 ప్రదేశాలలో అందిస్తుంది. జాంబియాలో మూడు పాఠశాలల్లో 900,000 భోజనాలు సరఫరా చేయబడిన తరువాత, ఇప్పుడు ఇథియోపియాలో 10,000 పిల్లలకు రోజువారీ భోజనాలు అందించడం లక్ష్యం. ఇథియోపియా కార్యక్రమం పాఠశాలలతో భాగస్వామ్యం, స్థానిక ప్రభుత్వంతో సమన్వయం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు సమాజంతో భాగస్వామ్యం ద్వారా అమలు అవుతుంది. ఇది స్కాలర్‌షిప్‌లు, మెంటర్‌షిప్‌లు, డిజిటల్ సాహిత్యం, లైబ్రరీ అభివృద్ధి వంటి కార్యక్రమాలను కూడా కలిగి ఉంటుంది. మలబార్ గ్రూప్ 1993 నుండి ESG (పర్యావరణ, సామాజిక, పాలనా) కార్యక్రమాలను నడుపుతూ వస్తోంది. ప్రధాన లక్ష్యాలు ఆరోగ్యం, హౌసింగ్, హంగర్ ఫ్రీ వరల్డ్, విద్య, మహిళల సాధికారత మరియు పర్యావరణ పరిరక్షణ. 27,500 మంది ప్రొఫెషనల్స్ 14 దేశాలలో 410 షోరూమ్‌లతో ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.

# భారత్‌లో శ్రేయస్సు దిగజారటం, మధుమేహం పెరుగుతోంది




భారతదేశంలో ఆరోగ్య పరిస్థితులు శ్రద్ధను ఆకర్షిస్తున్నాయి. ఐసిఐసిఐ లాంబార్డ్ వెల్‌నెస్ ఇండెక్స్ 2025 అధ్యయనం ప్రకారం, 17% మంది భారతీయులు మధుమేహంతో బాధపడుతున్నారు. జీవనశైలి వ్యాధులు, వత్తిడి, హృద్రోగాలు వంటి సమస్యలు తరాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా మిలీనియల్స్ మరియు కార్పొరేట్ ఉద్యోగుల్లో మధుమేహం ఎక్కువగా కనిపిస్తోంది, వీరి నిరంతర అలసట, నిస్త్రాణం, అధిక వత్తిడి ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయి.

తరాల విశ్లేషణలో, జెన్ జెడ్ అన్ని భౌతిక, మానసిక, సామాజిక, ఆర్థిక, పనిస్థల పరామితులలో దిగజారుతున్నట్లు కనిపిస్తోంది. జెన్ ఎక్స్ మరియు మహిళలు, ఫిట్నెస్, ఆర్థిక భద్రత, కుటుంబ బంధాలను మెరుగుపరుస్తూ, శ్రేయస్సులో పాజిటివ్ మార్పులు చూపుతున్నారు. యువత నియమరహిత జీవనశైలి, ఎక్కువ వత్తిడి కారణంగా త్వరగా ఆరోగ్య సమస్యల క్షేత్రంలో పడుతున్నారు.

కార్పొరేట్ ఉద్యోగులు, ముఖ్యంగా యువత, మహిళలు, శారీరక మరియు ఆర్థిక శ్రేయస్సులో వెనుకబడుతున్నారు. పని-జీవన సమతుల్యత సవాలు, కుటుంబ కలహాలు, అపరాధ భావనలు వారికి నిత్య సవాలు గా ఉన్నాయి. ఎక్కువ మంది తమ గుండె, మానసిక ఆరోగ్య సమస్యలను పక్కన పెడుతున్నారు, ఇది సమస్యలను తీవ్రతరం చేస్తోంది.

ఆహారం మరియు బీమా శ్రేయస్సు కోసం కీలకం. 66% మంది సమతుల ఆహారం పాటిస్తున్నా, ఎక్కువ మంది చక్కెర, ఉప్పు, కొవ్వు నియంత్రణలో విఫలమవుతున్నారు. ఆరోగ్య బీమా, ఫిట్‌నెస్ ట్రాకర్ వాడకం, సమగ్ర పరిష్కారాలు వ్యక్తుల శారీరక, మానసిక, ఆర్థిక, కుటుంబ శ్రేయస్సును పెంపొందిస్తున్నాయి. చిన్న అలవాట్లు, ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలు దీర్ఘకాలిక శ్రేయస్సుకు దారితీస్తున్నాయి.

# సానోఫీ కన్‌జూమర్ హెల్త్‌కేర్ త్రైమాసికం 3'25 ఫలితాలు

sanofi

సానోఫీ కన్‌జూమర్ హెల్త్‌కేర్ ఇండియా లిమిటెడ్, 2025 సంవత్సరపు మూడవ త్రైమాసికంలో ₹2339 మిలియన్ ఆదాయాన్ని సాధించి 46% వృద్ధిని నమోదు చేసింది. ఇంటర్నల్ సేల్స్ 20% పెరిగాయి, మరొకవైపు ఎగుమతులు 10ఎక్స్ పెరిగాయి, ఇది గత ఆర్థిక సంవత్సరంలో తక్కువ ఆధారంపై ఆధారపడి ఉంది. త్రైమాసిక పరిమాణంలో నికర లాభం ₹629 మిలియన్ చేరగా, ఇది 40% పెరిగింది. తొమ్మిది నెలల వ్యవధిలో ఆదాయం ₹6274 మిలియన్‌కు చేరగా, 13% వృద్ధి కనపడి, ఎగుమతులు 96% పెరిగాయి. హిమాంశు బక్షి, మేనేజింగ్ డైరెక్టర్, సానోఫీ, ఈ ఫలితాలను తమ వివిధ పోర్ట్ఫోలియో బలాన్ని తెలియజేస్తున్నాయని, స్వయంగా పునరుద్ధరించిన ఉత్పత్తులు మార్కెట్‌లో తిరిగి నిలబడినట్లు తెలిపారు.

## ఫెడ్‌ఎక్స్ హైదరాబాద్‌లో ఐఐఐటి వద్ద 1,200 చెట్లు నాటింది



ఫెడ్‌ఎక్స్ కార్పొరేషన్ ప్రపంచంలోనే అతిపెద్ద ఎక్స్‌ప్రెస్ రవాణా సంస్థ, హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఐఐఐటి క్యాంపస్‌లో 1,200 స్థానిక, వాతావరణ రెజిలియంట్ చెట్లను నాటినట్లు ప్రకటించింది. ఒక చెట్టు నాటబడింది తో కలిసి ఫెడెక్స్ కేర్స్ గ్లోబల్ కమ్యూనిటీ ఎన్గేజ్మెంట్ ప్రోగ్రాంయొక్క భాగంగా అమలు చేసిన ఈ కార్యక్రమం ఫెడ్‌ఎక్స్ భారతదేశంలో ఉల్లంఘించిన పర్యావరణ లక్ష్యాలకు పెద్దమొత్తంలో సహాయం చేస్తోంది. ఇది 23,000 చెట్లను 2.2 హెక్టార్ల విస్తీర్ణంలో నాటడం ద్వారా, వాతావరణ మార్పును తక్కువ చేస్తూ 466 మెట్రిక్ టన్నుల కార్బన్ డైఆక్సైడ్‌ను వాయుమండల నుండి శోషించగలుగుతుంది. ఈ కార్యక్రమం సమీప సమాజాలకు 15,000 మందికి లాభదాయకంగా మారుతుంది.

## వారీ ఎనర్జీస్ మానవ్ ఇన్వర్టర్ సిరీస్ లాంచ్

WAAREE®
One with the Sun

వారీ ఎనర్జీస్ 350 కి.వా.,6 ఎంపిపిటి మానవ్ సిరీస్ ఇన్వర్టర్‌లను యుటిలిటీ, కామర్షియల్ & ఇండస్ట్రియల్ (సి&ఐ), మరియు కుసుం యోజన సౌర ప్రాజెక్టులకు లాంచ్ చేసింది. ఈ మూడు-దశ విద్యుత్ గ్రిడ్-టైడ్ ఇన్వర్టర్‌లు అధిక సురక్షితత, ప్రగతి-పరమైన సామర్థ్యం, మరియు ప్రదర్శనని అందిస్తాయి. ఐపీ66 రక్షణ, అధిక-ఎంటీ కరోసన్ ప్రమాణాలు, 6 ఎంపిపిటి (80 ఎ కోసం ఎంపిపిటి), మరియు ం150% డిసి/ఎసి రేషియోతో మంచి శక్తి ఉత్పత్తి మరియు స్మార్ట్ మానిటరింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. దీని ద్వారా భారతదేశంలో సౌర ఉత్పత్తుల ప్రాజెక్టుల ఖర్చు తగ్గించడం మరియు దృఢమైన ప్రదర్శనకి హామీ ఇవ్వడం సాధ్యమవుతుంది. వారీ ఎకోసిస్టమ్ మరియు లాంగ్-టర్మ్ కస్టమర్ ట్రస్ట్ పెంచడానికి దేశవ్యాప్తంగా అనేక అథరైజ్డ్ సర్వీస్ పాయింట్‌లు (ఎఎస్పిలు) కలిగి ఉంది.

## స్నాప్ చివరి అవకాశం: 20వ నవంబరు వద్ద నోటిఫికేషన్ ముగియుట




సింపోసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్సిటీ) 2025 స్నాప్ టెస్ట్ రిజిస్ట్రేషన్ 20వ నవంబరున ముగియనున్నది. ఇది దేశవ్యాప్తంగా నిర్వహించే ఒక ప్రముఖ ఎంబీఏ ప్రవేశ పరీక్ష. స్నాప్ టెస్ట్, 79 నగరాల్లో జరగనుంది. పరీక్షను మూడు వేర్వేరు తేదీల్లో నిర్వహించబడుతుంది, అయితే అభ్యర్థులు మూడు ప్రయత్నాలు చేసే అవకాశం ఉంటుంది. ఉత్తమ స్కోరు ఆధారంగా అడ్మిషన్ ప్రక్రియ చేపట్టబడుతుంది. రిజిస్ట్రేషన్ ఫీజు ప్రతి ప్రయత్నానికి రూ. 2,250, అలాగే ప్రతీ కోర్సుకు రూ. 1,000 అదనంగా వసూలు చేస్తారు. నెగటివ్ మార్కింగ్ (25%) వర్తిస్తుంది. ఎంట్రీ అవసరం కలిగిన విద్యార్థులు కనీసం 50% మార్కులతో డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఈ పరీక్ష సిబిఎం పూనే, సిఐఎస్ఆర్, సిఐఎంసీ, సిఐబీ, ఎసిఎంఎచ్ఆర్డీ, సిఐఎంఎస్, సిఐడిటిఎం తదితర ప్రముఖ ఇన్‌స్టిట్యూట్స్‌కు అడ్మిషన్ అవకాశం కల్పిస్తుంది.

## మధుమేహం మరియు కంటి రక్షణపై అవగాహన వాకథాన్




ప్రపంచ మధుమేహ దినోత్సవం 2025 సందర్భంలో మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ హైదరాబాద్‌లో అవగాహన వాకథాన్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 75 మందికి పైగా పాఠశాల విద్యార్థులు, వైద్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు. వాకథాన్ ద్వారా ముందస్తుగా మధుమేహాన్ని గుర్తించడం, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించబడింది. ముఖ్యంగా మధుమేహం వల్ల కలిగే డయాబెటిక్ రెటినోపతి మరియు వయసు గల పెద్దలలో దృష్టి కోల్పోవడం వంటి సమస్యల గురించి ప్రజలను అవగాహన చేయడం ప్రధాన లక్ష్యం. మాక్సివిజన్ వైద్యులు రోగ నిర్ధారణ, కంటి పరీక్షల ప్రాముఖ్యతను వివరించి, ఆసుపత్రి చేపడుతున్న అవుట్రీచ్, స్క్రీనింగ్ క్యాంపులు, అవగాహన ప్రచారాలను హైలైట్ చేశారు. ఆరోగ్యకరమైన, అవగాహనతో కూడిన సమాజం కోసం సామూహిక సంకల్పంతో వాకథాన్ ముగిసింది.

## భారతీయ సర్వీస్ రంగంలో 2027కి ఎఐ కేసులు 50% పరిష్కారం




సేల్స్‌ఫోర్స్ యొక్క 7వ స్టేట్ ఆఫ్ సర్వీస్ రిపోర్ట్ ప్రకారం, భారతీయ సర్వీస్ నాయకుల కోసం ఎఐ ప్రాధాన్యత రెండవ స్థానంలో ఉంది, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపర్చడం తర్వాతే. ప్రస్తుతం భారత సర్వీస్ టీమ్‌లు 30% కేసులు ఎఐ ద్వారా పరిష్కరిస్తున్నాయి, 2027కి ఈ సంఖ్య 50%కి చేరుతుందని అంచనా. ఎఐ ఏజెంట్లు మనుష్యులతో కలిసి పని చేసి సాధారణ రొటీన్ పనులను స్వయంచాలకంగా చేయడం, సిబ్బంది కాంప్లెక్స్ పనులపై ఫోకస్ చేయడం సాధ్యమవుతుంది. ఎఐ వినియోగం ద్వారా సర్వీస్ ఖర్చులు తగ్గడం, కస్టమర్ సంతృప్తి పెరగడం, అప్‌సెల్ ఆదాయం 16% పెరగడం వంటి లాభాలు కనిపిస్తున్నాయి. ఉద్యోగుల దృష్టిలో కూడా ఎఐ ఉపయోగించే ప్రతినిధులు రొటీన్ పని తక్కువ, వృద్ధి అవకాశాలు ఎక్కువ అని భావిస్తున్నారు. సెక్యూరిటీ మరియు ఖచ్చితత్వం ఎఐ అమలులో ప్రధాన అంశాలుబీ 90% నాయకులు ఎదుర్కొన్న సవాళ్లు అంచనాకు తగినవిగా లేదా సులభంగా ఉంటాయని పేర్కొన్నారు. 44% భారత సర్వీస్ టీమ్‌లు మల్టీమోడల్ ఎఐ వినియోగిస్తున్నాయి, 90% వాయిస్ ఎఐ వినియోగదారులు కస్టమర్లకు సజావుగా హ్యూమన్ పరిష్కారాలకి మార్పు జరుగుతుందని తెలిపారు. ఎఐ ద్వారా భారతీయ సర్వీస్ రంగం వేగవంతమైన, వ్యక్తిగతీకరించిన, సామూహికంగా ప్రభావవంతమైన కస్టమర్ అనుభవాలను అందించడానికి దిశానిర్దేశం అవుతుంది, గ్లోబల్ ప్రమాణాలను స్థాపిస్తోంది.

## హౌస్ ఆఫ్ సంటోరి రోకు జిన్ - సకురా బ్లూమ్ ఎడిషన్ భారత్‌లో ప్రవేశం




హౌస్ ఆఫ్ సంటోరి కొత్త రోకు జిన్ – సకురా బ్లూమ్ ఎడిషన్‌ను భారత మార్కెట్లో పరిచయం చేసింది. జపాన్ సకురా పువ్వు మరియు ప్రసిద్ధ హనామి ఉత్సవం నుంచి ప్రేరణ పొందిన ఈ ఎడిషన్ జపాన్ వసంతకాల సుగంధం మరియు సౌందర్యాన్ని ప్రతిబింబిస్తుంది. సకురా పువ్వు యొక్క మృదువైన, ఫ్లోరల్ సువాసన, కొద్దిగా ఉప్పుగల సువాసనతో మిక్స్ అయి, నాజుకైన, సంతులిత రుచిని అందిస్తుంది. రోకు జిన్ సంతరీ సిగ్నేచర్ ఆరు జపనీస్ బోటానికల్స్ మిశ్రితంగా తయారు చేసిన ఈ ఎడిషన్, సకురా స్వీట్లను మరింత చక్కగా ప్రతిబింబిస్తుంది. భారత్‌లో దీని ప్రవేశం పండుగలు, వివాహాల సీజన్‌కు ముందుగా, ప్రత్యేక కానుకలు మరియు వేడుకల సందర్భాలకు సరైన విలువైన ఎంపికగా నిలుస్తుంది. ఈ సంవత్సరం ప్రారంభంలో ముంబై మరియు ఢిల్లీ డ్యూటీ ఫ్రీతో సహా భారతదేశంలోని కీలకమైన విమానాశ్రయాలలో గ్లోబల్ ట్రావెల్ రిటైల్‌లో పరిమిత కాలంలో ప్రవేశపెట్టిన తర్వాత, ది హౌస్ ఆఫ్ సన్‌టోరీ యొక్క అద్భుతమైన రోకు జిన్ – సాకురా బ్లూమ్ ఎడిషన్ ఇప్పుడు భారతదేశంలోని ఎంపిక చేసిన నగరాల్లో అందుబాటులోకి రానుంది, కాలక్రమేణా దేశవ్యాప్తంగా విస్తరించే ప్రణాళికలతో. దేశం ఉత్సాహభరితమైన పండుగ మరియు వివాహ సీజన్‌కు సిద్ధమవుతున్న తరుణంలో ప్రారంభించబడుతున్న రోకు సాకురా బ్లూమ్ ఒక విలక్షణమైన బహుమతి ఎంపికగా మరియు వేడుకల క్షణాలకు ఒక అధునాతన అదనంగా నిలుస్తుంది. దాని సొగసైన ప్యాకేజింగ్ మరియు సున్నితమైన రుచి ప్రొఫైల్‌తో, ఇది ప్రత్యేక సందర్భాలు మరియు ఆలోచనాత్మక ఆనందాల కోసం ఖచ్చితంగా రూపొందించబడింది.



"మనం భయపడాల్సిన ఏకైక విషయం భయం."
ఫ్రాంక్లిన్ డి. రూజ్‌వెల్ట్



"భవిష్యత్తును అంచనా వేయడానికి ఉత్తమ మార్గం దానిని సృష్టించడం."
అబ్రహం లింకన్



"గొప్ప పని చేయడానికి ఏకైక మార్గం మీరు చేసే పనిని ప్రేమించడం."
స్టీవ్ జాబ్స్

# ఎన్డీఏకు ప్రచండ విజయం

● ఇది ప్రజాస్వామ్య వాదుల అందించిన ఫలం ●బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్ డి ఏ విజయం పై ప్రధాని వ్యాఖ్య
● మరోసారి జంగిల్‌రాజ్ రావొద్దని బిహార్ యువత నిర్ణయించుకున్నారు ●ఎన్‌డిఏ భాగస్వామ్య పార్టీలకు ప్రధాని శుభాకాంక్షలు
●తగిన తీర్పు ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు

పట్నా బిహార్? అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్?డీఏ సాధించిన భారీ విజయం సాధించిన నేపథ్యంలో ప్రధాని మోదీ శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది సుపరిపాలన, అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయ స్ఫూర్తికి లభించిన విజయమని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఎక్స్? వేదికగా బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్?, ఎల్?జేపీ (రామ్ విలాస్?) అధినేత చిరాగ్ పాసవాన్?, హెచ్?ఏఎం నేత జితన్ రామ్ మాంఝీ, ఆర్?ఎల్?ఎం అధినేత ఉపేంద్ర కుశ్వాహాలకు మోదీ అభినందనలు తెలిపారు.'2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్?డీఏకు చారిత్రాత్మకమైన, అపూర్వమైన విజయాన్ని అందించిన నా బిహార్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ కృతజ్ఞతలు' అని ప్రధాని మోదీ ఎక్స్? వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఈ అఖండ ప్రజాతీర్పు ప్రజలకు సేవ చేయడానికి, బిహార్ కోసం సరికొత్త సంకల్పంతో పనిచేయడానికి ఎన్?డీఏను మరింత శక్తిమంతం చేస్తుందని ఆయన అన్నారు.

**ఎన్?డీఏ ట్రాక్ రికార్డ్?**

'ఎన్?డీఏ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం కృషి చేసింది. మా ట్రాక్ రికార్డును, రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే మా దృష్టిని చూసిన ప్రజలు, మాకు భారీ మెజారిటీ ఇచ్చారు' అని ప్రధాని మోదీ అన్నారు. 'ప్రతి ఎన్?డీఏ కార్యకర్తకు నా ధన్యవాదాలు. వారు అవిశ్రాంతంగా శ్రమించి, అధికార కూటమి అభివృద్ధి జెండాను ప్రజల్లోకి తీసుకెళ్లారు. వారిని నా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను' అని మోదీ పేర్కొన్నారు. "రానున్న రోజుల్లో మేము బిహార్ అభివృద్ధి కోసం మరింత చురుకుగా పనిచేస్తాం. ఇక్కడి మౌలిక సదుపాయాలకు, రాష్ట్ర సంస్కృతికి కొత్త గుర్తింపును ఇస్తాం. ఇక్కడి యువతకు, మహిళలకు సుసంపన్న జీవితానికి తగిన అవకాశాలు లభించేలా చేస్తాం" అని మోదీ తెలిపారు.

**జంగిల్ రాజ్?కు కాలం చెల్లింది!**

మరోవైపు బిహార్?లో ఎన్?డీఏ విజయం సాధించిన నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్? షా శుక్రవారం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి నీతీశ్? కుమాంకు శుభాకాంక్షలు తెలిపారు. బిహారీలు వేసిన 'ప్రతి ఓటు నమ్మకానికి ప్రతీక' అని ఆయన వ్యాఖ్యానించారు. "అభివృద్ధి చెందిన బిహార్?ను విశ్వసించే ప్రతి బిహారీకి ఈ విజయం దక్కింది. ఆటవిక పాలన, బుజ్జగింపు రాజకీయాలు చేసేవారికి ఇక రాష్ట్రాన్ని దోచుకునే అవకాశం ఉండదు. ప్రజలు ఇప్పుడు పనితీరు ఆధారంగా మాత్రమే తీర్పు ఇస్తున్నారు. ప్రధాని మోదీ, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్?, ఎన్?డీఏ నేతలు, కార్యకర్తలు అందరికీ నా అభినందనలు. బూత్? స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవిశ్రాంతంగా పనిచేసిన బిహార్ కార్యకర్తలు అందరికీ నా వందనాలు" అని ఎక్స్? వేదికగా పేర్కొన్నారు.

'బిహార్? తీర్పు మా ప్రభుత్వంపై ఓటర్లకు ఉన్న నమ్మకాన్ని, ముఖ్యంగా మహిళల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. మోదీ నాయకత్వంలో ఎన్?డీఏ చూపించిన ఆశావాదం, నమ్మకంలో నేను బిహార్ ప్రజలకు ముఖ్యంగా మహిళలకు హామీ ఇస్తున్నాను. ఎన్?డీఏ సర్కార్ ఇకపై బిహార్ అభివృద్ధికి మరింత అంకిత భావంతో పనిచేస్తుంది' అని అమిత్? షా పేర్కొన్నారు.

**అఖండ విజయం** బీజేపీ, జేడీయూ, ఎల్?జేపీ (ఆర్?వీ), హెచ్?ఏఎం, ఆర్?ఎల్?ఎంతో కూడిన ఎన్?డీఏ కూటమి బిహార్?లో ఘన విజయం . మొత్తం 243 అసెంబ్లీ సీట్లలో ఏకంగా 204 స్థానాల్లో ఆధిక్యంలో దూసుకుపోతోంది. మరోవైపు ఆర్?జేడీ, కాంగ్రెస్, వామపక్ష పార్టీలతో కూడిన మహాగర్?బంధన్? కేవలం 33 స్థానాల్లో మాత్రమే ఆధిక్యంలో ఉంది. 2020 ఎన్నికల్లో ఆ కూటమి గెలుచుకున్న స్థానాల కంటే ఈసారి 81 స్థానాలు తక్కువ కావడం గమనార్హం.

: బిహార్ ప్రజలు ఎన్డీఏకు ప్రచండ విజయం అందించారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మరోసారి జంగిల్‌రాజ్ రావొద్దని యువత నిర్ణయించుకున్నారని అభిప్రాయపడ్డారు. బీజేపీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ, బిహార్ అసెంబ్లీ విజయం భారత ప్రజాస్వామ్య విజయమని కొనియాడారు. బిహార్?లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో దిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో నేతలు, కార్యకర్తల సంబరాలు చేసుకున్నారు.



"బిహార్ ప్రజలు ఎన్డీఏకు అఖండ విజయం అందించారు. ఎన్డీఏ కార్యకర్తలు బిహార్ ప్రజల సేవకులు. కార్యకర్తల శ్రమతో ప్రజల హృదయాలు గెలుచుకున్నాం. బిహార్ ప్రజలు రికార్డు స్థాయి ఓటింగ్ నమోదు చేశారు. మరోసారి ఎన్డీఏ సర్కారు రావాలని బిహార్ ప్రజలు కోరుతున్నారు. భారీ విజయం అందించాలని బిహార్ ప్రజలను కోరాను. బిహార్ ఘన విజయం అన్ని రికార్డులను తుడిచిపెట్టింది. బిహార్‌లో కట్టా సర్కారు తిరిగి రాదు. భారీ విజయం కట్టబెట్టిన బిహార్ యువత, మహిళలకు ధన్యవాదాలు. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్, కర్పూరి ఠాకూర్‌కు నివాళి అర్పిస్తున్నా. మరోసారి జంగిల్‌రాజ్ రావొద్దని యువత నిర్ణయించుకున్నారు. బిహార్ అసెంబ్లీ విజయం భారత ప్రజాస్వామ్య విజయం." అని ప్రధానమంత్రి ఎనరేంద్ర మోదీ అన్నారు.

## కూటమి ఏదైనా సీఎం నితీశ్ కుమారే..

మరోసారి బీహార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు?



పట్నా : ఒకటి.. రెండు.. మూడు.. నాలుగు.. ఐదు.. ఇలా ఇప్పటికి 9 సార్లు పూర్తైంది. మరి పదోసారి..? అంటే మళ్లీ ఆయనే. ఏంటి ఈ నెంబర్లు అనుకుంటున్నారా..? బీహార్ ముఖ్యమంత్రిగా 9 సార్లు బాధ్యతలు చేపట్టారు నితీశ్‌కుమార్. ఇప్పుడు మరోసారి ఎన్డీఏ కూటమి ఘన విజయంతో ఆయన పదోసారి సీఎం అయ్యేందుకు సిద్ధమయ్యారు.బీహార్ రాజకీయాల్లో అపర చాణక్యుడిగా చెబుతుంటారు జేడీయూ అధినేత నితీశ్ కుమార్‌ను. ఇందులో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. తన పదవి కోసం.. దాన్ని కాపాడుకునేందుకు ఏ కూటమిలోకైనా జంప్ చేయగల నేర్పు నితీశ్ సొంతం. అంతేనా.. ఎక్కడ ఉన్నా ఆయన సీఎం. మిగిలిన వాళ్లు ఎవరైనా సరే ఆయన వెనకాల ఉండాల్సిందే. బీహార్‌లోని ప్రాంతాయ పార్టీలే కాదు.. హస్తిన కేంద్రంగా నడిచే జాతీయ పార్టీలైనా సలాం నితీష్ అనాల్సిందేనని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.

నితీశ్ కుమార్ 20 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. పట్నా సమీపంలోని భక్తియార్‌పూర్‌లో 1951లో జన్మించిన ఆయన.. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుగ్గా ఉన్న నితీశ్ కుమార్.. జయప్రకాశ్ నారాయణ్ చేపట్టిన ఉద్యమంలో పాల్గొన్నారు. అప్పుడే లాలూ, సుశీల్ మోదీ సహా ఇతర నేతలతో పరిచయం ఏర్పడింది. 1985లో నితీశ్‌కుమార్ లోక్‌దళ్ పార్టీ నుంచి తొలిసారిగా హర్నౌత్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఐదేళ్ల తర్వాత ఎంపీగా విజయం సాధించారు. బీహార్‌లో రిజర్వేషన్ల ఉద్యమం కొనసాగుతున్న వేళ.. జార్జి ఫెర్నాండెజ్‌తో కలిసి 1994లో సమతా పార్టీఏర్పాటు చేశారు. 2 వేల సంవత్సరంలో తొలిసారిగా సీఎం బాధ్యతలు చేపట్టిన ఆయన.. మార్చి మూడు నుంచి పది వరకు కేవలం ఏడు రోజులు మాత్రమే ముఖ్యమంత్రిగా కొనసాగారు. అనంతరం జనతాదళ్ యునైటెడ్ %- జీణఖ%ను ఏర్పాటు చేశారు. ఇక, అప్పటి నుంచి మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా మార్చుకున్నారు నితీశ్ కుమార్.2005లో రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నితీశ్ కుమార్ అప్పటివరకు జంగల్‌రాజ్‌గా పేరు పడిన బీహార్‌లో తన మార్కు చూపించడం మొదలు పెట్టారు. పరిపాలనలో దూకుడుగా వ్యవహరించారు. రహదారులు, మౌలిక సదుపాయాలు, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుదీకరణ, విద్య, మహిళా సాధికారత, శాంతి భద్రతలు.. ఇలా పలు అంశాల్లో మార్పునకు పెద్దపీట వేశారు. ఫలితంగా బీహార్‌ను మార్చేసిన సీఎంగా పేరు తెచ్చుకున్నారు నితీశ్ కుమార్.బీహార్ తలరాత మార్చిన నేతగా పేరు తెచ్చుకున్నా.. సీఎం పీఠాన్ని అధిరోహించినా, యూటర్న్ నేతగా మాత్రం పేరు తెచ్చుకున్నారు నితీశ్ కుమార్. ఇందుకు కారణం.. అవసరమైన ప్రతిసారీ కూటములను మార్చడమే. ఇదేదో ఆషామాషీగా చెబుతున్న అంశమేమీ కాదు. కాలక్రమంలో బీజేపీ మిత్రపక్షంగా కొనసాగిన నితీశ్ కుమార్ 2013లో కమలానికి కటీఫ్ చెప్పేశారు. కానీ, కాంగ్రెస్, సీపీఐ సాయంతో 2014 మే వరకు అధికారంలో కొనసాగారు. మొదట్లో దీన్ని నితీశ్ చాణక్యంగా అంతా భావించారు. ఆ తర్వాత వచ్చిన ఎన్నికల్లో అంటే 2015లో జేడీయూ, ఆర్జేడీ, కాంగ్రెస్ కలిపి మహా కూటమిగా ఏర్పడి బరిలో దిగి విజయం సాధించాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. కానీ, రెండేళ్ల తర్వాత కూటమికి ఊహించని షాక్ ఇచ్చారు నితీశ్. తేజస్వీయాదవ్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో తన నిర్ణయాన్ని మార్చుకున్న నితీశ్ కుమార్ తిరిగి ఎన్డీఏ గూటికి 2017లో చేరారు. దీంతో.. అంతా ఆశ్చర్యపోయారు. సీఎంగా పాలన కొనసాగించారు. అనంతరం జరిగన 2020 అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం చవి చూశారు. అయితే.. తమ పరాజయానికి కారణం బీజేపీనే అని చెబుతూ మళ్లీ 2022లో ఎన్డీఏను వీడార అయితే..ఈసారి బీజేపీ, జేడీయూ సరిసమానమైన సంఖ్యలో పోటీ చేశాయి. ఫలితాలు కూడా దాదాపుగా అయితే.. ఇప్పటికే ప్రధాని మోడీ కూడా సీఎంగా నితీశ్ కుమార్ అభ్యర్థిత్వానికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం సాగుతోంది. దీంతో.. మరోసారి అంటే పదోసారి ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ బాధ్యతలు చేపట్టడం లాంఛనమనే చెప్పాలి. కాదూ కూడదు అని బీజేపీ అంటే ఇక చెప్పేదేముంది.. మరోసారి నితీష్‌కుమార్.. కూటమిని మార్చడం.. మళ్లీ సీఎం కావడం తథ్యమనే టాక్ బలంగా విన్పిస్తోంది.

# మహిళలే 'కింగ్ మేకర్స్'



పట్నా ఎంతో ఉత్కంఠ మధ్య కొనసాగుతున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఎన్డీయే కూటమి ఘన విజయం దిశగా దూసుకుపోతోంది. ప్రస్తుత ట్రెండ్స్ ఫలితాల్లోకి మారితే, నితీష్ కుమార్ ( ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఎన్డీయే అధికారికంగా సీఎం అభ్యర్థిగా ఆయన పేరు ప్రకటించనప్పటికీ, నాయకులు ఆయనే సీఎం అని గట్టిగా నమ్ముతున్నారు. అయితే ఎన్డీయే విజయభేరి వెనుక రహస్యం ఏంటి అనేది చర్చనీయాంశంగా మారి%స్త్ర%ది.

నవంబర్ 14న జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల లెక్కింపులో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ మెజారిటీ మార్కును దాటింది, ఎగ్జిట్ పోల్స్ అంచనాలకనుగుణంగా నితీశ్ కుమార్ నాయకత్వానికే ప్రజలు మొగ్గు చూపారు. కాంగ్రెస్–ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్‌కు ఘోర పరాభవం తప్పలేదు. బిహార్ సీఎంకోసం తేజస్వి కలలు కల్లలయ్యాయ.

**రికార్డ్ ఓటింగ్** బిహార్ ఈసారి ఓటింగ్ రికార్డులను బద్దలు కొట్టింది. ఈ సారి నమోదైన రికార్డ్‌ఓటింగ్‌ను ఎన్డీయే విజయానికి మార్గం సుగమం చేసింది. 60 శాతం అధిక పోలింగ్ శాతం ఉంది. చిన్న పోలింగ్ కేంద్రాలు, సవరించిన ఎన్నికల జాబితా యాక్సెస్ ఓటింగ్ శాతాన్ని పెంచిందంటున్నారు అధికారులు. అలాగే ముఖ్యంగా బలమైన స్థానిక సంబంధాలు ఉన్న అభ్యర్థుల ఎంపిక కూడా అధిక ఓటింగ్‌కు కారణమని భావిస్తున్నారు.

మహిళలు యువ ఓటర్ల బలమైన భాగస్వామ్యం కీలక ఫలితాలను నిర్ణయించడంలో కీలకమైనదని, ఇదే రాబోయేప్రభుత్వ విధాన ప్రాధాన్యతలను రూపొందిస్తుందని విశ్లేషకులు సూచిస్తున్నారు. ముఖ్యంగా 'దశజారీ' ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గర్ యోజన (%వీవీ౬%) పథకం ప్రకటించిన తర్వాత మహిళలు భారీ సంఖ్యలో ఓటు వేశారు. వివిధ ప్రాంతాలలో పురుషుల కంటే మహిళల ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదైంది. పురుషుల కంటే 5 లక్షల మంది మహిళలు ఓటు వేయడంరికార్డు స్థాయిలో ఓటింగ్‌కు దారితీసింది.మహిళా రోజ్‌గార్ యోజన కింద 1.4 కోట్ల మహిళలకు రూ. 10,000 నగదు, ఉచిత సైకిల్ పథకం, పంచాయతీల్లో 50శాతం రిజర్వేషన్, ప్రభుత్వ ఉద్యోగాల్లో 35శాతం రిజర్వేషన్, ఉచిత విద్యుత్ లాంటి వాటితోపాటు, మహిళా సంక్షేమ పథకాల కింద రూ.2 లక్షల సాయం లాంటి హామీలు భారీ ప్రభావాన్ని చూపాయని అంచనా.

అలాగే కుల సమీకరణాల్లో ఎన్డీయే ఆధిపత్యాన్ని చాటుకుంది. అగ్ర కులాలలో 10శాతం కుష్వాహాలలో 4శాతంకంటే ఎక్కువ, పాశ్వాన్లలో 5శాతం కంటే ఎక్కువ, ముసాహర్లలో 3శాతం కంటే ఎక్కువ,మల్లాలలో 2.6శాతం వంటి విభిన్న వర్గాల మద్దతును కూడగట్టింది.

**ఎస్ఐఆర్ వివాదం** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల జాబితాలపై గందరగోళం, సామూహిక తొలగింపు ఆరోపణలు ఉన్నప్పటికీ, చాలా ప్రాంతాలలో రికార్డు స్థాయిలో పోలింగ్ శాతం, సజావుగా జరిగిన ఓటింగ్ ఈ ప్రభావ పెద్దగా లేదని తెలిపింది. అలాగు కేంద్రం బిహార్‌కు కేటాయించిన 1.62 లక్షల కోట్ల అభివృద్ధి ప్యాకేజీలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, మౌలిక సదుపాయాల మెరుగుదల లాంటివాటిని బాగా ప్రచారంలో పెట్టుకోవడంతో ఇది బాగా కలిసి వచ్చింది.

**'మోదీ హనుమాన్' చిరాగ్** చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని %ాజీూ%– రామ్ విలాస్ పార్టీ 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద సంచలనంగా చెప్పవచ్చు. 2020లో కేవలం ఒక సీటు మాత్రమే గెలుచుకుని ఒకప్పుడు రద్దైన ఆపార్టీ, అనూహ్యంగా ఈఎన్నికల్లో పుంజుకుంది. ప్రస్తుత ట్రెండ్స్ ప్రకారం 22 సీట్లలో ఆధిక్యంలో ఉంది.

**మోదీ మ్యాజిక్** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చార్మ్, చాణక్యం అప్రతిహతంగా కొనసాగుతోంది. అసాధారణమైన 2024 లోక్‌సభ ఎన్నికలు మొదలు హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీలను కైవసం చేసుకునే మోదీ హవా ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇపుడు బిహార్ మరో ప్రధాన విజయంగా మారనుంది.

**ఫోనిక్స్ సీఎం నితీశ్ రాజకీయాలు**

సంక్షేమం ఈ ఎన్నికలను నిర్వచించింది. ఓటర్లు తాజా వాగ్దానాల కంటే వారు ఇప్పటికే అనుభవించిన పథకాలను –రుణ బదిలీలు, పెన్షన్లు, మహిళా కేంద్రీకృత మద్దతు లాంటి పథకాలు వారిని మెప్పించాయి. సంక్షేమ విశ్వసనీయత, స్థిరమైన ప్రభుత్వంగా నితీష్ ప్రభుత్వాన్ని విశ్వసించడంతో ప్రభుత్వ వ్యతిరేకత బలహీనపడి, విజయభేరీ దిశగా నడిపించింది. 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు ఒక విధంగా లిట్మస్ పరీక్ష. అయితే, గత 20 సంవత్సరాలుగా ప్రతి బిహార్ ఎన్నికలలోనూ నితీష్ కుమార్ శాశ్వత ప్రజాదరణ స్పష్టమైన అభివృద్ధి ,సమ్మిళిత వృద్ధిపై ఆయన దృష్టి ఫలించింది. నితీష్ పాలనా శైలి రెండు దశాబ్దాలకు పైగా అధికారాన్ని నిలబెట్టుకోవడానికి సహాయపడింది. అభివృద్ధి, కలుపుగోలుతనం ఆయనను బీహార్ రాజకీయాల్లో ఒక బలీయమైన శక్తిగా మార్చింది.

## ఎట్టకేలకు గెలిచిన తేజస్వి యాదవ్..

ఆర్జేడీకి సేఫెస్ట్ సీటుగా చెప్పుకునే రాఘోపూర్ స్థానం నుంచి గెలవడానికి తేజస్వి యాదవ్ ఇంత కష్టపడాల్సి రావడం రాజకీయ వర్గాలను విస్మయానికి గురిచేసింది. తేజస్వి యాదవ్ తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి తల్లి రబ్రీ దేవి కూడా ఈ స్థానం నుంచే పోటీ చేశారు. 2015 నుంచి తేజస్వి యాదవ్ కూడా ఇదే స్థానం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2020లో జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రాఘోపూర్ స్థానం నుంచి తేజస్వి యాదవ్ 39 వేల ఓట్లకు పైగా మెజారిటీతో ఘన విజయం సాధించారు. అలాంటి స్థానం నుంచి పోటీ చేసిన తేజస్వి యాదవ్ ఎమ్మెల్యేగా నెగ్గడానికి ఈసారి చాలానే కష్టపడాల్సి వచ్చింది.

# బీహార్‌లో ఎన్‌డీఏ సునామీ..!

బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు (210/243)

| | Party | Lead | Won |
|---|---|---|---|
| | ఎన్డీఏ | 27 | 175 |
| | మహాగర్‌బంధన్ | 5 | 30 |
| | ఇతరులు | 1 | 5 |
| | జన్ సురాజ్ | 0 | 0 |

● ఎగ్జిట్ పోల్స్ అంచనాలను మించి అధికార కూటమి హవా ● చతికిల్లబడ్డ విపక్ష కూటమి మహాగర్‌బంధన్
● 1951 తర్వాత రాష్ట్ర చరిత్రలో మరోమారు అత్యధికంగా పోలింగ్ ● 126 స్థానాల్లో ఎన్డీఏ కూటమి విజయం
● సంబరాలు చేసుకుంటున్న జేడీయూ కార్యకర్తలు ● ఎట్టకేలకు తేజస్వి యాదవ్ గెలుపు

పట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి దూసుకెళ్తోంది. భారీ విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను మించి అధికార కూటమి హవా చూపించగా .. విపక్ష కూటమి మహాగర్‌బంధన్ చతికిలపడిపోయింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీ అత్యంత ఘోర పరాజయాన్ని చవిచూసింది.

1951 తర్వాత రాష్ట్ర చరిత్రలోనే ఈసారి అత్యధికంగా దాదాపు 67.13 శాతం పోలింగ్ నమోదైంది. అదే రికార్డు ఎన్డీయే కూటమి సొంతం కాబోతోంది. గత ఎన్నికల్లో మహాగర్ బంధన్ 110 స్థానాల్లో విజయం సాధించగా.. ప్రస్తుతం 30కి దగ్గర్లో సీట్లు పొందేలా కనిపిస్తోంది. ఇక ఎన్నికల వ్యూహకర్త, జన్‌సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిశోర్ ఈ ఎన్నికల్లో 'ఎక్స్' ఫ్యాక్టర్‌గా మారతారని అంచనాలు ఉండగా.. తాజా ఫలితాల్లో ఏమాత్రం ప్రభావం చూపించలేకపోయారు. కాగా.. విపక్షాల ముఖ్యమంత్రి అభ్యర్థి, ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్ రాఘోపూర్ నుంచి పోటీలో ఉన్నారు.

**తన రికార్డును తానే బద్దలు కొట్టిన ఎన్డీఏ**బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే అద్భుతంగా రాణించింది. ఇది 2010 నాటి తన రికార్డును తానే బద్దలు కొట్టింది. 2010లోఎన్డీయే కూటమి 206 స్థానాలను గెలుచుకుంది. అయితే ప్రస్తుత ట్రెండ్స్ ప్రకారం కూటమి 208 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది ఈసారి బీహార్ ప్రజలు 67.13 శాతం రికార్డు స్థాయి పోలింగ్‌లో పాల్గొని, మొత్తం 7.45 కోట్ల ఓటర్లు 2,616 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని తీర్చిదిద్దారు. ఎన్నికల సంఘం ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన అధికారిక ఫలితాలను వరుసగా విడుదల చేస్తోంది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే విజయవంతమైతే, నితీశ్ కుమార్ ఐదోసారి ముఖ్యమంత్రి పదవిని దక్కించుకునే అవకాశాలు బలపడనున్నాయి.

**బీహార్‌లో బీజేపీ ఘన విజయం.. మోదీకి సన్మానం** ఢిల్లీ బీజేపీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించగా, కేంద్ర మంత్రి మరియు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా కలిసి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని సత్కరించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ చారిత్రాత్మక విజయాన్ని సాధిస్తున్న నేపథ్యంలో జరిగిన ఈ కార్యక్రమం, కూటమి బలమైన ప్రదర్శనను సూచిస్తూ పార్టీ నాయకత్వం ఆనందం వ్యక్తం చేసిన సందర్భంగా నిలిచింది.

**తొలిసారి పోటీ చేసిన జానపద గాయని మైథిలి ఠాకూర్** అలీనగర్ నియోజకవర్గం నుంచి భాజపా అభ్యర్థిగా తొలిసారి పోటీ చేసిన జానపద గాయని మైథిలి ఠాకూర్ ఘన విజయం సాధించారు. తొలి ప్రయత్నంలోనే ప్రజల విశ్వాసం పొందుతూ అసెంబ్లీలో అడుగుపెట్టిన ఆమె విజయంపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

**బీహార్ ఎన్నికల్లో బీజేపీ విజయం.. అమిత్ షా కీలక వ్యాఖ్యలు** బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే సాధించిన విజయంపై స్పందించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, ఇది వికసిత్ బిహార్‌పై విశ్వాసం ఉంచిన ప్రతి ఒక్కరి విజయమని అన్నారు. జంగుల్‌రాజ్ మరియు బుజ్జగింపు రాజకీయాలు చేసే వారు ఎలాంటి రూపంలో వచ్చినా ప్రజలు ఇక వారికి అవకాశం ఇవ్వరని వ్యాఖ్యానించారు.

**మోదీ పాలనపై బలపడుతున్న నమ్మకం: చంద్రబాబు** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం ప్రగతిశీల పాలన అందించగల సామర్థ్యంపై ప్రజలకు ఉన్న



విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ విజయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విక్షిత్ భారత్ దార్శనికతను కూడా ప్రతిబింబిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా %శ% పై ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు.

**బిహార్‌లో ఎన్?డీఏ చరిత్రాత్మక విజయం : జేపీ నడ్డా**

బిహార్? ఎన్నికల ఫలితాలపై బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందించారు. బిహార్‌లో ఎన్?డీఏ చరిత్రాత్మక విజయం సాధిస్తుందని అన్నారు. ఈ గెలుపు మోదీ, నీతీశ్ ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ విధానాలపై నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. జంగల్‌రాజ్, అవినీతిని రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. సుపరిపాలన, బిహార్‌లో 243 స్థానాలకు రెండు దఫాల్లో జరిగిన ఎన్నికల్లో ఈసారి ఎన్డీయేదే విజయం అని దాదాపు అన్ని సర్వే సంస్థలూ తేల్చిచెప్పాయి. అన్ని సర్వేలను పరిగణనలోకి తీసుకుంటే ఎన్డీయేకు కనిష్ఠంగా 130 స్థానాలు గరిష్ఠంగా 167 స్థానాలు వస్తాయని పేర్కొన్నాయి. మహాగర్‌బంధన్‌కు కనిష్ఠంగా 70 స్థానాలు, గరిష్ఠంగా 108 స్థానాలు వస్తాయని చెప్పాయి. కానీ, వాస్తవ ఫలితం అందుకు భిన్నంగా వచ్చింది. ఎన్డీయే ఏకంగా 200 స్థానాలు దాటగా.. ఎంజీబీ కేవలం 35 స్థానాల్లోపే పరిమితమైంది.

**అప్పుడూ అంతే!** దేశంలో ఏమూల ఎన్నికలు జరిగినా సర్వే సంస్థలు తమ అంచనాలను వెలువరించడం సర్వసాధారణం. చాలాసార్లు వాస్తవ ఫలితాలను అవి ప్రతిఫలిస్తుంటాయి. బిహార్ ఓటర్ల నాడి పట్టుకోవడంలో మాత్రం సర్వే సంస్థలు గతంలోనూ దెబ్బతిన్నాయి. 2015 అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ–ఆర్జేడీ–కాంగ్రెస్ నేతృత్వంలోని మహాగర్‌బంధన్‌కు, ఎన్డీయే మధ్య గట్టి పోటీ ఉంటుందని సర్వే సంస్థలు అంచనా వేశాయి. అందుకు భిన్నంగా 178 స్థానాల్లో మహాగర్‌బంధన్ ఘన విజయం సాధించింది. 2020లో ఆర్జేడీ నేతృత్వంలోని మహాగర్‌బంధన్ విజయాన్ని అన్ని సంస్థలూ అంచనా వేయగా.. జేడీయూ–భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి 125 స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని నెలకొల్పింది. తాజాగా మరోసారి ఎగ్జిట్ పోల్స్ 'ఎగ్జాక్ట్ రిజల్ట్స్'ను అంచనాలను అందుకోవడంలో విఫలమయ్యాయి.

## ఇదో గుణపాఠం..

కాంగ్రెస్‌కు కొత్త వ్యూహాలు అవసరం: డీకే శివకుమార్



బెంగళూరు : బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష 'ఇండియా' కూటమి (మహాగర్‌బంధన్)కి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి పెద్దఎత్తున సీట్లు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే బిహార్ ఫలితాలపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. భవిష్యత్తు ఎన్నికల కోసం కాంగ్రెస్‌తోపాటు 'ఇండియా' కూటమి కొత్త వ్యూహాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తాజా ఫలితాలను తమ పార్టీకి, మిత్రపక్షాలకు ఓ గుణపాఠంగా పేర్కొన్నారు.

**ప్చ్.. తేజస్వీ.. మళ్లీ ఓటమి తప్పలేదు**"బిహార్ ఫలితాలు.. ప్రజలు ఇచ్చిన తీర్పు. మాకు ఒక గుణపాఠం లాంటిది. కాంగ్రెస్ పార్టీకి, 'ఇండియా' కూటమికి కొత్త వ్యూహాలు రూపొందించాల్సిన అవసరం ఉంది. దీని కోసం కసరత్తు చేస్తాం" అని డీకే శివకుమార్ (%ఐఎ వాష్ట్రఅఝుఎబమ్ఘుతీ%) మీడియాతో మాట్లాడారు. బిహార్‌లో మహిళల ఓట్ల శాతం పెరుగుదల, వారికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం వంటివి ఎన్డీయే విజయానికి దోహదం చేశాయా? అనే ప్రశ్నపై బదులిస్తూ.. "దీన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. నా వద్దకు ఇంకా వివరణాత్మక నివేదిక రాలేదు. తర్వాత మాట్లాడతాను" అని చెప్పారు.

**'ఎస్ఐఆర్'దే అసలు ఆటంతాఉ: అఖిలేశ్ యాదవ్ఆ**హార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ద్వారా మొత్తం ఆట నడిపించారంటూ ఎన్డీయేపై ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ ఆరోపణలు చేశారు. ఈ ఎన్నికల కుట్ర ఇప్పుడు బయటపడినందున.. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఇది సాధ్యం కాదని వ్యాఖ్యానించారు. ఇకపై వారి ఆటలు సాగనివ్వబోమన్నారు. "సీసీటీవీ మాదిరి మా వద్ద 'పీపీటీవీ' ఉంది. 'పీడీఏ ప్రహరీ టీవీ' (పీడీఏ కాపలాదారు టీవీ) అప్రమత్తంగా ఉండి భాజపాను అడ్డుకుంటుంది" అని ట్వీట్ చేశారు. కాంగ్రెస్‌కు షాకిచ్చిన ఎంఐఎం

## కాంగ్రెస్‌కు షాకిచ్చిన ఎంఐఎం

పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ ( 200 స్థానాల్లో ఆధిక్యంలో ఆసక్తికర పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అసదుద్దీన్ ఓవైసీ నేతృత్వంలోని ఏఐఎంఐఎం.. కాంగ్రెస్ కంటే ఐదు స్థానాల్లో ఆధిక్యంలో ఉండటం గమనార్హం.సీమాంచల్ ప్రాంతంలో ఎంఐఎం హవా

బిహార్‌లో ఎంఐఎం 25 స్థానాల్లో పోటీ చేసింది. వీటిలో ఎక్కువ భాగం సీమాంచల్ జిల్లా నియోజకవర్గాల్లోని అరరియా, కటిహార్, కిషన్‌గంజ్, పూర్ణియా జిల్లాలు ఉన్నాయి. మొత్తం 24 అసెంబ్లీ స్థానాలు ఉన్న ఈ ప్రాంతం ముస్లిం జనాభా అధికంగా ఉండటంతో ఏఐఎంఐఎం ఇక్కడ తన బలాన్ని నిలబెట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. ఎంఐఎం అభ్యర్థులు చేసిన విస్తృత ప్రచారం కాంగ్రెస్‌కు ప్రతికూలంగా మారింది. ఫలితంగా జేడీయూకి ఆధిక్యం లభించింది. సాయంత్రం 6.30గంటల సమయానికి ఎంఐఎం నాలుగు స్థానాల్లో గెలుపొందగా ఒక స్థానంలో లీడింగ్‌లో ఉంది. **ఓటు శాతం** ఆర్జేడీ 31 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా ఓటింగ్ శాతం23గా ఉంది. కాగా ఇది 2024 లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన 22.6% కంటే స్వల్పంగా పెరిగింది. కాంగ్రెస్ ఓటు శాతం 9.4% (2024 లోక్‌సభ) నుంచి 7.9% (2025 అసెంబ్లీ)కి పడిపోయింది. మహాఘట్‌బంధన్ మొత్తం ఓటు శాతం 36.9%, ఇది గత ఎన్నికల 40.1% కంటే 3 శాతం తగ్గింది. వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ (%ఎ౹ూ%) వంటి చిన్న పార్టీల ఓట్ల శాతం కూడా [illegible] తగ్గింది.

## ఓట్లు పడినా.. సీట్లు కోల్పోయి..!

పట్నా : బిహార్‌లో లాలూ ప్రసాద్ నేతృత్వంలోని రాష్ట్రీయ జనతాదళ్ కొన్నేళ్లుగా అధికారానికి దూరమైనప్పటికీ.. యాదవ్–ముస్లిం వర్గం మద్దతుతో స్థిర ఓటు బ్యాంకును కొనసాగిస్తోంది. 2005 నుంచి ఇప్పటివరకు చూస్తే ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో 18 నుంచి 23శాతం ఓట్లు పొందుతోంది. ఈ ఎన్నికల్లోనూ 22.8శాతం ఓట్లు సాధించింది. భారీగా సీట్లు కోల్పోయినప్పటికీ.. ప్రత్యర్థుల కంటే ఈ పార్టీకే ఓట్లు ఎక్కువగా రావడం గమనార్హం. జేడీయూకు 18.9శాతం, భాజపాకు 20.6శాతం, కాంగ్రెస్‌కు 8.7శాతం ఓట్లు వచ్చాయి. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ స్థిరమైన ఓట్ల శాతం పొందినప్పటికీ.. సీట్లు మాత్రం భారీగా కోల్పోయింది. 2005లో ఆర్జేడీ 75 స్థానాల్లో గెలుపొందగా.. 23.4శాతం ఓట్లు పొందింది. 2010లో కేవలం 22 స్థానాల్లో విజయం సాధించింది. 2015లో 80, 2020 ఎన్నికల్లో 75 స్థానాల్లో విజయం సాధించగా ఈ సారి 26 స్థానాలకే పరిమితమైంది. 2010 తర్వాత ఈ స్థాయిలో సీట్లు కోల్పోవడం ఇదే తొలిసారి. ఇక్కడ కాంగ్రెస్ పరిస్థితి కూడా ఈసారి మరింత దిగజారింది. 2015 (27), 2020 (19)లలో కాస్త మెరుగైన ఫలితాలు సాధించిన కాంగ్రెస్ ఈసారి కేవలం ఆరు స్థానాలతోనే సరిపెట్టుకుంది. 2010లో ఈ పార్టీ కేవలం నాలుగు చోట్ల గెలుపొందింది. ఈసారి 8.7శాతం ఓట్లతో ఓటు బ్యాంకును కాపాడుకునే ప్రయత్నం చేసింది. మొత్తంగా రెండు పార్టీలకు దాదాపు 2010 నాటి ఫలితాలే రిపీట్ అయినట్లు స్పష్టంగా తెలుస్తోంది.



"చివరికి, మన శత్రువుల మాటలను కాదు, మన స్నేహితుల నిశ్శబ్దాన్ని మనం గుర్తుంచుకుంటాము." - మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్



"మీరు ఆపనంత కాలం మీరు ఎంత నెమ్మదిగా వెళ్ళినా పర్వాలేదు." - కన్ఫ్యూషియస్



"విజయం అంతిమం కాదు, వైఫల్యం ప్రాణాంతకం కాదు: కొనసాగించాలనే ధైర్యమే ముఖ్యం." - విన్స్టన్ చర్చిల్



# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

- నెహ్రూ ఆలోచనలు, ఆశయాల బాటలో ముందుకు సాగాలి
- మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్వహించిన బాలల దినోత్సవంలో మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి : తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేగంపేట సెస్ ఆడిటోరియంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో కలిసి బెలూన్లు ఎగురవేసి వేడుకలను ప్రారంభించిన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, పిల్లల మధ్య పూర్తిగా మమేకమై ఆనందాన్ని పంచుకున్నారు. చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లు స్వయంగా అందించి, వారిని ప్రేమగా చేరదీసి సందర్భం అక్కడి వాతావరణాన్ని మరింత ఉల్లాసభరితంగా మార్చింది. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద, బాలల హక్కుల కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, సభ్యులు కన్నర్ల వందన గౌడ్, మరిపల్లి చందన, బండి అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్, బి. వచన్కుమార్, అలాగే శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా పాల్గొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ప్రసంగించిన మంత్రి దేశ నిర్మాణానికి తన జీవితాన్నే అర్పించిన తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ గారి త్యాగాలు, దేశాభిమానం ప్రతి భారతీయునికి ప్రేరణ అని పేర్కొన్నారు. పదేళ్లు జైలు జీవితం గడిపి, తన సంపూర్ణ ఆస్తినే దేశానికి రాసిచ్చిన నెహ్రూ గారి ఆలోచనలు, నైతిక విలువలు నేటి తరానికి మార్గదర్శకాలని ఆమె అన్నారు. ఆయన జన్మదినం మనందరికీ మనుషుల పట్ల ప్రేమ, పరులకు మేలు చేసే మనస్తత్వంతో నడుచుకోవాలని గుర్తు చేస్తుందని తెలిపారు. చిన్నారుల సంరక్షణ, రక్షణ, అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు కీలక కార్యక్రమాలు అమలు చేస్తోందని మంత్రి వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ బోధన నుంచి పిల్లల పోషకాహారం వరకు సంపూర్ణ బాధ్యత ప్రభుత్వం తీసుకుంటోందని తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులని, చదువుతో ఎదుగుతూ వినయంతో మెలగాలని చిన్నారులకు సందేశమిచ్చారు. ఏ చిన్న కష్టానికైనా పిల్లలు వెనుకడుగు వేయకుండా, సవాళ్లను అవకాశాల్లా తీసుకుని ముందుకు సాగితేనే విజయాలు సాధ్యమవుతాయని అన్నారు. మహిళల సంక్షేమం కోసం నూతన విధానాన్ని రూపొందించే క్రమంలో నిపుణులు, మేధావులతో ఈ నెల 18న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి వివరించారు. అనంతరం చిన్నారుల ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆసక్తిగా వీక్షించి వారి ప్రతిభను మెచ్చుకున్నారు. శిశు విహార్ తో పాటు వివిధ అనాథాశ్రమాల్లో ఉంటూ చదువులో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో మాట్లాడిన మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద, పిల్లలను బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వంతో పాటు సమాజానిదని పేర్కొన్నారు. చిన్నారులపై జరిగే వేధింపులను అరికట్టేందుకు ప్రభుత్వం బలమైన చర్యలు తీసుకుంటోందని, ఈ క్రమంలో న్యాయవాదులు, నిపుణులు, స్వచ్ఛంద సంస్థలతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆనందం, ఉత్సాహం నిండిన ఈ వేడుకలో చిన్నారులు, అధికారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కిశోర బాలికల కోసం స్నేహ సంఘాల ఏర్పాటు

**లాంఛనంగా ప్రారంభించిన మంత్రి సీతక్క :** కిశోర బాలికల కోసం స్నేహ సంఘాల ఏర్పాటు అని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. శుక్రవారం ప్రజాభవన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్నేహ సంఘాలను ప్రారంభించిన మంత్రి సీతక్క మహిళా స్వయం సహాయక సంఘాల మాదిరిగానే పనిచేయనున్నస్నేహ సంఘాలు. స్నేహ సంఘాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్. 15 నుంచి 18 సంవత్సరాల వయసుగల కిశోర బాలికల కోసం స్నేహ సంఘాలు. రాష్ట్రవ్యాప్తంగా 19.13 లక్షల మంది కిషోర బాలికలు. కిశోర బాలికల్లో ఆరోగ్య అవగాహన, మానసిక ఆరోగ్యం, రుతుక్రమ సమయంలో శుభ్రత పై శిక్షణలు, అనిమియా తగ్గింపు, సరైన పోషకాహారం పై ప్రోత్సాహం, సైబర్ భద్రత, ఆన్లైన్ దుర్వినియోగాల నివారణ, స్కిల్ ట్రైనింగ్, కెరీర్ మేళాలు, ఆర్థిక స్వావలంబన కార్యక్రమాలపై అవగాహన కల్పించనున్న స్నేహ సంఘాలు. ప్రతి యువతి సురక్షితంగా, ఆరోగ్యవంతంగా, ఆత్మవిశ్వాసంతో సమాజానికి నాయకురాలిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా స్నేహ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా 65,615 మందితో 6138 కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు. కిషోర్ బాలికల సంఘాల ఏర్పాటును లాంఛనంగా ప్రారంభించిన మంత్రి సీతక్క ప్రతి కిశోర బాలికను స్నేహ సంఘంలో చేర్పించడమే లక్ష్యంగా పనిచేయాలన్న



మంత్రి సీతక్క, కార్యక్రమంలోకమిషన్ సభ్యురాలు గోగుల సరిత, టీజీ ఫుడ్స్ చైర్పర్సన్ ఫహీం తదితరులు పాల్గొన్నారు.

**ఇది చారిత్రాత్మక విజయం :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కు అపూర్వ విజయాన్ని కట్టబెట్టిన ఓటర్లకు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఈ విజయం కోసం కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ధన్యవాదాలు అని మంత్రి సీతక్క అన్నారు. ఘన విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్ధి నవీన్ యాదవ్ కు అభినందనలు ఇది చారిత్రాత్మక విజయం. చరిత్ర గుర్తుపెట్టుకునే గెలుపు ఇది. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని, అనంతమైన అబద్దాలకు ప్రజలు చెప్పిన గుణపాఠం ఇది. రెండేళ్ల ప్రజా పాలనకు, రేవంత్ రెడ్డి పరిపాలనను లభించిన ఆమోదం. ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు కట్టిన పట్టం ఈ విజయం. కాంగ్రెస్ పాలనకు తిరుగు లేదని నిరూపించారు. చింత చచ్చినా పులుపు చావదు అన్నట్లుగా టిఆర్ఎస్ పదేళ్ల పాపలు ఇంకా పచ్చిగానే ఉన్నాయి. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి రెండేళ్లు అయినా ప్రజలు టిఆర్ఎస్ మోసాలను మరిచిపోలేదు. అందుకే ప్రజలు వెంటపడి ఓడించారు. దోపిడి సొమ్ముతో సోషల్ మీడియాలో విచ్చలవిడిగా తప్పుడు ప్రచారం చేశారు. సోషల్ మీడియాలో తప్ప తెలంగాణ సొసైట్ లో బీఆర్ఎస్ లేదని జూబ్లీహిల్స్ ఎన్నికలతో తేలిపోయింది. మీ బుదర రాజకీయాలకు ప్రజలు సమాధి కట్టారు. ఇప్పటి కైనా బుద్ధి తెచ్చుకుని హుందాగా రాజకీయాలు చేయండి. రాజకీయాలు అంటే రాద్ధాంతం కాదు. రాజకీయం అంటే సిద్ధాంతం. గెలుపోటములు సహజం. ఆ విషయాన్ని గ్రహించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి. లేకపోతే..మీ పార్టీ కనుమరుగు కావడం ఖాయం.

## తెలంగాణ రాజకీయాల్లో పెను మలుపు

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీసీ అభ్యర్థి గెలుపు
- బీసీ ఇంటలెక్షన్ ఫోరం ఛైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు



తెలంగాణ, బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం అనేది కేవలం ఒక అభ్యర్థి గెలుపు కాదు,ఇది బీసీల రాజకీయ స్వాభి మానానికి, ఆత్మగౌరవము,సమైక్యతకు, సామాజిక న్యాయ పోరాటానికి నిలిచిన ఒక చారిత్రక విజయ గర్జన అని అన్నారు. ఈ నియోజకవర్గంలో మెజారిటీ ఓటర్లు బీసీలే అయినప్పటికీ, ఇన్నాళ్లుగా అధిపత్య కుల పార్టీలు ఈ వాస్తవాన్ని లెక్క చేయకుండా, సంప్రదాయికంగా తమవారికే టికెట్లు ఇచ్చాయి. ఈసారి కూడా అదే జరిగింది. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ రెడ్డి-కమ్మ వర్గాలకు టికెట్లు ఇచ్చాయి. అదే సమయంలో కాంగ్రెస్ మాత్రం బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ను రంగం లోకి దించిందన్నారు. అగ్ర వర్ణాలకు టికెట్ నిర్ణయం బీసీ ఓటర్లలో సంవత్సరాలుగా పేరుకుపోయిన అసంతృప్తిని ఓటు పెట్టెల్లోకి ఉప్పెనలా నెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉగ్రరూపం దాల్చుతున్న బీసీ ఉద్యమం, స్థానికంగా ఉన్న బీసీల మెజారిటీ, అలాగే ప్రాతినిధ్యం కోసం పెరిగిన ఆశలుఈ మూడు కలిసి బీసీ ఓటు పోలరైజేషన్ను తీసుకొచ్చాయన్నారు. బీసీలకు సీటు ఇవ్వలేదనే అసహనం ఓటు రూపంలో పేలింది. అది కేవలం ఓటు కాదు%ౌ% ఒక ఆత్మగౌరవ తీర్పు అని అన్నారు. దీని ఫలితంగా నవీన్ యాదవ్కు దాదాపు 25 వేల మెజారిటీ లభించింది. ఈ ఫలితం తెలంగాణ రాజకీయాలకు ఐదు స్పష్టమైన సందేశాలను ఇచ్చింది:బీసీల ఓట్లు – బీసీలకే" అనే నూతన రాజకీయ సూత్రం అని పేర్కొన్నారు. టికెట్స్ ఇచ్చిన పార్టీకే బీసీ ఓటు కట్టుబడి పోతుందని ఈ ఫలితం తేల్చిచెప్పింది. బీసీ ఐక్యత ఇక అప్రతిహత శక్తి ప్రతి నియోజకవర్గంలో బీసీల ఐక్యత వేగంగా పెరుగుతోంది. ఇది భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చగల శక్తిగా మారుతోంది. "గెలిచే గుర్రం" అన్న అగ్రవర్ణ మనోభావానికి ముగింపు, అధిపత్య కులాలకే టికెట్లు ఇస్తే గెలుస్తారని భావించే యుగం ముగిసింది. "బీసీలకు టికెట్ ఇవ్వకపోతే మీ 'గెలిచే గుర్రం' కూడా పడిపోతాడు" అని ఈ ఫలితం స్పష్టంగా హెచ్చరించింది. సానుభూతి రాజకీయాలకు వీడ్కోలు. భర్త చనిపోతే భార్యకు లేదా కుటుంబ సభ్యులకు టికెట్ ఇచ్చే సంస్కృతికి చెల్లు బాటు చెప్పింది సానుభూతి నాటకాన్ని బీసీలు తిరస్కరించారు. బీసీలు ఇప్పుడు హక్కులు మాత్రమే అడుగుతున్నారు. అధిపత్య కులాల కోటలు బద్దలైన రోజు ఈ ఉపఎన్నికలో అధిపత్య కులాల ఆధిపత్య రాజకీయం అంతము అయ్యిందన్నారు. ఇకపై అగ్ర కుల ఆధారిత మేనేజ్మెంట్ రాజకీయాలు సులభం కాదని ఈ ఫలితం స్పష్టం చేసింది. బీసీ లకు సీట్లు ఇవ్వకపోతే తమకు అధోగతి తప్పదని హెచ్చరించింది. "నవీన్ యాదవ్ గెలుపు" అంటే "బీసీ సమాజం గెలుపు" ఈ విజయం ఒక రాజకీయ మార్పుకు ఒక మలుపు. "మా సంఖ్యను గౌరవించండి, మా హక్కులను గుర్తించండి, మా సీటును మాకు ఇవ్వండి.

"ఇది బీసీలు సాగిస్తున్న హిస్సా - ఇజ్జత్ -హుకుమత్ పోరాటానికి విజయసంకేతం. "మేం ఎంతో మాకంత " అన్న భావనకు వచ్చిన గొప్ప బలం. నవీన్ యాదవ్ గెలుపు ఒక వ్యక్తి విజయం కాదు,ఇది బీసీ సమాజ రాజకీయ మెల్కొలుపు కు ప్రతీక. ఇది రాబోయే బీసీ రాజకీయ సాధికారతకు దిక్సూచి. ఇది తెలంగాణలో బీసీల యుగప్రారంభం నకు సంకేతం అని బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరమ్ ఛైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు స్పష్టం చేశారు.

# క్యాబినెట్లో మరోసారి నిర్ణయం తీసుకోవాలి

- స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు
- పార్టీ పరంగా వద్దే వద్దు చట్టపరంగా ఇవ్వాలి
- సీఎం రేవంత్ రెడ్డికి బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య లేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రేపటి క్యాబినెట్ లో స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు పార్టీ పరంగా చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ పరంగా వద్దే వద్దు. చట్టబద్ధంగా ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. మాకు బిక్షం వద్దు. చట్టబద్ధంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కేసు బలంగా ఉంది. కేసు కోర్టులో ఉండగా తొందర దీనికి ఒక నెలలో తీర్పు రానుంది. ఒకనెల అపలేరా!. మొన్నటి బంద్ చారితాత్మకం. అన్ని పార్టీలు అన్ని వర్గాల మొత్తం మద్దతు ఇచ్చారు. గతంలో ఎప్పుడూ ఇంత చారిత్రాత్మకంగా బంద్ జరగలేదు. బంద్ తీవ్రతను చూసి ప్రభుత్వం కళ్ళు తెరవాలని కృష్ణయ్య కోరారు. ముఖ్యమంత్రికి లేఖ ద్వారా కోరారు. ఇప్పుడు స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధ, చట్టబద్ధత, న్యాయబద్ధత ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి -6 ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. అలాగే అసెంబ్లీలో బీసీ బిల్లు చట్టం చేశారు. జనాభా లెక్కలు తీసి న్యాయ బద్దం చేశారు. గతంలో సుప్రీంకోర్టు అనేకసార్లు తీర్పులలో జనాభా లెక్కలు ఉంటే దాని ప్రకారం రిజర్వేషన్లు పెంచవచ్చని తీర్పు చెప్పారు. అన్ని కోణాలలో పెంపుదలకు మద్దతు ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి 6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది దాని ప్రకారం అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల, కేసులు గెలుస్తుంది. ఎందుకంటి జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీలో చట్టం చేశారు. అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సిలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు తీర్పు కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోదాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. 16న న్యాయ సాధన దీక్షలు జరపండి ఈనెల 16న రిజర్వేషన్ల సాధనకై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా దీక్షలు జరపాలని నిర్ణయింటాము. హైదరాబాదులో ఇంద్ర పార్క్ మరియు జిల్లాలలో నియోజవర్గాలలో కేంద్రాల్లో కూడా దీక్షలు జరపాలని పిలుపునిచ్చారు.

## మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం 'శ్రావణి ఆద్యం'

**ఘనంగా ప్రారంభించిన ఇంటెలిజెన్స్ ఎస్పీ శిరీష రాఘవేంద్ర**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని, శ్రావణి హాస్పిటల్స్ సంస్థ "శ్రావణి ఆద్యం – తల్లి బిడ్డల కేంద్రం"ను ఆవిష్కరించింది. హైటెక్స్ మాధాపూర్లోని ఈ కేందం శుక్రవారం నాడు తెలంగాణ ఇంటెలిజెన్స్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శిరీష రాఘవేంద్ర ఘనంగా ప్రారంభించారు. ఈ కేంద్రం ఒకే భవనంలో ప్రసూతి, నవజాత శిశువుల సంరక్షణ, శస్త్రచికిత్సల వంటి సేవలకు ఒక కొత్త నిర్వచనం ఇచ్చేలా రూపొందించబడిన మహిళలు, బాలలకు సంబంధించిన అత్యాధునిక ఆరోగ్య విభాగంగా నిలిచింది. ప్రపంచ స్థాయి టెక్నాలజీని, దయతో కూడిన సంరక్షణతో, తల్లికి ప్రాధాన్యత ఇచ్చే పద్ధతిని ఆమె కొనియాడారు. అతిథులు ఈ కేంద్రంలోకి అడుగుపెట్టిన తొలి క్షణం నుంచే, అక్కడి వాతావరణం ఆప్యాయతతో, ఆశతో నిండిపోయింది. ప్రతి బిడ్డ పుట్టుకకు గౌరవం, భద్రత, మానసిక అనుబంధం లభించాలి అనే ఆద్యం.. ముఖ్య సిద్ధాంతాన్ని ఈ వాతావరణం స్పష్టంగా ప్రతిబింబించింది. "ఆద్యం" అనే పదానికి "మొదలు" లేదా "ప్రారంభం" అనే అర్థం ఉంది. ఈ అర్థమే కొత్తగా ప్రారంభించిన ఈ ఆరోగ్య కేంద్రం ఆశయాన్ని బలంగా తెలియజేస్తుంది. ఇక్కడ ప్రతి తల్లి ప్రయాణం పండుగలా జరుపుకోబడుతుంది. ప్రతి బిడ్డ తొలి ఏడుపును అమూల్యంగా భావిస్తారు. ఇంకా, ప్రతి కొత్త ఆరంభాన్ని సంరక్షణ మరియు శాస్త్రీయ విధానాలను సరియైన సమన్వయంతో ఉపయోగించి అత్యంత జాగ్రత్తగా నిర్వహిస్తారు. ద్యం అనేది కేవలం బిడ్డకు జన్మనివ్వడం గురించి మాత్రమే కాదు. గౌరవం, ఆప్యాయత, శాస్త్రీయ విధానాలతో జీవితపు ఆరంభాన్ని సన్మానించడం (గౌరవించడం). ప్రతి తల్లి తన ప్రసవ అనుభవాన్ని ఎంచుకునే హక్కును కలిగి ఉండాలి. ఆ అనుభవాన్ని ఆనందదాయకంగా, భద్రంగా, వారికి శక్తిని ఇచ్చే విధంగా మార్చడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానం, దయాభావంతో కూడిన నిపుణుల నైపుణ్యంతో, మేము మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణలో కొత్త ప్రమాణాలను (బెంచ్మార్క్లను) నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకున్నాము" అని వివరించారు. ఈ ప్రారంభోత్సవానికి కుటుంబ సభ్యులు, వైద్యులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఘనంగా విజనరీ అచీవర్స్ అలయన్స్ అవార్డ్స్ ప్రారంభం

- రెండవ సీజన్ను మాదాపూర్లో ప్రారంభించిన వీఏఏ
- మొత్తం 30 విభాగాలలో నామినేషన్లు స్వీకరిస్తామని వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విజనరీ అచీవర్స్ అలయన్స్ అవార్డ్స్ 2025 రెండవ సీజన్ అధికారికంగా ప్రారంభమైంది. శుక్రవారం నాడు వీఏఏ సంస్థ మాదాపూర్ సైబర్ టవర్స్ సమీపంలోని బాలందూర్ ప్రాంతంలో అధికారికంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి మీడియా భాగస్వాములు, వీఏఏ ప్రతినిధులు, స్పాన్సర్లు విశిష్ట అతిథులు సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవం, ఉత్తేజకరమైన నూతన పురస్కారాల సీజన్కు వేదికగా నిలిచింది. ఇది డిసెంబర్ 2025లో జరిగే ఒక ఘనమైన వేడుకతో ముగుస్తుంది. ఈ వేడుకలో వివిధ రంగాలకు చెందిన అత్యుత్తమమైన నాయకులను, నూతన ఆవిష్కర్తలను గౌరవించడం జరుగుతుంది. ఈ సందర్భంగా విజనరీ అచీవర్స్ అలయన్స్ (వీఏఏ) ఈ సీజన్కు సంబంధించిన తమ గౌరవనీయమైన స్పాన్సర్ల వివరాలను అధికారికంగా ప్రకటించింది. ఈ పురస్కారాల సీజన్కు ముఖ్యమైన స్పాన్సర్ల వివరాలు వెల్లడిస్తూ వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ ప్రధాన స్పాన్సర్గా ఈ కార్యక్రమంలో భాగం అవుతోందని తెలిపింది. లా కేఫైన్ %-% చైన్ ఆఫ్ కాఫీ షాప్స్ వారు 'పవర్డ్ బై లా కేఫైన్' అనే పేరుతో ఈ కార్యక్రమానికి మద్దతు ఇస్తున్నారు. సీల్వెల్ కార్పొరేషన్ సంస్థ కో స్పాన్సర్గా భాగస్వామ్యం వహిస్తోంది. మూలా సిల్వ్ మరియు బాలందూర్ సంస్థలు ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చే అసోసియేట్ స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నాయి. వీటితో పాటు, గౌరవనీయమైన ఇతర స్పాన్సర్లను కూడా ప్రకటించారు. ఈ కార్యక్రమం గౌరవ స్పాన్సర్ల వివరాలను కూడా వెల్లడించింది. సామ్రాజ్య ది సిల్వర్ కింగ్డమ్ 'ప్యూర్ సిల్వర్ సర్టిఫికేట్ పార్ట్నర్'గా, గురుస్ ట్రోఫీస్ 'ట్రోఫీ పార్ట్నర్' గా వ్యవహరిస్తున్నాయి. వారి సమష్టి మద్దతు, హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేస్తున్న వ్యక్తులను, సంస్థలను గుర్తించాలనే వీఏఏ లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏంటంటే, కొత్తగా నియమించబడిన వీఏఏ అంబాసిడర్లను పరిచయం చేయడం. సీజన్ అంతా అలయన్స్ తరపున మాట్లాడే వృత్తి నిపుణులు, కొత్త ఆలోచనలు ఉన్నవారు, వ్యాపారవేత్తలతో కూడిన ఉత్సాహభరితమైన బృందమే ఇది. వీఏఏ డైరెక్టర్లు అయిన డాక్టర్ నీలిమ వేముల, మేడ నరేష్ కూడా సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ అవార్డుల వెనుక ఉన్న లక్ష్యాన్ని, సమాజం, పరిశ్రమ, సంస్కృతిలో చెప్పుకోదగిన కృషిని గుర్తించడంలో వీఏఏ పోషిస్తున్న పాత్రను వారు వివరించారు. వీఏఏ అవార్డ్స్ 2025 %-% సీజన్ 2 లో మొత్తం 30 విభాగాలలో నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ విభాగాలలో ముఖ్యంగా వ్యవస్థాపక నైపుణ్యం, ఆరోగ్యం, సంక్షేమం, కళలు, సంస్కృతి, మీడియా, సామాజిక ప్రభావం, ప్రభుత్వ సేవ, విద్య, ఆవిష్కరణలు, యువ విజేతలు, క్రీడలు వంటివి ఉంటాయి. అదనంగా, ప్రాముఖ్యత కలిగిన స్థానిక బ్రాండ్లను 'లెజెండరీ అవార్డ్స్' ద్వారా, అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలను 'ఎమర్జింగ్ అవార్డ్స్' ద్వారా వీఏఏ సత్కరిస్తుంది. దీని ద్వారా చరిత్రను, పెరుగుతున్న



నాయకత్వాన్ని రెండింటినీ గౌరవించాలనే తమ సంకల్పాన్ని వీఏఏ బలోపేతం చేస్తుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మీడియా ప్రతినిధులతో పరస్పర చర్చా సమావేశాలు, వీఏఏ బృందం, స్పాన్సర్లతో పరిచయ కార్యక్రమం మాధాపూర్ లోని బాలందూర్ వద్ద సమావేశ భోజనం వంటి కార్యక్రమాలు జరిగాయి. ప్రారంభోత్సవం పూర్తయినందున వీఏఏ ఇప్పుడు తన ప్రణాళికను అనేక దశల్లో అమలు చేయడం మొదలుపెడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ ప్రణాళికలో డిజిటల్ ప్రచారాలు, ఇంటర్వ్యూలు, నామినేషన్ల సేకరణ, నవంబర్ మధ్యలో ఒక కర్టెన్-రైజర్ కార్యక్రమం, డిసెంబర్ 2025 లో జరగబోయే గ్రాండ్ అవార్డు వేడుక వంటివి ఉన్నాయి.

## కొల్చారం ఎస్టీ బాలుర గురుకులాన్ని సందర్శించిన కవిత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : నర్సాపూర్ నియోజక వర్గంలోని కొల్చారం ఎస్ టీ బాలుర గురుకులాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం నాడు సందర్శించారు. విద్యార్థులతో కలిసి కవిత ఈ మేరకు మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గం కౌడుపల్లి నుంచి వెళ్తుంటే మాకు షట్టర్లు కనిపించాయి. అక్కడ చాలా మంది స్కూల్ పిల్లలు ఉంటే నేనేదో షాపింగ్ మాల్ అనుకున్నా. పిల్లలంతా స్కూల్స్ డ్రెస్ లోఉంటే మాల్ కు షాపింగ్ కోసం వచ్చారేమో అనుకున్నాను. కానీ ఇది ఎస్టీ గురుకుల పాఠశాల అంట. గత ఐదేళ్లుగా ఇక్కడే నడుస్తుందంట. ఇది ఎంత దారుణం. ఇంత వింత ఎక్కడ చూడలేదు. చాలా దగ్గర్లో బిల్డింగ్ లు లేకపోవటం, ఫెసిలిటీస్ లేకపోవటం చూశాను. కానీ ఇక్కడ మాత్రం నట్ట నడిరోడ్డు మీద షట్టర్లు ఓపెన్ ఉన్నాయి. అవన్నీకూడా క్లాస్ రూమ్స్ అంట. పైన డార్మేటరీస్ ఉన్నాయి. వెనుకల బ్లాక్ లో టాయిలెట్స్ ఉన్నాయి. అసలు పిల్లలకు ఇది స్కూల్ అన్న వాతావారణమే లేకుండా ఉంది. మ్మొత్తానికి మొత్తం రోడ్డుమీద ఉన్నట్లు ఉంది. ఇది చాలా దారుణం. ఇది ప్రారంభమై ఐదేళ్లు అయ్యింది. అప్పుడు ఏ ప్రభుత్వం ఉందో నేను చెప్పను. కానీ ఆనాడు ఉన్న ఎమ్మెల్యేనే ఇప్పటికీ నేను లక్షా 5 వేల రెంట్ తీసుకుంటున్నారు. ఈ షట్టర్లను ఆ ఎమ్మెల్యే కిరాయికి ఇచ్చుకున్నాడు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉండే. అప్పుడే మంచి బిల్డింగ్ లోకి ఈ స్కూల్ మూవ్ చేయాల్సింది. కౌడుపల్లి లో జాగ లేనట్లు కాదు. బిల్డింగ్ కట్టకుండా రెంట్ ఇచ్చుకున్నారు. చాలా దగ్గర్లో బిల్డింగ్ లు రెంట్ తీసుకొని ఉన్నాయి. దాంట్లో తప్పు లేదు. కానీ ఇది మరి దారుణం. పిల్లల సేఫ్టీకి ప్రమాదకరంగా ఉంది. ఈ రోడ్ మొత్తం స్టేట్ హై వే. ఇక్కడే చిన్న పిల్లలు ఉన్నారు. ఐదు నుంచి 12 వ తరగతి మధ్యలో ఉండే పిల్లలు ఉంటారు. దయచేసి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలని రిక్వెస్ట్ చేస్తున్నా. తక్షణమే ఈ స్కూల్ ను మంచి పర్మినెంట్ బిల్డింగ్ లోకి మార్చండి. లేదంటే ఒక స్కూల్ అనే భావన వచ్చే లాంటి అద్దె బిల్డింగ్ లోకి మార్చండి. అసలు ఏమాత్రం సౌకర్యాలు లేకపోయినా డెడికేషన్ తో గవర్నమెంట్ టీచర్లు చదువు చెబుతున్నారు. వారందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నా. మీకు ఓపికకు నా జోహార్లు. పిల్లలు సేఫ్ గా ఉండేలా ఓపికతో పనిచేయటం మామూలు విషయం కాదు. ఇక్కడ పిల్లలతో కలిసి భోజనం చేశా. గుడ్డు పెట్టి భోజనం పెట్టారు చాలా బాగుంది. ఇక్కడ భోజనమంటే ఎలా ఉంటుందోనని భయపడ్డాను. కానీ చాలా పౌష్టికంగా ఉంది. ఐతే ఈ స్కూల్ మాత్రం సురక్షితమైన, భద్రత ఉన్న చోటుకు మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని కవిత అన్నారు.

# బీసీలే గెలుపు గుర్రాలు

- తెలంగాణలో బీసీల రాజకీయ ప్రభంజనం మొదలైంది
- బీసీలకు టికెట్ ఇచ్చినందుకే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం
- బీసీ రిజర్వేషన్లు పెంచకుండా అన్యాయం చేసినందుకు బిజెపికి డిపాజిట్ గల్లంతు
- బీసీలకు టికెట్ ఇవ్వనందుకే టిఆర్ఎస్ ఓటమి
- బీసీ రిజర్వేషన్ల చట్టానికి బిజెపి ఆమోదం తెలుపకపోతే భవిష్యత్తులో జూబ్లీహిల్స్ ఫలితాలే
- జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలపై జాజుల శ్రీనివాస్ గౌడ్ కామెంట్స్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బీసీ సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్ అఖండ మెజార్టీతో గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని, ఇది బీసీల గెలుపుగా తాము భావిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలపై హైదరాబాదులో మీడియాతో ఆయన మాట్లాడారు. నవీన్ యాదవ్ గెలవడం ద్వారా రాష్ట్రంలో బీసీల రాజకీయ ప్రభంజనం ప్రారంభమైంది, నవీన్ యాదవ్ గెలుపు బీసీల రాజకీయాలకు మలుపు అని ఆయన అన్నారు. గతంలో బీసీలకు బీఫామ్ లు ఇస్తే ఓడిపోతారని, అగ్రకులాలకు టికెట్లు ఇస్తే గెలుస్తారని, ప్రతి ఎన్నికలలో గెలుపు గుర్రాలు అగ్రకులాలే అంటూ అన్ని రాజకీయ పార్టీలు పోటీపడి వారికి టికెట్లు ఇచ్చేవారు, ఇక ఈరోజు నుండి గెలుపు గుర్రాలు బీసీలే అని నవీన్ యాదవ్ గెలుపు ద్వారా రుజువైంది ఈ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీల నుండి పోటీ జరిగితే ఇద్దరు అగ్రకులాలతో పోరాడి ఒక బీసీ బిడ్డ విజయం సాధించడం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల రాజకీయ చైతన్యానికి నిదర్శనం అన్నారు.

బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని బిజెపి ప్రభుత్వం ఆమోదించాలని బీసీలు మొరపెట్టుకున్న బీసీల ఆకాంక్షలను గౌరవించని బిజెపికి ఎన్నికల్లో డిపాజిట్లు కూడా గల్లంతయాయని, అలాగే బీసీకి టికెట్ కూడ ఇవ్వకుండా బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరించడం ద్వారానే బిజెపికి బీసీలు, ఇ ఎన్నికలను వేదికగా చేసుకుని బీసీలు బిజేపికి బుద్ధి చెప్పారని ఆయన పేర్కొన్నారు.

ఇక టిఆర్ఎస్ కూడా వారసత్వ రాజకీయాలకు పెద్దపీట వేస్తూ బీసీలకు టికెట్ ఇవ్వకుండా మరొకసారి అగ్రకులాలకు టికెట్ ఇవ్వడం వలన గెలవాల్సిన సిట్టింగు సీటు ఓడిపోయింది అన్నారు.

కాంగ్రెస్ పార్టీ కూడ బీసీ అభ్యర్థికి ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం మూలంగానే గెలిచిందని, గత ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బీసీలకు ఇవ్వకుండా అగ్రకులానికి చెందిన నరేందర్ రెడ్డికి ఇవ్వడం మూలంగా ఓడిపోయిందని ఆయన గుర్తు చేశారు. ఏది ఏమైనప్పటికి జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలను విశ్లేషించుకుని ఇకనైనా మెజార్టీ ప్రజలైన బీసీలకు, ఇక నుండి జరిగే ఏ ఎన్నికైన అన్ని రాజకీయ పార్టీలు బిసిలకే టికెట్లు ఇవ్వాలని, లేకుంటే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పట్టిన గతే బిసి వ్యతిరేక పార్టీలకు పడుతుందని ఆయన హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన నవీన్ యాదవ్ కు, బీసీ బిడ్డకు అండగా నిలిచిన బీసీ,ఎస్సీ ఎస్ట, మైనార్టీ, అగ్రకుల పేదలకు జాజుల శ్రీనివాస్ గౌడ్ అభినందనలు తెలిపారు.

## డిఫెన్సివ్ డ్రైవింగ్ అనేది మన తారక మంత్రం కావాలి

**అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో డీజీపీ బి. శివధర్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రోడ్డు ప్రమాదల కారణంగా మరణాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండడంతో డిఫెన్సివ్ డ్రైవింగ్ పట్ల అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించిన అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నాడు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వి. సి. సజ్జనార్, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తదితర పోలీసు అధికారుల సమక్షంలో డిజిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు ఈరోజు ప్రారంభిస్తున్న కార్యక్రమం అతి ముఖ్యమైనదని నాలుగు మాటలతో, పాటలతో ముగిసిపోయే విషయం కాదని స్పష్టం చేశారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ వాహనదారుల తారకమంత్రం కావాలని, దాదాపు ప్రతి కుటుంబం రోడ్డు ప్రమాదాల సంఘటనలు ఎదుర్కొంటుందని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం దాదాపు 800 హత్యలు జరిగితే దానికన్నా 10 రెట్లు మించి మరణాలు రోడ్డు ప్రమాదంలో జరుగుతున్నాయని, ప్రజలకు వీటిపై అవగాహన కల్పించేందుకు మొట్టమొదట హైదరాబాద్ పోలీస్ ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు అధికంగా రోడ్డు ప్రమాదాలకు గురవుతుంటారన్న విషయాన్ని మనం గుర్తించుకోవాలన్నారు. ప్రమాదాలను నివారించేందుకు, తప్పించుకోవటానికి డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులను తెలుసుకోవాలని అభిప్రాయపడ్డారు. డ్రైవింగ్ చేసేటప్పుడు పరిసరాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయటమే 'డిఫెన్సివ్ డ్రైవింగ్' అని తెలియజేశారు. రోడ్డు నిబంధనలను పాటించడమే కాకుండా కామన్ సెన్స్ తో కూడా డ్రైవింగ్ చేయటం వలన రోడ్ ప్రమాదాలను నివారించవచ్చని, ప్రాణాలను కూడ కాపాడుకోవచ్చు అని అన్నారు. కుటుంబ పెద్ద ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబ సభ్యులందరూ ఆధారాన్ని కోల్పోతారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదంలో పిల్లలు చనిపోతే వారి తల్లిదండ్రుల కడుపుకోత తీరనిదని, మనిషికి రెండో, మూడో ప్రాణాలు ఉండవని, ఉండే ఒక ప్రాణాన్ని అమూల్యమైనదిగా భావించి జాగ్రత్త వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి సహాయపడే వారిని గుడ్ సమారిటన్ పేరుతో సత్కరించనున్నామని తెలిపారు. ఐజిపిలు డాక్టర్ ఎం.రమేష్, రమేష్ నాయుడు, శ్రీనివాసులు , డిసిపిలు ఇతర పోలీసు అధికారులు ,సినీ నటుడు ఆది సాయికుమార్ , గాయకుడు నాగూర్ బాబు, గాయని మోహన భోగరాజు, దర్శకుడు బుచ్చిబాబులు, డాక్టర్ రాఘవ దత్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# విశాఖలో సిఐఐ మీట్ అదరహో

## పాల్గొన్న వందలాది పారిశ్రామిక వేత్తలు
## కోట్లలో పెట్టుబడులు - పారిశ్రామిక పరుగుకు శ్రీకారాలు



**30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు విశాఖలోని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు సదస్సును ప్రారంభించారు. కేంద్ర మంత్రులు పీయూష్ గోయెల్, రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ , మంత్రి నారా లోకేశ్, సీఎస్ విజయానంద్, సీఐఐ అధ్యక్షుడు రామీవ్ మెమానీ, సీఐఐ డైరెక్టర్ చంద్రజిత్ బెనర్జీ పాల్గొన్నారు. అదానీ పోర్ట్స్, సెజ్ ఎండీ కరణ్ అదానీ, యూసఫ్ అళీ, బాబా కల్యాణి తదితర దిగ్గజ పారిశ్రామికవేత్తలు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. దేశవిదేశాలకు చెందిన ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు సదస్సుకు తరలి వచ్చారు.**



























రాష్ట్ర ఆర్థిక రాజధాని అయిన విశాఖలో 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సును ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, శ్రీనివాసవర్మ, మంత్రి నారా లోకేశ్?, సీఎస్ విజయానంద్, సీఐఐ అధ్యక్షుడు రాజీవ్ మెమానీ, సీఐఐ డైరెక్టర్ చంద్రజిత్ బెనర్జీ, విశిష్ట అతిథులు కరణ్ అదానీ, యూసఫ్ అలీ, బాబా కల్యాణి ఇంక దేశవిదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

3 దశాబ్దాలుగా చంద్రబాబు నాకు స్నేహితుడు: ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ వ్యాపార అనుకూల రాష్ట్రంగా ఏపీ నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం ఉందని చెప్పారు. దేశంలో పేదరికం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని కార్మిక చట్టాలు, పన్నుల్లో కేంద్రం అనేక సంస్కరణలు తీసుకొచ్చిందని వివరించారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ అనేక ఇబ్బందులు ఎదుర్కొందని అన్నారు. 3 దశాబ్దాలుగా సీఎం చంద్రబాబు తనకు స్నేహితుడని ఉపరాష్ట్రపతి చెప్పారు. పెట్టుబడిదారులను ఆకర్షించే విషయంలో చంద్రబాబు ముందుంటారని కొనియాడారు. ప్రపంచ నలుమూలల నుంచి వచ్చి రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నారని ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తోనే పెట్టుబడులు వస్తాయని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు.

**పెట్టుబడులకు స్వర్గధామంగా విశాఖ:** పెట్టుబడు లకు స్వర్గధామంగా విశాఖ మారుతోందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. సీఐఐ సదస్సులో ప్రసంగించిన గవర్నర్ క్వాంటమ్ టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్‌కు చిరునామాగా ఏపీ మారిందని అన్నారు. 45 దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులంతా ఏపీలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. పెట్టుబడిదారుల లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్: దేశంలోనే అందమైన నగరంగా విశాఖకు పేరుందని సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖను సురక్షితమైన నగరంగా కేంద్రం ఇటీవల ప్రకటించిందని అలానే దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ మారుతోందని చెప్పారు. పెట్టుబడిదారులే లక్ష్యంగా మన రాష్ట్రం ఎదుగుతోందని అన్నారు. 2047లోగా మనదేశం నంబర్ వన్ ఎకానమీ అవుతుందని ఇంకా ప్రజలు, వనరులు, సాంకేతికతను సమర్థంగా వాడుకుంటే తిరుగులేదని సీఎం వెల్లడించారు.

ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చిందని సీఎం చంద్రబాబు అన్నారు. గ్రీన్‌ఎనర్జీ వినియోగం, స్వచ్ఛాంధ్ర దిశగా వేగంగా అడుగులు వేస్తున్నామని ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఐటీలో మనవాళ్లే ముందుంటున్నారని వ్యాఖ్యానించారు. ఏపీకి స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ వస్తున్నాయని, ఇంకా సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీలో మన రాష్ట్రమే ముందుందని వెల్లడించారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసే సంస్థలకు ఇచ్చే ప్రోత్సాహకాలకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాలు ఓపెన్ చేస్తుందని సీఎం ప్రకటించారు. ఈ ప్రోత్సాహకాలకు సావరీన్ గ్యారెంటీ ఇస్తామని వెల్లడించారు. కేవలం 17 నెలల కాలంలో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్న చంద్రబాబు వీటి ద్వారా 20 లక్ష ఉద్యోగాలు కూడా దక్కుతాయని వివరించారు.

డ్రోన్ ట్యాక్సీలను అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళికలు రచిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. 522 మంది విదేశీ ప్రతినిధులు, 72 దేశాల నుంచి వచ్చారని, 2,500 మంది పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు ఈ సదస్సుాకు హాజరు అయినట్లు వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించటంలో భారత్ ఇప్పుడు అగ్రగామిగా ఉందన్నా చంద్రబాబు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఏపీలో పరిశ్రమలకు అనుమతులు ఇస్తుందన్నారు. రియల్ టైమ్‌లో అనుమతులు ఇవ్వటంతో పాటు వేగంగా పరిశ్రమలు నిర్మించేలా చూస్తున్నామన్నారు. 10 సూత్రాల ఆధారంగా పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని వెల్లడించారు. వచ్చే రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్లకు అవసరమైన పరికరాలను కూడా ఉత్పత్తి చేసేలా ప్రయత్నం చేస్తున్నామని సీఎం తెలిపారు. డ్రోన్, ఎలక్ట్రానిక్, ఏరోస్పేస్, స్పేస్, సెమీ కండక్టర్స్, డిఫెన్స్ కారిడార్లను ఏర్పాటు చేసి రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షిస్తున్నామన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగా పని చేస్తున్నట్లు వివరించారు. ఏరో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రత్యేకంగా క్లస్టర్లను ఏర్పాటు చేసి ప్రోత్సాహం అందిస్తున్నామని వివరించారు. విశాఖలో వాణిజ్యపరమైన ఎగ్జిబిషన్లు, ప్రదర్శనలకు వీలుగా ఐటీపీఓ ద్వారా ఆంధ్రా మండపం నిర్మించేందుకు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం 0.5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు 50 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా ఏపీ పనిచేస్తుందన్నారు.

ఆర్గానిక్ ఉత్పత్తిగా అరకు కాఫీ: సౌదీ, రష్యా, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ, శ్రీలంక, జపాన్, కెనడా తదితర దేశాల నుంచి డెలిగెట్స్ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరుకావటం సంతోషాన్ని కలిగిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. సీఐఐ భాగస్వామ్య సదస్సును కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే చూడొద్దని నెట్వర్కింగ్ కోసం, మేధోపరమైన చర్చల కోసం, ఆవిష్కరణల కోసం ఏర్పాటు చేశామని వెల్లడించారు. పరస్పరం పెట్టుబడుల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధించగలమని అంతా గుర్తించాలన్నారు. సింగపూర్ చాలా చిన్న దేశమైనా అమరావతి మాస్టర్ ప్లాన్ రూపొందించి ఇచ్చిందని గుర్తు చేశారు. ఆర్గానిక్ ఉత్పత్తిగా అరకు కాఫీ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదిగిందని తెలిపారు. అక్వా ఉత్పత్తులు, నేచురల్ ఫార్మింగ్‌లోనూ ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని సీఎం అన్నారు. ఏపీలోని సుదీర్ఘ తీరప్రాంతం, గండికోట, అరకు లాంటి ప్రకృతి అందాలు పర్యాటక రంగంలో పెట్టుబడులకు అనుకూలమని వివరించారు. డేటా లేక్, రియల్ టైమ్ డేటా ద్వారా త్వరితగతిన నిర్ణయాలు తీసుకోగలుగుతున్నామని అన్నారు. నూతన ఆవిష్కరణలు, యువతకు నైపుణ్యాల కోసం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేశామని అన్నారు. భారత్?లో ప్రధాని మోదీ నేతృత్వంలో సుస్థిరమైన ప్రభుత్వం ఉందని సీఎం స్పష్టం చేశారు. బీహార్?లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ మళ్లీ విజయం సాధించిందని అలానే ఎన్డీఏపై నమ్మకం ఉంచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

**దేశాభివృద్ధిలో ఏపీది కీలకపాత్ర:** దేశాభివృద్ధిలో ఏపీది కీలకపాత్రని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. ఏపీ అమలు చేస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటివాటిని పారిశ్రామికత్తలు వినియోగించుకోవాలని సీఐఐ వేదికగా ఆయన పిలుపునిచ్చారు.

భారత్ బయోటెక్ ఎండీ, సీఐఐ ఉపాధ్యక్షురాలు సుచిత్రా కె. ఎల్ల విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ప్రసంగించారు. 'ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ భారత్ ముందుకువెళ్తోంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో స్వయం ప్రతిపత్తి సాధించేలా దేశం ముందడుగు వేస్తోంది. భాగస్వామ్యం, ఆవిష్కరణలు, విలువ ఆధారిత ఉత్పత్తులతోనే ఆత్మనిర్భర్ భారత్ ఆవిష్కృతం అవుతుంది. కోవిడ్ లాంటి విపత్తు వచ్చినప్పుడు ప్రపంచానికి వాక్సిన్ అందించగలిగిన దేశంగా భారత్ అవతరించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు జీనోమ్ వ్యాలీ లాంటి ఎకోసిస్టమ్‌ను తయారు చేశారు. అదే జీనోమ్ వ్యాలీలో భారత్ బయోటెక్ కోవిడ్‌కు వ్యాక్సీన్ తయారు చేసి అందించింది.' ు

**అన్న క్యాంటీన్లకు రూ.కోటి విరాళం:** ప్రముఖ ఫర్నిచర్ సంస్థ బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ఛైర్మన్ ఎన్‌కే అగర్వాల్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో కలప ఆధారిత ఇంజినీర్డ్ ప్యానల్ తయారీ యూనిట్ ఏర్పాటుపై చర్చించారు. అనంతరం అన్న క్యాంటీన్ల నిర్వహణకు కోటి రూపాయల విరాళాన్ని సీఎంకు అందించారు.

**ఏపీ కేవలం ర్యాష్ట్రం కాదు, దేశానికే గ్రోత్ ఇంజిన్ౄ** 'ఆంధ్రప్రదేశ్ కేవలం ఒక రాష్ట్రమే కాదు, దేశానికి ఓ గ్రోత్ ఇంజిన్ అని బజాజ్ ఫిన్ సర్వ్ సీఎండీ సంజీవ్ బజాజ్ కితాబిచ్చారు. వెయ్యి కిలోమీటర్ల తీరం కలిగిన ఏపీ వాణిజ్యం, సాంకేతికత, ఆవిష్కరణలకు గేట్‌వేగా ఉంటోందని ప్రశంసించారు. విజయవాడ, విశాఖ, రాజమండ్రి, శ్రీసిటీ, తిరుపతిలో యువతకు అండగా ఉండేలా రాహుల్ బజాల్ స్కిల్లింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు.

**అదనపు పెట్టుబడులు:** సీఎం చంద్రబాబు స్పష్టమైన విధానాలు, దార్శనికత వల్ల ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టే ధైర్యం వచ్చిందని భారత్ ఫోర్జ్ వైస్ ఛైర్మన్, జేఎండీ- అమిత్ కల్యాణి అన్నారు. డిఫెన్స్‌తోపాటు, షిప్ బిల్డింగ్ రంగంలోనూ అదనపు పెట్టుబడులు పెడుతున్నామని తెలిపారు.

**సీబీఎన్ౄ బ్రాండ్ౄతో ప్రగతి పరుగులు:** ఏపీలో సీబీఎస్? బ్రాండ్‌తో ప్రగతి పరుగులు పెడుతోందని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సీఐఐ భాగస్వామ్య సదస్సులో ప్రసంగించిన భరత్ పెట్టుబడులు పెట్టేందుకు ఎవరు ముందుకొచ్చినా మద్దతుగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని హామీ ఇచ్చారు. 550 పారిశ్రామిక పార్కులు ఏపీలో పెట్టుబడుల కోసం సిద్ధంగా ఉన్నాయని, ఇది ఏపీ పారిశ్రామిక దశాబ్దమని భరత్ వ్యాఖ్యానించారు.

**ర్యాజీవ్ౄ మెమానీ, సీఐఐ అధ్యక్షుడు:** దేశం, రాష్ట్రాలు సంప్రదాయ రంగాల్లోనే కాకుండా స్పేస్, టెక్నాలజీ, డిఫెన్స్ వంటి అత్యాధునిక రంగాల్లోనూ పెట్టుబడుల్లో గణనీయమైన ప్రగతి కనబరుస్తున్నాయని సీఐఐ అధ్యక్షుడు రాజీవ్ మెమానీ అన్నారు. ఇలాంటి పెట్టుబడుల్ని ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ ముందుందని పేర్కొన్నారు. రాబోయే 2 దశాబ్దాలకు గానూ సీఎం చంద్రబాబు స్పష్టమైన దార్శనికత వల్లే ఏపీ పెట్టుబడుల్ని ఆకర్షించడంలో ముందుందని రాజీవ్ మెమానీ అన్నారు.

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఆంధ్రప్రదేశ్ ఆధునికంగా మారుతోందని అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఎండీ కరణ్‌అదానీ వ్యాఖ్యానించారు. భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న స్టార్టప్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీలో డేటా సెంటర్లు, ఓడరేవులు, సిమెంట్ ఉత్పత్తి తదితర రంగాల్లో అదానీ పని చేస్తోందిన్న కరణ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్? విజనరీపై ప్రశంసలు కురిపించారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, లక్షకుపైగా ఉద్యోగాలను కూడా అదానీ సంస్థ కల్పించిందని గుర్తు చేశారు.

**ౄఆంధ్రప్రదేశ్ అవకాశాల గని:** 'ఆంధ్రప్రదేశ్ అవకాశాల గని' అని అపోలో ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ ఛైర్‌పర్సన్ శోభన కామినేని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో ఆరోగ్య రంగం కొత్త పుంతలు తొక్కుతోందని ఎన్టీఆర్? వైద్య సేవ, టెలీ మెడిసిన్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నారని కొనియాడారు. ఇప్పటికే విశాఖ, తిరుపతి, విజయవాడ, చిత్తూరులో ఆస్పత్రులు నిర్మిస్తున్నామన్నారు. అతిత్వరలోనే చిత్తూరులో అపోలో యూనివర్సిటీని తీసుకొస్తామని విశాఖ సీఐఐ వేదికగా శోభన కామినేని ప్రకటించారు.

రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చే వాతావరణాన్ని సీఎం చంద్రబాబు కల్పించారని, ఆయన వేసిన ప్లాట్ ఫామ్?ను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. పారిశ్రామివేత్తలకు కావాల్సిన సహకారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఏపీ అమలు చేస్తున్న ఇండస్ట్రియల్ పాలసీ ఉత్తమమైనదని.. సీఐఐ సదస్సు ప్రపంచానికి చాటుతోందన్నారు

**లులూ గ్రూప్ యూసఫ్ అలీ:** లులూ గ్రూప్ ఛైర్మన్ యూసఫ్ అలీ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ప్రసంగించారు. ఇక్కడి ప్రజలు, ముఖ్యమంత్రి చంద్రబాబు కలలకు అనుగుణంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందన్నారు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో లులూ గ్రూప్ అత్యాధునిక మాల్స్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తోందన్నారు.

**మాట నిలబెట్టుకుంటాం:** ఇచ్చిన మాట ప్రకారమే భోగాపురం విమానాశ్రయాన్ని 2026 జూన్ నాటికి పూర్తి చేసి వికసిత్ ఏపీలో భాగస్వామ్యం అవుతామని సీఐఐ వేదికగా జీఎంఆర్? గ్రూప్ ఛైర్మన్ గ్రంథి మల్లికార్జునరావు తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఎంతగానే దోహదం చేస్తుందన్నారు. నరేంద్రమోదీ, చంద్రబాబు నాయకత్వంలో విశాఖను గేట్‌వే ఆఫ్ ఇండియా మార్చేందుకు కృషి చేస్తామన్నారు.

**గొట్టపాటి న్యాగేశ్వరర్యావు,ఏపి బ్యూరో ప్రతినిధి , ఒంగోలు**

# సంకల్పమే దివ్యారెడ్డి శక్తి




మనో సంకల్పానికి దైవశక్తి తోడైతే సాధించలేనిదంటూ ఏదీ ఉండదంటారు.. దేవుడు కరుణిస్తే అసాధ్యం సుసాధ్యమవుతుందని బలంగా నమ్ముతారు బొల్లారెడ్డి దివ్యారెడ్డి. అందుకే నాలుగు పదుల వయసులోనూ ఆమె అథ్లెట్గా పతకాల పంట పండిస్తున్నారు. ముప్పై ఐదేళ్ల వయసులో ఆమె 'నడక' పరుగుగా మారింది. రెండో బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత థైరాయిడ్ సంబంధిత సమస్యలు మొదలయ్యాయి. వీటిని అధిగమించేందుకు ఆమె వ్యాయామాలు ప్రారంభించారు.

**భర్తతో కలిసి రోజూ జిమ్కు :** భర్త బైజు మథాయ్ ప్రోత్సాహంతో ఆయనతో కలిసి రోజూ జిమ్కు వెళ్తూ కసరత్తులు చేసేవారు. ఈ క్రమంలో రోడ్రేస్లో పాల్గొనమని ఫ్రెండ్ ఒకరు సలహా ఇచ్చారు. అలా మొదటి ప్రయత్నంలోనే దివ్యారెడ్డి రేసులో ఏకంగా మూడోస్థానంలో నిలిచారు. ఆ తర్వాత హాఫ్ మారథాన్ నుంచి.. క్రమక్రమంగా ఫుల్ మారథాన్లలో పాల్గొన్నారు. కోచ్ రాజశేఖర్ కాళీవెంకట మార్గదర్శనంలో ఆరు నెలలపాటు శిక్షణ పొందిన దివ్యారెడ్డి.. ఆయన సూచన మేరకు అథ్లెట్గా ప్రయాణం మొదలుపెట్టారు. గచ్చిబౌలి స్టేడియంలో 'గోల్డెన్ మైల్ రన్'లో దివ్యారెడ్డి విజేతగా నిలిచారు. ఆ తర్వాత జిల్లా స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్కు వెళ్లారు. అక్కడ గెలిచి రాష్ట్ర స్థాయి.. ఆపై జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటూ, పతకాలు సాధించారు. 2019లో మలేసియాలో జరిగిన ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్లో 40 ఏళ్లకు పైబడిన వయో విభాగంలో 800 మీటర్ల పరుగులో పసిడి పతకం గెలిచిన దివ్యారెడ్డి.. 400 మీటర్ల విభాగంలో కాంస్యం దక్కించుకున్నారు.

**ట్రైనింగ్ కష్టమై..**

అయితే.. రెండేళ్ల క్రితం చెన్నైలో జరిగిన ఓ ఈవెంట్లో ట్రైనింగ్ కష్టమై.. ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. ఆ తర్వాత జరిగిన వైద్య పరీక్షల్లో గర్భాశయంలో కణతి ఉన్నట్లు తేలింది. సర్జరీ తదనంతర పరిణామాల వల్ల శారీరకంగా బలహీనపడుతున్నానేమో అన్న సందేహం ఆమెను వెంటాడింది. దీనిని అధిగమించేందుకు సరైన డైట్ తీసుకుంటూనే.. వైద్యుల సూచన మేరకు సప్లిమెంట్లు తీసుకోవడం ప్రారంభించిన దివ్యారెడ్డి.. నెమ్మదిగా వ్యాయామం మళ్లీ మొదలుపెట్టారు.

యాక్టివ్ లైఫ్స్టైల్తో జయించవచ్చు..ఇలాంటి సర్జరీ జరిగాక ఎక్సర్సైజులు, పరుగుతో శరీరాన్ని కష్టపెడితే.. భవిష్యత్లో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పెద్దలు హెచ్చరించారు. నడుంనొప్పి వంటి దీర్ఘకాలిక రుగ్మతలతోపాటు.. బరువు పెరిగే ప్రమాదముంటుందని పేర్కొన్నారు. అయితే.. సరైన కసరత్తుతో శరీరాన్ని బలోపేతం చేసుకుంటే.. ఇలాంటివన్నీ అపోహల్లాంటివేనని, యాక్టివ్ లైఫ్స్టైల్తో.. మెనోపాజ్ సమస్యలను సైతం ధైర్యంగా అధిగమించవచ్చని దివ్యారెడ్డి నిరూపించారు. భయపడి ఓటమిని అంగీకరించకూడదని ఆమె బలంగా విశ్వసిస్తారు. ఆపరేషన్ తొలివారంలో ఐదు నిమిషాల నడకతో మొదలుపెట్టి.. ఎనిమిది వారాల్లో సాధారణ స్థాయికి చేరుకోవడం ఇందుకు నిదర్శనం. సంకల్పం గట్టిగా ఉంటే కొండంత లక్ష్యమైనా చిన్నదని నమ్మే దివ్యారెడ్డి.. తన శారీరక సమస్యల నుంచి కోలుకున్న తర్వాత.. మరింత గొప్పగా రాణించేందుకు కసరత్తు మొదలుపెట్టారు. రెండేళ్ల వ్యవధిలోనే మరోసారి అథ్లెటిక్స్ చాంపియన్షిప్లో పాల్గొనడమే కాదు పతకాలు గెలిచే స్థాయికి చేరారు.

**ఏం తినాలి?.. ఎంత తినాలి?**

ఇటు తిండి.. అటు వ్యాయామం.. రెండూ మితంగానే ఉండాలంటారు దివ్యారెడ్డి. తాను తాజా కూరగాయలతో పాటు.. ప్రొటీన్ కోసం ఎగ్స్, చికెన్ తింటానని చెప్పారు. కొద్దిగా అన్నం, చపాతీలు.. ఓట్స్, నట్స్ తదితర ఫైబర్ ఫుడ్స్ కూడా తన డైట్లో భాగమేనని వివరించారు. అన్నింటికంటే శరీరాన్ని హైడ్రేట్గా ఉంచటం అత్యంత ముఖ్యమని దివ్యారెడ్డి అంటారు. రోజుకు కనీసం 3–5 లీటర్ల నీళ్లు తాగాలని చెబుతారు.

శిక్షణ సమయంలో మాత్రం తాను ఎలాంటి ప్రాసెస్డ్ ఫుడ్, బయటి భోజనం తినలేదని చెప్పారు. మెనోపాజ్ దశలో చాలా మంది లావైపోయామనే ఆందోళనతో ఉపవాసాలు చేస్తారని.. దాని వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. జీవనశైలిలో అకస్మాత్ మార్పు వల్ల తీసుకునే కాస్త ఆహారమైనా కొవ్వుగా మారి.. మెటబాలిజం దెబ్బతిని, మరింత బరువు పెరిగే ప్రమాదం ఉంటుందన్నారు.

**ఎక్సర్సైజ్ ఆప్షన్ కాదు.. మీ వెపన్**

దేవాలయం లాంటి శరీరం మీద.. వ్యాధులు దాడి చేయకుండా ఉండాలంటే.. వ్యాయామం అనే ఆయుధాన్ని సమర్థంగా ఉపయోగించాలంటారు దివ్యారెడ్డి. ముఖ్యంగా మహిళలు తప్పనిసరిగా తమ కోసం తాము సమయం కేటాయించి ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచిస్తారు. గృహిణి, ఉద్యోగిని.. ఎవరైనా సరే ముందు తాము ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాన్ని చక్కగా చూసుకోగలరని చెబుతారు.




నిద్ర అత్యంత ముఖ్యం.. పవర్ న్యాప్ తప్పనిసరి సోషల్ మీడియాను అవసరం మేరకు వాడతారు దివ్యారెడ్డి. రాత్రి 8.30 గంటలు దాటకముందే వృత్తిపరమైన, వ్యక్తిగత పనులు చక్కబెట్టుకుని నిద్రకు ఉపక్రమిస్తారు. అథ్లెట్ రికవరీకి నిద్ర అత్యంత ముఖ్యం అంటూ నిద్రకు సమయం కేటాయించాలని.. ఎలక్ట్రానిక్ డివైజ్ల వాడకాన్ని తగ్గించాలని సూచిస్తున్నారు. తాను ఎంతటి హడావుడిలో ఉన్నా కనీసం ఇరవై నిమిషాల పాటు నిద్ర పోతే వెంటనే రికవరీ అవుతానంటున్నారు. కారులో ప్రయాణించే సమయమైనా పవర్ న్యాప్ కోసం కేటాయిస్తానని పేర్కొంటున్నారు.

**భర్త అండదండలు :** తన ఆలోచనా విధానాన్ని భర్త బైజు మథాయ్, పిల్లలు ఇష్వి, ఆశ్రయ్ అర్థం చేసుకోవడం నిజంగా అదృష్టం లాంటిదేనంటారు దివ్యారెడ్డి. ఓ బహుళ జాతి సంస్థ(ఎంఎన్సీ)లో ఉన్నత హోదాలో ఉన్న తన భర్త బైజు మథాయ్.. తాను టోర్నీలకు వెళ్లినపుడు ఇంటి బాధ్యతలను ఆయనొక్కరే చక్కబెడతారని.. ప్రతి భర్త ఇలా ఆలోచిస్తే మహిళలకు సగం బలం వచ్చేస్తుందంటారు. భార్యాభర్తలిద్దరూ కలిసి రోజుకు కనీసం అరగంట వ్యాయామం చేస్తే.. ఆరోగ్యానికి ఆరోగ్యం.. కాసేపు హ్యాపీగా మాట్లాడుకునే సమయం దొరుకుతుందంటారు.

**దేవుడా దయ ఉంటేనే :** "అతడు నా పాదములను జింక పాదములవలె చేసెనుబీ నన్ను ఎత్తైన ప్రదేశములమీద నిలుపును" అనే దేవుడి వ్యాఖ్యాన్ని ప్రగాఢంగా విశ్వసించే దివ్యారెడ్డి.. తన పరుగు విజయం వెనక ఆ భగవంతుడే ఉన్నారంటున్నారు. స్వీయ శిక్షణ, క్రమశిక్షణతో అంచెలంచెలుగా ఎదిగిన దివ్యారెడ్డి.. ఇటీవల ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్స్–2025లో ఏకంగా నాలుగు పతకాలు సాధించారు. నలభై ఐదేళ్లకు ఏళ్లకు పైబడిన వయో విభాగంలో 800 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణం గెలిచిన ఆమె.. 1500 మీటర్ల రేసులో రజతం, 400 మీటర్ల పరుగులో కాంస్యం కైవసం చేసుకున్నారు. అదే విధంగా.. 4 400 రిలేలో స్వర్ణం గెలిచిన భారత జట్టులో దివ్యారెడ్డి సభ్యురాలు. తెలంగాణ తరఫున ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్లో నాలుగు పతకాలతో ఆమె సత్తా చాటారు. నిజానికి.. 800 మీటర్ల పరుగు పందెంలో లక్ష్యాన్నికి 70 మీటర్ల దూరం ఉన్నంత వరకు దివ్యారెడ్డి వెనుకబడే ఉన్నారు. అయితే, అనూహ్యంగా క్షణకాలంలో శక్తిని పుంజుకుని టార్గెట్ను ఛేదించి.. పసిడి పతక విజేతగా నిలిచారు. ఎప్పటిలాగే ఆ సమయంలోనూ ఆ దేవుడే తనను ముందుకు నడిపించారని దివ్యారెడ్డి చెబుతున్నారు. అమ్మ విమలమ్మ, తన చర్చి సంఘం ప్రార్థనలు ఫలించి.. ఊహించని రీతిలో తాను విజేతగా నిలిచానని హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఓడిన చోట(చెన్నై) ఇప్పుడు ఏకంగా నాలుగు పతకాలు గెలవడం ఆ దేవుడి కృప కాకపోతే మరేమిటని మురిసిపోయారు. తన వయసువారు మరో 20–30 ఏళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. ఇప్పటి నుంచే శ్రద్ధతో కూడిన కసరత్తు అవసరమని, అందుకు ప్రతిరోజు వ్యాయామం చేయడం అత్యంత ముఖ్యమని చెబుతున్నారు దివ్యారెడ్డి.

# అబుజ్మద్ క్రీడలకు కొత్త కేంద్రం




ఒకప్పుడు నక్సల్స్ బలమైన కోటగా ఉన్న నారాయణపూర్ ఇప్పుడు ధైర్యం, యువత మరియు క్రీడా స్ఫూర్తితో కొత్త గుర్తింపును పొందుతోంది. ఇటీవల మొదటిసారిగా నక్సల్స్ ప్రభావిత అబుజ్మద్ ప్రాంతంలో ముగిసిన బస్తర్ ఒలింపిక్స్, ఆట స్థలాలను విజయం మరియు శాంతి వేదికలుగా మార్చింది. క్రీడా కార్యక్రమంలో పాల్గొనడానికి, పాఠశాల పిల్లలతో సహా మారుమూల గ్రామాలు మరియు అటవీ గ్రామాల నుండి యువకులు మావోయిస్టులకు సందేశంతో వచ్చారు, ఈ రంగం భయం కంటే బలమైనది మరియు హింస విభజించే వాటిని క్రీడలు ఏకం చేయగలవు. బస్తర్ ఒలింపిక్స్ నక్సల్స్ ప్రభావిత అబుజ్మద్కు ఆశను తెస్తాయిబీ ఛత్తీస్గఢ్ యువత అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తుంది బస్తర్ ఒలింపిక్స్ నక్సల్స్ ప్రభావిత అబుజ్మద్కు ఆశను తెస్తాయిబీ ఛత్తీస్గఢ్ యువత అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తుంది ఓర్చా, కోహ్కామెట మరియు నారాయణపూర్ బ్లాక్ల నుండి జట్లు జిల్లా ప్రధాన కార్యాలయ మైదానాలకు చేరుకున్నాయి, సాధారణంగా భయంతో నిండిన భూభాగాన్ని ఐక్యత పండుగగా మార్చాయి. అభివృద్ధి చేరుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్న అబుజ్మద్కు, ఈ కార్యక్రమం ఈ ప్రాంతంలో అరుదుగా కనిపించే ఆనంద వాతావరణాన్ని సృష్టించింది. బస్తర్ ఒలింపిక్స్ నక్సల్ ప్రభావిత అబుజ్మద్ కు ఆశను తెస్తుందిబీ ఛత్తీస్గఢ్ యువత అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తుందిస్తర్ ఒలింపిక్స్ నక్సల్ ప్రభావిత అబుజ్మద్ కు ఆశను తెస్తుందిబీ ఛత్తీస్గఢ్ యువత అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తుందితక్కువ సౌకర్యాలు, రాతి మైదానాలు మరియు సవాలుతో కూడిన భూభాగం ఉన్నప్పటికీ, గ్రామీణ యువత అసమాన ఉత్సాహంతో పోటీ పడ్డారు. బ్లాక్–స్థాయి విజేతలు జిల్లా స్థాయి మ్యాచ్లలో తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి నారాయణపూర్కు వెళ్లారు, చాలామంది కబడ్డీ మరియు ఖో–ఖోను చెప్పులు లేకుండా కఠినమైన నేలపై ధైర్యంగా ఆడారు. ఈ కార్యక్రమం చాలా మంది నిర్భయ యువకులను ఆకర్షిస్తుందని అధికారులు కూడా సిద్ధంగా లేరు. "నైపుణ్యం మరియు క్రీడా స్ఫూర్తికి సౌకర్యాలు అవసరం లేదు" అని పరిపాలనా అధికారులు నక్సల్ భూభాగంలోని లోతైన గ్రామాల నుండి ఉద్భవిస్తున్న ముడి ప్రతిభను గుర్తించారు. బస్తర్ ఒలింపిక్స్ నక్సల్ ప్రభావిత అబుజ్మద్ కు ఆశను తెస్తుందిబీ ఛత్తీస్గఢ్ యువత అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తుంది ఆటగాళ్ళు కూడా తమ క్షణం పట్ల గర్వంగా భావించారు. అబుజ్మద్ తొలిసారిగా అభివృద్ధి చెందుతోందని మరియు నైపుణ్యాలను ప్రదర్శించడానికి మరియు అభివృద్ధి చెందడానికి అవకాశం ఇస్తుందని చాలా మంది భావించారు. బస్తర్ ఒలింపిక్స్ నక్సల్ ప్రభావిత అబుజ్మద్కు ఆశను తెస్తుందిబీ ఛత్తీస్గఢ్ యువత అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తుంది బస్తర్ ఒలింపిక్స్ నక్సల్ ప్రభావిత అబుజ్మద్కు ఆశను తెస్తుందిబీ ఛత్తీస్గఢ్ యువత అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తుంది "ఇటువంటి కార్యక్రమాలు కొనసాగాలి. మేము ఆడటానికి ఇష్టపడతాము, ఇది ప్రకాశించే అవకాశం" అని ఆటగాళ్ళు అన్నారు. డిప్యూటీ కలెక్టర్ సుమిత్ గార్గ్ మాట్లాడుతూ, "అబుజ్మద్ పిల్లలు అద్భుతమైన ప్రతిభను కలిగి ఉన్నారు.



# భారత్కు మొత్తం 6 పతకాలు




ప్రస్తుతం జరుగుతున్న ఆసియా ఆర్చరీ ఛాంపియన్షిప్లో భారత పురుషుల రికర్వ్ ఆర్చరీ జట్టు చారిత్రాత్మక స్వర్ణ పతకాన్ని సాధించింది. అతను ఉత్కంఠభరితమైన షూట్–ఆఫ్లో దక్షిణ కొరియాను ఓడించి 18 సంవత్సరాల తర్వాత వారి మొదటి స్వర్ణ పతకాన్ని సాధించాడు. యశ్దీప్ భోగే, అతాను దాస్ మరియు రాహుల్లతో కూడిన భారత జట్టు 2–4 తేడాతో పుంజుకుని కొరియా జట్టు సియో మింగి, కిమ్ యెచాన్ మరియు జాంగ్ జిహోపై 5–4 తేడాతో విజయం సాధించి, 2009 నుండి ఈ ఈవెంట్లో కొరియా ఆధిపత్యాన్ని అంతం చేసింది. నిర్ణయాత్మక షూట్–ఆఫ్లో, రెండు జట్లు 29 పాయింట్లు సాధించాయి. కానీ అతాను దాస్ షాట్ కేంద్రానికి దగ్గరగా ఉంది మరియు ఇది భారత జట్టు చారిత్రాత్మక స్వర్ణం గెలుచుకోవడానికి సహాయపడింది. ఈ విజయం 2007 తర్వాత భారతదేశం సాధించిన తొలి ఆసియా ఛాంపియన్షిప్ పురుషుల జట్టు స్వర్ణాన్ని కూడా సూచిస్తుంది. పోటీలో దేశం మొత్తం పతకాల సంఖ్య రెండు స్వర్ణాలు మరియు నాలుగు రజత పతకాలకు పెరిగింది. కాంపౌండ్ జట్టు మునుపటి రోజు మూడు స్వర్ణాలు మరియు రెండు రజత పతకాలను కూడా గెలుచుకుంది. కాంపౌండ్ ఆర్చర్ విజయానికి జ్యోతి సురేఖ వెన్నం నాయకత్వం వహించారు, ఆమె జట్టు మరియు వ్యక్తిగత బంగారు పతకాలు రెండింటినీ గెలుచుకుంది. కాంపౌండ్ మహిళల ఫైనల్ మొత్తం భారతదేశం అంతటా జరిగింది, జ్యోతి సురేఖ వెన్నం 2025 విన్నిపెగ్లో రజత పతక విజేత అయిన 17 ఏళ్ల స్వదేశీయురాలు ప్రీతికా ప్రదీప్ను ఓడించి ఫైనల్ను రెండు పాయింట్ల స్వల్ప తేడాతో గెలుచుకుంది. మహిళల కాంపౌండ్ ఈవెంట్లో, భారత ఛాలెంజర్లు వెన్నం మరియు ప్రీతికా దీప్శికాతో కలిసి ఓహ్ యూహ్యున్, పార్క్ యెరిన్ మరియు పార్క్ జుంగ్యూన్లతో కూడిన జట్టును ఓడించి టీమ్ స్వర్ణం గెలుచుకున్నారు. పురుషుల కాంపౌండ్ జట్టు 229–230 స్కోరుతో సాహిల్ రాజేష్ జాదవ్, ప్రథమేష్ భాల్చంద్ర ఫుగే జట్టుపై ఒక పాయింట్ తేడాతో ఓడిపోయి రజతం గెలుచుకుంది.

# భారత్ తొలిరోజు బౌలింగ్ ఆధిపత్యం




కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్లో భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్లో తొలి రోజు ఆతిథ్య జట్టు బౌలింగ్లో ఆధిపత్యం చెలాయించింది. జస్ప్రీత్ బుమ్రా ఐదు వికెట్లు పడగొట్టి భారత్ తరఫున స్టార్ ఆఫ్ షోగా నిలిచాడు. భారత్ ఇన్నింగ్స్ ప్రారంభంలోనే యశస్వి జైస్వాల్ వికెట్ కోల్పోయింది, కానీ కెఎల్ రాహుల్ మరియు వాషింగ్టన్ సుందర్ ద్వయం క్రీజులో ఉన్నారు. రాహుల్ 8 పరుగుల వద్ద నాటౌట్గా ఉండగా, రెండో వ్యక్తి 5 పరుగులతో ఆడుతున్నాడు. భారత్ బౌలర్లు అద్భుతమైన బౌలింగ్తో దక్షిణాఫ్రికాను 159 పరుగులకు ఆలౌట్ చేశారు. భారత బౌలర్లు అద్భుతమైన బౌలింగ్తో దక్షిణాఫ్రికా బ్యాట్స్మెన్ను నిరాశపరిచారు మరియు జట్టును స్వల్ప స్కోరుకే ఆలౌట్ చేశారు. జస్ప్రీత్ బుమ్రా 27 పరుగులు మాత్రమే ఇచ్చి ఐదు వికెట్లు పడగొట్టగా, మహ్మద్ సిరాజ్ మరియు కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు పడగొట్టారు. ఐడెన్ మార్క్రామ్ 31 పరుగులతో అత్యధిక పరుగులు సాధించగా, వియాన్ ముల్డర్ మరియు టోనీ డి జోర్జి చెరో 24 పరుగులు చేశారు. భారత జట్టు ప్లేయింగ్ %శ×%లో రెండు మార్పులు చేసి రిషబ్ పంత్ మరియు అక్షర్ పటేల్లను చేర్చింది. మెన్ ఇన్ బ్లూ జట్టు నితీష్ కుమార్ రెడ్డి మరియు సాయి సుదర్శన్లను వారి స్థానంలో ఇద్దరు ప్రత్యామ్నాయ ఆటగాళ్లలో ఉంచింది. దక్షిణాఫ్రికా కగిసో రబాడ స్థానంలో కార్బిన్ బాష్ను ప్లేయింగ్ %శ×%లో చేర్చింది. శుబ్మాన్ గిల్: (మరో టాస్ ఓడిపోయిన తర్వాత) నేను గెలవబోయే ఏకైక టాస్ %ఔజ% ఫైనల్లో మాత్రమే ఉంటుందని నేను భావిస్తున్నాను. అవును. మంచి ఉపరితలంలా కనిపిస్తోంది. ఆశాజనకంగా, మేము ముందుగానే కొంత కదలికను పొందుతాము, ఆశాజనకంగా మేము దానిని పొందగలము. డ్రెస్సింగ్ రూమ్ చాలా అద్భుతంగా ఉంది. ఈ టెస్ట్ బృందం చాలా ఆకలితో ఉంది మరియు మేము బయటకు వచ్చిన ప్రతిసారీ ప్రదర్శన ఇవ్వడానికి ఎల్లప్పుడూ నిశ్చయించుకుంటుంది. మాకు ఈ రెండు టెస్ట్ మ్యాచ్లు చాలా కీలకమైనవి మరియు మేము ఎప్పటిలాగే ఆకలితో ఉన్నాము. మంచి ఉపరితలంలా కనిపిస్తోంది. ఇది మొదటి రోజు లేదా రెండు రోజులు మంచి ఉపరితలంగా ఉంటుంది. ఆపై, ఆట కొనసాగుతున్నప్పుడు మనకు కొంత మలుపు వస్తుందని ఆశిస్తున్నాను. మేము చివరిగా ఆడినప్పటి నుండి రెడ్డి స్థానంలో రిషబ్ తిరిగి వస్తాడు. మరియు అక్షర్ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. టెంబా బావుమా: మాకు బ్యాట్ ఉంది. బాలురు పాకిస్తాన్ నుండి ఇప్పుడే తిరిగి వచ్చారు. నేను %ూ% జట్టుతో ఉన్నాను. సన్నాహక దృక్కోణం నుండి, మేము వీలైనంత ఉత్తమంగా చేసాము. స్టాండ్స్లో 50,000–60,000 మందితో ఆడటం ప్రతిరోజు సాధ్యం కాదు. కాబట్టి, నేను సవాలు కోసం ఎదురు చూస్తున్నాను. భారతదేశంలో తిరిగి ఉండటం ఎల్లప్పుడూ కళ్ళు తెరిపించేది. ప్రతిదాని కోసం ఎదురు చూస్తున్నాను. ప్రస్తుతానికి ఇది బాగానే ఉంది (ప్రపంచ టెస్ట్ ఛాంపియన్లుగా). ఆశాజనకంగా, ఏమీ మారదు. ప్రదర్శన దృక్కోణం నుండి, చాలా గర్వంగా పని చేయండి. కానీ మనం చేస్తున్న పనిని కొనసాగించడానికి. (పిచ్పై) ఇది పొడి వైపు ఉంది. ఎక్కువ గడ్డి లేదు. ఇది సాధారణ భారతీయ వికెట్. మొదటి ఇన్నింగ్స్ పరుగులే కీలకం. పక్కటెముక గాయం కారణంగా రబడ తప్పుకున్నాడు, అతని స్థానంలో కార్బిన్ బాష్ వచ్చాడు.

సూర్య
suryachitramagazine@gmail.com
హైదరాబాద్
శనివారం
15 నవంబర్ 2025



# సూర్య సినిమా




## హృదయాన్ని తాకే ప్రేమ కథ "రాజు వెడ్స్ రాంబాయి"

అఖిల్, తేజస్విని జంటగా నటిస్తున్న సినిమా "రాజు వెడ్స్ రాంబాయి". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 21న "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. హైదరాబాద్‌లో హీరో అడివిశేష్ అతిథిగా ఈ చిత్ర ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో అడివి శేష్ మాట్లాడుతూ – "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా ట్రైలర్, కొన్ని సీన్స్ చూశాను, ఈ మూవీ కథ గురించి నాకు తెలుసు. ఇలాంటి మంచి కంటెంట్ ను ప్రమోట్ చేసేందుకే ఈ ఈవెంట్ కు వచ్చాను. కేరాఫ్ కంచెరపాలెం సినిమాను అనేక చోట్ల సైలెంట్‌గా ప్రీమియర్స్ వేశారు. మీరు కూడా "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను రిలీజ్ ముందే ఈ వారం రోజులు వివిధ చోట్ల ప్రీమియర్స్ వేయండి. అప్పుడు రిలీజ్ టైమ్‌కు ప్రేక్షకులే ముందుకు వస్తారు. అంతమంచి మూవీ ఇది. ఈ సినిమాలో అఖిల్, తేజస్విని, చైతూ బాగా నటించారు. ఈ సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్‌కు కూడా వస్తాను. చైతు జొన్నలగడ్డకు నా సినిమాలో అవకాశం ఇస్తా. వైరల్ కంటెంట్ ఎలా చేయాలని ఆలోచిస్తున్న ఈ సోషల్ మీడియా యుగంలో ఒక స్వచ్ఛమైన ప్రేమ కథతో ప్రేక్షకుల ముందుకు రావడం సాధారణ విషయం కాదు. సోషల్ మీడియా యాప్స్ మారుతుంటాయి కానీ ప్రేమ మారదు. ఈ సినిమా జెన్యూన్‌గా చేసిన ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ. హార్ట్ టచింగ్‌గా ఉంటుంది అన్నారు.

## జేమ్స్ కామెరన్ అవతార్ సిరీస్ 'డ్రీమ్ ఏజ్ వన్'

హాలీవుడ్ విజనరీ జేమ్స్ కామెరన్ ప్రేక్షకులను మళ్లీ పాండోరా లోకానికి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, మైలీ సైరస్ తన అత్యంత ఆసక్తికరమైన ఒరిజినల్ పాట 'డ్రీమ్ ఏజ్ వన్'ను అధికారికంగా విడుదల చేసింది. 'అవతార్: ఫైర్ అండ్ ఆష్' చిత్రం కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ సాంగ్‌ను ఆమె సోషల్ మీడియా ద్వారా విడుదల చేయగా, అభిమానుల నుండి ఇప్పటికే ఈ పాటకు అద్భుతమైన స్పందన లభించింది.




పాటపై తన భావాలను పంచుకున్న మైలీ, ఇది సాధారణ కంపోజిషన్ కాదని, తన హృదయం నుంచి వచ్చిన భావోద్వేగాల సమాహారమని పేర్కొంది. "మార్క్ రాన్‌సన్, ఆండ్రూ వైట్‌లతో కలిసి ఈ పాట రాయడం నాకు చాలా వ్యక్తిగతం. మన గతం, మన ప్రస్తుత పరిస్థితి, మన భవిష్యత్తుపై ఉన్న ఆశుఇవన్నీ ఇందులోనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులతో ఇంతటి అనుబంధం ఉన్న సినిమాకు ఇంత ప్రాముఖ్యమైన గీతాన్ని అందించడం గర్వకారణం," అని ఆమె వివరించింది. డిసెంబర్ 19న భారీ విడుదల కానున్న 'ఫైర్ అండ్ ఆష్'లో జేక్ సల్లి (సామ్ వర్తింగ్టన్), నేయ్టిరీ (జోయి సాల్డానా), సల్లి ఫ్యామిలీ కథను మరింత లోతుగా చూపించేందుకు జేమ్స్ కామెరన్ భారీ స్థాయిలో ఆ ప్రపంచాన్ని మళ్లీ నిర్మించారు. ఈ కథ, స్క్రీన్‌ప్లేలో కామెరన్‌తో పాటు రిక్ జాఫ్ఫా, అమాండా సిల్వర్, జోష్ ఫ్రైడ్మన్, షేన్ సాలెర్నో వంటి ప్రముఖ రచయితలు పాలుపంచుకున్నారు.

## "మాస్టర్ సంకల్ప్" ట్రైలర్ లాంఛ్

పలు ప్రతిష్టాత్మక అవార్డ్ లు పొందిన చిల్డ్రన్ ఫిలింస్ రూపొందించి దర్శక నిర్మాతగా తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు డా. భీమగాని సుధాకర్ గౌడ్. ఆయన శ్రీ లక్ష్మి ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్, సంతోష్ ఫిలింస్ బ్యానర్స్ పై ఆదిత్య, క్రియేటివ్ జీనియస్, విక్కీస్ డ్రీమ్, డాక్టర్ గౌతమ్, అభినవ్ వంటి బాలల చిత్రాలను ప్రేక్షకులకు అందించారు. తమ ప్రొడక్షన్‌లో ఆరవ చిత్రంగా మాస్టర్ సంకల్ప్‌ను మన ముందుకు తీసుకొస్తున్నారు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ప్రముఖ నటులు శివాజీ రాజా మాస్టర్ సంకల్ప్ చిత్ర ట్రైలర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దర్శక నిర్మాత డా. భీమగాని సుధాకర్ గౌడ్, శ్రీ మిత్ర చౌదరి, పెంచల్ రెడ్డి పాల్గొన్నారు.



ఈ సందర్భంగా దర్శక నిర్మాత డా. భీమగాని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ – మాస్టర్ సంకల్ప్ చిత్ర ట్రైలర్ రిలీజ్ కు వచ్చిన అతిథులు అందరికీ కృతజ్ఞతలు. ఈ రోజు పిల్లల్లో మానసిక సమస్యలు పెరుగుతున్నాయి. అనేక సర్వేల ద్వారా మనం విస్తుపోయే వాస్తవాలు తెలుస్తున్నాయి. బాలల్లో పరీక్షలు, కుటుంబ వాతావరణం, మొబైల్ వాడకం, పెరిగిన సామాజిక నేపథ్యం ఇవన్నీ ఒత్తిడికి కారణాలుగా మారుతున్నాయి. పిల్లల్లో మానసిక రుగ్మతలు తొలగించేందుకు మన పూర్వీకులు చెప్పిన యోగ, ధ్యానం చక్కటి మార్గాలు. కానీ వాటిపై తల్లిదండ్రులకు అవగాహన లేదు. పిల్లలు యోగా, ధ్యానం చేసేలా పేరెంట్స్ ప్రోత్సహించాలి. పిల్లలు శారీరకంగానే కాదు మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సందేశాన్నిస్తూ మాస్టర్ సంకల్ప్ సినిమాను రూపొందించాను. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమాను త్వరలో విడుదలకు సిద్ధం చేస్తున్నాం అన్నారు.

## "చెన్నై లవ్ స్టోరీ" నుంచి శ్రీ గౌరి ప్రియ



సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం, యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ జంటగా "కలర్ ఫొటో", "బేబి" వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన దర్శక నిర్మాత సాయి రాజేశ్, ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ మూవీ "చెన్నై లవ్ స్టోరీ". ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై సాయి రాజేశ్, ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ పుట్టినరోజు సందర్భంగా ఆమెకు విశెస్ తెలియజేస్తూ "చెన్నై లవ్ స్టోరీ" సినిమా నుంచి బర్త్ డే పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో బ్యూటిఫుల్ లవ్ పెయిర్‌గా కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ ఆకట్టుకుంటున్నారు. ఈ మూవీలో నివి క్యారెక్టర్ తో శ్రీ గౌరి ప్రియ ప్రేక్షకులకు మరింత చేరువకానుంది. మెలొడీ బ్రహ్మ మణిశర్మ "చెన్నై లవ్ స్టోరీ" చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు.



## 'బైకర్' ప్రెట్టీ సాంగ్

చార్మింగ్ స్టార్ శర్వా తన అప్ కమింగ్ మూవీ 'బైకర్'లో మోటార్ సైకిల్ రేసర్‌గా ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో యువి క్రియేషన్స్ ఈ సినిమాని నిర్మించింది. ఫస్ట్ లుక్, ఫస్ట్ ల్యాప్ గ్లింప్స్‌తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. 'ప్రెట్టీ బేబీ' వీడియో సాంగ్‌ని రిలీజ్ చేసిన మేకర్స్ బైకర్ మ్యూజిక్ ప్రమోషన్స్ ని కిక్ స్టార్ట్ చేశారు. జిబ్రాన్ ఈ పాటని అదిరిపోయే బీట్స్‌తో డ్యాన్సింగ్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. జిబ్రాన్, యాజిన్ నిజార్, సుబ్లాషిని ఎనర్జిటిక్ వోకల్స్‌తో ఆకట్టుకున్నారు. కృష్ణకాంత్ లిరిక్స్ చాలా క్యాచీగా వున్నాయి. ఈ సాంగ్‌లో శర్వా, మాళవిక నాయర్ కెమిస్ట్రీ అదిరిపోయింది. శర్వా డ్యాన్స్ మూమెంట్స్ మెస్మరైజింగ్‌గా వున్నాయి. ఈ సాంగ్ ఇన్స్టంట్ చార్ట్ బస్టర్‌గా నిలిచింది. 1990, 2000 బ్యాక్ డ్రాప్‌లో సాగే "బైకర్" రేసింగ్ యాక్షన్‌తో పాటు ఎమోషనల్, మల్టీ జనరేషనల్ ఫ్యామిలీ డ్రామా. స్పీడ్, అంబిషన్, హార్ట్‌ఫెల్ట్ రిలేషన్‌షిప్స్‌తో మూడు జనరేషన్స్ ఒకే రేసింగ్ కలతో, కుటుంబ బంధాలతో సాగే అద్భుతమైన కథ. ఈ సినిమాకి సిని మాటోగ్రఫీ జె. యువరాజ్, అనిల్ కుమార్ పి ఎడిటర్. రాజీవన్ ప్రొడక్షన్ డిజైనర్. ఎ పన్నీర్ సెల్వం ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు, ఎన్ సందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. బైకర్ డిసెంబర్ 6న థియేటర్లలో రిలీజ్ కానుంది.

## యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఇట్లు మీ ఎదవ'

త్రినాథ్ కఠారి హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో సంజీవని ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత బళ్లారి శంకర్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఇట్లు మీ ఎదవ. సాహితీ అవాంచ హీరోయిన్‌గా నటిస్తున్నారు. వెయ్యేళ్ళు ధర్మంగా వర్ధిల్లు అనేది ట్యాగ్‌లైన్. ఈ సినిమా ట్రైలర్ మంచి రెస్పాన్స్‌తో సినిమాపై అంచనాలు పెంచాయి. నవంబర్ 21న ఈ సినిమా విడుదల కానుంది. నైజాంలో ఈ చిత్రాన్ని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ ఎల్‌పి విడుదల చేయనుండగా, ఆంధ్ర, సీడెడ్‌లో ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ రిలీజ్ చేయనుంది. ఈ రెండు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో తనికెళ్లభరణి, గోపరాజు రమణ, దేవీ ప్రసాద్ కీలక పాత్రలు పోషించారు. పట్నాయక్ మ్యూజిక్ అందించిన ఈ చిత్రానికి జగదీష్ చీకటి డీవోపీ, ఎడిటర్ ఉద్ధవ్ ఎస్.బి.



## హై-ఫ్లయింగ్ యాక్షన్ కామెడీ 'జెట్లీ'



టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా 'జెట్లీ'తో అలరించబోతున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. ఇప్పటికే ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. సత్య ఒక విమానం పైన కూర్చుని వుండగా I am done with comedy అనే లైన్ అభిమానులకు నవ్విస్తుంది. ఇది రితేష్ రానా మార్క్ ఇంటర్‌టైన్మెంట్‌ని సూచిస్తోంది. క్లాప్ ఎంటర్‌టైన్మెంట్ చిరంజీవి (చెర్రీ), హేమలత పెద్దమల్లు నిర్మిస్తున్న జెట్లీని మైత్రి మూవీ మేకర్స్ సమర్పిస్తున్నారు. భారీ బ్యానర్లు చేతులు కలపడంతో ఇది స్కై-లెవెల్ ఎంటర్‌టైనర్ రాబోతుం దనే విషయం స్పష్టమవుతోంది. యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న 'జెట్లీ'లో థ్రిల్స్, ట్విస్టులు, హై-వోల్టేజ్ హ్యూమర్ అన్నీ రితేష్ రాణా స్టైల్లో ప్యాక్ అయి రాబోతున్నాయి. సత్య తన కెరీర్‌లో క్రేజీ, అన్‌ప్రిడిక్టబుల్ అవతార్‌లో కనిపించబోతున్నారు. రానా అద్భుతమైన నేరేషన్, క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ విజన్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యాకింగ్ అన్నీ కలిసి 'జెట్లీ' అద్భుతమైన ఎంటర్‌టైనర్ కానుంది. మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా ఈ చిత్రంతో తెలుగు సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తున్నారు. సత్యతో ఆమె జంటగా కనిపించనుంది. వెన్నెల కిషోర్, అజయ్ ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్రలు పోషిస్తున్నారు. రితేష్ రానా గత హిట్లకు పని చేసిన కోర్ టెక్నికల్ టీం ఈ సినిమాకి వర్క్ చేస్తుంది.



## తల్లి చేతుల మీదుగా అవార్డులను అందుకున్న సాయి దుర్గ తేజ్

సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ తాజాగా వేసిన పోస్ట్ గమనిస్తే తన తల్లిపై ఎంత ప్రేమ ఉందో మరో సారి చెప్పకనే చెప్పినట్టుగా కనిపిస్తుంది. రోడ్డు ప్రమాదం నుంచి బయటపడిన తరువాత సాయి దుర్గ తేజ్ మరో జన్మను ఎత్తినట్టుగా ఎంతో జాగ్రత్తగా జీవిస్తున్నారు. అందరికీ రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పిస్తున్నారు. హెల్మెట్ ప్రాధాన్యాన్ని కూడా చెబుతుంటారు. తాజాగా సాయిదుర్గ తేజ్ తనకు వచ్చిన అవార్డు, ఆ అవార్డుని అమ్మ విజయ దుర్గ గారి చేతుల మీదుగా అందుకోవడం గురించి పోస్ట్ వేశారు. పిల్లా నువ్వులేని జీవితం సినిమాకిగాను డెబ్యూ హీరోగా సినీ మా అవార్డును సాధించారు. అయితే ఆ మొదటి అవార్డుని తల్లి చేతుల మీదుగా సాయిదుర్గ తేజ్ తీసుకున్నారు. ఇప్పుడు మళ్లీ ఈ పునర్జన్మలో మొదటి అవార్డుని కూడా తల్లి చేతుల మీదుగానే సాయి దుర్గ తేజ్ తీసుకున్నారు. యూజెనిక్స్ ఫిల్మ్‌ఫేర్ గ్లామర్ స్టైల్ అవార్డ్స్ సౌత్ 2025లో మోస్ట్ డిజైరబుల్ స్టార్ (మేల్) అవార్డుని తీసుకున్న క్షణాల గురించి సాయి దుర్గ తేజ్ ఎమోషనల్‌గా స్పందించారు. 'నా మొదటి జీవితంలో మొదటి అవార్డుని అమ్మ చేతుల మీదుగా తీసుకున్నాను.. నా పునర్జన్మలో మళ్లీ నా మొదటి అవార్డుని అమ్మ చేతుల మీదుగానే తీసుకున్నాను.. ఏ జన్మలో ఏ పుణ్యం చేసుకున్నానో తెలీదు.. నీకు కొడుకుగా పుట్టాను అమ్మా' అంటూ సాయి దుర్గ తేజ్ తన మధుర క్షణాల్ని గుర్తు చేసుకున్నారు. సాయి దుర్గ తేజ్ 'విరూపాక్ష'తో బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు భారీ బడ్జెట్‌తో తీస్తున్న పాన్-ఇండియా యాక్షన్ డ్రామా SYG సంబరాల ఏటి గట్టు'తో అందరినీ మెప్పించబోతోన్నారు. ఈ చిత్రం కోసం సాయి దుర్గ తేజ్ తన శరీరాకృతిని మార్చుకున్న తీరు ఇప్పటికే అందరిలోనూ అంచనాల్ని పెంచేసింది. 'సంబరాల ఏటి గట్టు' నుంచి విడుదల చేసిన గ్లింప్స్ ట్రేడ్ సర్కిల్స్‌లో బజ్‌ను క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే.

## నాన్-వయోలెన్స్ నుంచి కనకం లిరికల్ సాంగ్



మెట్రో శిరీష్ , శ్రియ శరణ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం నాన్-వయోలెన్స్. ఆనంద కృష్ణన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఏకే పిక్చర్స్ నిర్మిస్తుంది. ఈ సినిమా నుంచి యువన్ శంకర్ రాజా కంపోజ్ చేసిన కనకం సాంగ్ ని రిలీజ్ చేశారు. అదిరిపోయే ఫుట్ ట్యాపింగ్ నెంబర్ గా ట్యూన్ చేసిన ఈ సాంగ్ లో యువన్ శంకర్ రాజా, తేజస్విని నందిభట్ల వోకల్స్ కట్టిపడేశాయి. భాష్య శ్రీ అర్థవంతమైన సాహిత్యంతో అలరించారు. మెట్రో శిరీష్ , శ్రియ శరణ్ ఎనర్జిటిక్ మూవ్స్ తో ఆకట్టుకున్నారు. ఈ చిత్రంలో బాబీ సింహా, యోగి బాబు, అదితి బాలన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. యువన్ శంకర్ రాజా మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ ఎన్ ఎస్ ఉతయకుమార్, ఎడిటర్ శ్రీకాంత్.



## ఎపిక్ లవ్ వార్ 'మోగ్లీ 2025'

బబుల్గమ్‌తో సక్సెస్ ఫుల్ డెబ్యూ చేసిన యంగ్ హీరో రోషన్ కనకాల తన సెకండ్ మూవీ 'మోగ్లీ 2025' తో వస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత, కలర్ ఫోటో ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన మోగ్లీ 2025 అడవి నేపథ్యంలో యూనిక్ రొమాంటిక్ యాక్షన్ డ్రామా. ఈ సినిమా గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఫస్ట్ సింగిల్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ టీజర్‌ను లాంచ్ చేశారు. టీజర్ ప్రాజెక్ట్ పై బజ్‌ను మరింత పెంచింది. హాయిగా సంతోషంగా జీవితాన్ని గడపాలనుకునే యువకుడు మోగ్లీ. ఓ అందమైన అమ్మాయిని ప్రేమించిన తర్వాత అతని ప్రపం చం ఒక మలుపు తిరుగుతుంది. రామ సీతల ప్రేమకథలా వీరిద్దరి ప్రేమ కూడా అందంగా ఉం టుంది. వీరి సంతోషంలో రాక్షసుడు లాంటి పోలీస్ ఆఫీసర్ ఎంటరౌతాడు. దీంతో అంతా యుద్ధ భూమిగా మారుతుంది. దర్శకుడు సందీప్ రాజ్ టీజర్‌ను అద్భుతంగా కట్ చేశారు. రామసీత లాగా హీరో హీరోయిన్లను, రావణుడిలా విలన్‌ను చూపుతూ ఆధునిక రామాయణలా ప్రజెంట్ చేశారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044